www.velthuru.com RNI TEL TEL/ 2019 / 78609 బుధవారం

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

తెలుగు దిన పత్రిక

రంగారెడ్డి। 20, నవంబర్ 2024

సంపుటి: 6 సంచిక: 171, పేజీలు: 12, వెల: రూ.5/-



## ఇందిరకు ఘనంగా నివాళి

* నివాళి అర్పించిన రాహుల్, ఖర్గే


న్యూఢిల్లీ,నవంబర్19(వెలుతురు): మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు ఘనంగా నివాళు లర్పించారు. మంగళవారం ఉదయం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ నివాళులర్పించారు. ఢిల్లీలోని శక్తి స్థల్‌లో ఉన్న ఇందిరా గాంధీ సమాధి వద్ద పుష్పాంజలి ఘటించారు. అనంతరం జరిగిన సర్వమత ప్రార్థనల్లో పాల్గొన్నారు.

సందర్భంగా రాహుల్ తన నానమ్మతో ఉన్న అపురూప ఫొటోలను ఎక్స్ వేదికగా షేర్ చేశారు. తన గ్రాండ్‌మా ధైర్యం, ప్రేమ రెండింటికీ ఉదాహరణ అని చెప్పుకొచ్చారు. ఆమె నుంచి ఎన్నో నేర్చుకున్నట్లు తెలిపారు. ఆమెతో ఉన్న జ్ఞాపకాలే తన బలం అని.. ఎల్లప్పుడూ అవే తనకు మార్గం చూపుతాయంటూ రాహుల్ తనపోస్ట్‌లో పేర్కొన్నారు.కాంగ్రెస్ నేత, మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ప్రధాని నరేంద్రమోడీ.. నివాళులర్పించారు. దేశ్యాప్తంగా దివంగత ప్రధాని ఇందిరకునివాళి అర్పించారు. భారత మొదటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ, కమలా నెహ్రూ దంపతులకు 1917, నవంబర్ 19న ఇందిరాగాంధీ జన్మించారు. 1960లో కాంగ్రెస్ పార్టీకి అధ్యక్షురాలిగా ఎంపిక య్యారు. 1964 నుంచి 1966 వరకు సమాచార, ప్రసారశాఖ మంత్రిగా పని చేశారు. తండ్రి మరణం తర్వాత 1966 జనవరి నుంచి 1977 మార్చి వరకు భారత ప్రధానిగా కొనసాగారు. ఇందిరాగాంధీ దేశానికి మొదటి మహిళా ప్రధాని కావడం విశేషం. 1984 అక్టోబర్ 31న ఇందిరాగాంధీని ఆమె బాడీ గార్డులే కాల్చి చంపారు.

## 25 నుంచి పార్లమెంట్ శీతాకాల సమావేశాలు

* 24న అఖిలపక్ష పార్టీల భేటీ
* కిరన్ రిజిజు

న్యూఢిల్లీ,నవంబర్19(వెలుతురు): పార్లమెంటు శీతాకాల సమావేశాలకు ముహూర్తం ఖరారైంది. ఈ నెల 25 నుంచి డిసెంబర్ 20 వరకు సమావేశాలు కొనసాగనున్నాయి. డిసెంబరు 20 వరకు సమావేశాలు జరపాలని మిగతా..2లో



## కాంట్రాక్ట్ ఉద్యోగులకు హైకోర్టు షాక్

* రెగ్యులరైజ్ జీవో 16 కొట్టివేత
* క్రమబద్ధీకరణ రాజ్యాంగ విరుద్ధమని వెల్లడి
* రెగ్యులరైజేషన్‌కు వ్యతిరేకంగా కోర్టుకు ఎక్కిన నిరుద్యోగులు

హైదరాబాద్,నవంబర్19(వెలుతురు): కాంట్రాక్ట్ ఉద్యోగులకు హైకోర్టు షాకి చ్చింది. వారి రెగ్యులరైజేషన్ చెల్లదని తీర్పునిచ్చింది. రెగ్యులరైజ్ అయిన కాంట్రాక్ట్ మిగతా..2లో





## మహారాష్ట్రలో నేడే పోలింగ్

* 288 స్థానాలకు పోటాపోటీ
* అన్ని ఏర్పాట్లు చేసిన ఎన్నికల సంఘం
* వర్లి నియోజకవర్గంలో ఆసక్తికర పోటీ

ముంబై,నవంబర్19(వెలుతురు): మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఒక 'మినీ' సంగ్రామాన్ని తలపించింది. ఆరు ప్రధాన పార్టీలు, ఆ పార్టీలకు చెందిన రాష్ట్ర, కేంద్ర అగ్రనేతల హోరాహోరీ ప్రచారంతో ఇక్కడ తీవ్ర ఉత్కంఠ మిగతా..2లో








## అభివృద్ధిని అడ్డుకునే కుట్రలను సహించం

* కిరాయి మూకలతో చెరేగితే చండాడుతాం
* దుర్బుద్ధి పనులను మారుకోకుంటే జైలుకు తరలిస్తాం
* కెసిఆర్ ఫామ్‌హౌజ్ వీడి ప్రజల్లోకి రావాలి
* తెలంగాణను అప్పలతో ముంచారు
* తాగుబోతుల రాష్ట్రంగా తీర్చిదిద్దిన ఘనుడు
* మహిళల అండతోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు
* వారి అభ్యున్నతికి కట్టుబడి ఉన్నాం
* వరంగల్‌ను ప్రముఖ నగరంగా తీర్చిదిద్దుతాం
* ఇక్కడ ఎయిర్‌పోర్టు నిర్మాణానికి కట్టుబడి ఉన్నాం
* వరంగల్ వేదికగా విజయోత్సవ సభలో సిఎం రేవంత్

వరంగల్,నవంబర్19(వెలుతురు): తెలంగాణ అభివృద్ధిని అడ్డుకునేలా బీఆర్ఎస్ నేతలు కుట్రలు చేస్తే జైల్లో పెడతాం అని సిఎం రేవంత్ రెడ్డి హెచ్చరించారు. కుట్రలు కుతంత్రాలతో అభివృద్ధిని అడ్డుకోలేరని అన్నారు. పదేళ్లపాటు తెలంగాణను దోచుకున్న



సొమ్ముతో కిరాయిమనుషులతో అడ్డుకుంటే ఊరుకోబోమని హెచ్చరించారు. వరంగల్ వేదికగా బీఆర్ఎస్ పార్టీపై, ఆ పార్టీ అధినేత కేసీఆర్‌పై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు. గత ప్రభుత్వం చేయలేని పనులు తాము చేస్తుంటే పనులు చేస్తుంటే కుట్రలు, కిరాయి రౌడీలతో అభివృద్ధిని అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. దుర్బుద్ధితో అభివృద్ధి పనులను అడ్డుకుంటే ఊరుకునేది లేదని హెచ్చరించారు. కేసీఆర్ అనే మొక్కను తెలంగాణ గడ్డపై మళ్ళీ మొలవ నివ్వనని శపథం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ తెచ్చిన బెల్ట్ షాపులు ఊరురా ఉన్నాయని విమర్శించారు. రాష్ట్రంలో తాగుబోతుల సంఘానికి ఏకైక అధ్యక్షుడు కేసీఆర్ అని.. ఆయన ఫుల్ బాటిల్‌కు బ్రాండ్ అంబాసిడరని ఎద్దేవా చేశారు. అధికారంలో ఉన్న పదేళ్ల పాటు కేసీఆర్ జనాన్ని మత్తులో ముంచెత్తాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తోన్న సందర్భంగా ప్రభుత్వం- ప్రజా పాలన-ప్రజా విజయోత్సవ వేడుకలు నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా మంగళవారం వరంగల్ ఆర్ట్స్ కాలేజీలో ప్రజా పాలన విజయోత్సవ తొలిసభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరై సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగించారు. భారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్ మాట ఇచ్చి.. పదేళ్లలో రుణమాఫీ చేయలేదని సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. మిగతా..2లో

## కాంగ్రెస్ అసమర్థ పాలనతో నిత్యం ఆత్మహత్యలు

* కొడంగల్ పాకిస్తాన్ సరిహద్దుల్లో ఉందా..?
* లగచర్ల.. చైనా సరిహద్దుల్లోని కల్లోలిత ప్రాంతమా..?
* అర్ధరాత్రి గిరిజన ఆడబిడ్డలపై దమనకాండ
* మహిళా సంఘాల నేతలపైనా దౌర్జన్యమా?
* వాళ్ళని కాంగ్రెస్ ఎందుకు అడ్డుకుంటోంది..?
* వాస్తవాలను తొక్కిపెట్టాలని ప్రభుత్వం ప్రయత్నిస్తోంది..?
* బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు



హైదరాబాద్,నవంబర్ 19 (వెలుతురు): సీఎం రేవంత్ రెడ్డి సొంత ఇలాకాలో ఇంతటి నిర్బంధం ఏమిటి..? కొడంగల్ ఏమైనా పాకిస్తాన్ సరిహద్దుల్లో మిగతా..2లో



## ఉచితంగా ఆరోగ్య సేవలందినప్పుడే పేద ప్రజలకు మేలు జరుగుతుంది

* ఆదిలాబాద్ శాసనసభ్యుడు పాయల శంకర్
* సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేసిన పాయల శంకర్

ఆదిలాబాద్ వెలుతురు నవంబర్ 19: ఉచిత ఆరోగ్య సేవలు అందితేనే ప్రయోజనంపేద ప్రజలకు ఉచితంగా ఆరోగ్య సేవలందినప్పుడే మేలు జరుగుతుందని ఆదిలాబాద్ శాసనసభ్యుడు పాయల శంకర్ అన్నారు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడారు ప్రభుత్వ ఆసుపత్రిలో సరైన వైద్య సేవలు అందకపోవడంతో కార్పొరేట్ ఆసుపత్రులను ఆశ్రయించాల్సి వస్తుందని ఆయన అన్నారు వైద్యం కోసం లక్షల్లో ఖర్చవుతుందని ప్రధానమంత్రి ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తులు పెట్టుకుంటే 20 30 వేలు ఇస్తున్నారని ఆయన అన్నారు వైద్య సేవలపై మిగతా..2లో



## ఏం చేశారని సంబరాలు చేసుకుంటున్నారు..?

* అన్నిరంగాల్లో విఫలం అయ్యిందని ప్రజలు అంటున్నారు
* హామీల చర్చపై రేవంత్ సవాలును స్వీకరిస్తున్నా
* నీతో మోడీ ఎందుకు..మేము వస్తాం...ఎక్కడో చెప్పండి
* లగచర్ల ఘటనతో రాష్ట్ర రైతుల్లో తీవ్ర ఆందోళన
* ఏ క్షణాన మా భూములు పోతాయో అని భయం
* మీడియా సమావేశంలో బిజెపి ఎంపి ఈటెల రాజేందర్

హైదరాబాద్,నవంబర్19(వెలుతురు): కాంగ్రెస్ సంబరాలను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని మల్కాజ్‌గిరి భాజపా ఎంపీ ఈటల రాజేందర్ ఎద్దేవా చేశారు. ఏం ఘనత సాధించారని సంబరాలు చేసుకుంటున్నారని సూటిగా ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మిగతా..2లో



## అక్రమాలు కూల్చడమే కాదు... చెరువుల రక్షణకూ కఠిన చర్యలు

* హైడ్రా కమిషనర్ రంగనాథ్ వెల్లడి

సంగారెడ్డి,నవంబర్19(వెలుతురు): అక్రమకట్టడాలు కూల్చివేతలే కాదు..కబ్జా చేసిన చెరువులను పునరుద్దరిస్తామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అన్నారు. అమీన్‌పూర్ మున్సిపాలిటీలో హైడ్రా కమిషనర్ రంగనాథ్ పర్యటించారు. వెంకరమణ కాలనీ, శంభునికుంట, అమీన్‌పూర్ పెద్ద చెరువు, హెచ్ఎంటీ స్వర్ణపురి కాలనీ, పద్మరావు నగర్ సరిహద్దు ప్రాంతాల్లో పర్యటించిన రంగనాథ్.. స్థానికులతో మాట్లాడారు. అక్కడ భూములు ఆక్రమించి వేసిన లేఅవుట్లు, ఇతర సమస్యలపై పలువురు స్థానికుల రంగనాథ్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా రంగనాథ్ మాట్లాడుతూ.. అమీన్‌పూర్ పెద్ద చెరువుకు సంబంధించి అనేక ఫిర్యాదులు అందాయి. పెద్ద చెరువు అలుగులు, తూములు మూసేయడంతో ఎఫ్‌డీఎల్ పెరిగిందని బాధితులు ఫిర్యాదు చేశారు. దీనిపై మిగతా..2లో






అదిలాబాద్ అసంపూర్తి అభివృద్ధి పనులపై ఎంపీ,ఎంఎల్ఏ ఫైర్ అధికారులతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం.

## ఆదిలాబాద్ అభివృద్ధికి నిధులివ్వండీ...

* రాష్ట్ర ప్రభుత్వం కలిసి వస్తే కేంద్రం నుండి నిధులు తీసుకువస్తాం.
* ఎంపీ గొడం నగేష్, ఎంఎల్ఏ పాయాల్ శంకర్

ఆదిలాబాద్ వెలుతురు నవంబర్ 19: అదిలాబాద్ జిల్లాలో గత ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ కార్యాలయాల నిర్మాణానికి రూ.69 కోట్లు మంజూరు చేసిందని, ప్రస్తుతం ఆ భవనాలు సంపూర్తిగా ఉన్నాయని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఏడాది గడుస్తున్న పట్టించుకోవడం లేదని ఎంపీ నగేష్, ఎంఎల్ఏ పాయల్ శంకర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మంగళవారం ఎంపీ, ఎంఎల్ఏ గార్లు కలిసి, అసంపూర్తిగా ఉన్న ప్రభుత్వ కార్యాలయాల సముదాయాలను సందర్శించి, ఉన్నత స్థాయి అధికారుల సమావేశంలో సమీక్షించారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడారు. స్వరాష్ట్రంలో కూడా అదిలాబాద్ అభివృద్ధి నేతలు శీతకన్ను ధోరణి ప్రదర్శిస్తున్నారని మండి పడ్డారు. ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన నిధులు మంజూరు చేసి, అదిలాబాద్ అభివృద్ధికి సహకరించాలని కోరారు. అభివృద్ధిలో కేంద్ర ప్రభుత్వం వాటాను తీసుకువచ్చేందుకు తమ తమ భాధ్యతగా కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో అధికారులు బిజెపి నాయకులు సుభాష్ స్వామి రెడ్డి .ఆడేల్లు. తిరుమలేష్ తదితరులు ఉన్నారు.

## మహారాష్ట్రలో నేడే పోలింగ్

**మొదటిపేజీ తరువాయి..**

నెలకొంది. 288 అసెంబ్లీ నియోజకవర్గాల్లో నవంబర్ 20న బుధవారం పోలింగ్ జరగనుంది. అధికార మహాయుతి కూటమి, విపక్ష మహా వికాస్ అఘాడీ మధ్య పోటీ నువ్వా-నేనా అన్న రీతిలో ఉండనున్న నేపథ్యంలో ఓటర్లు తమ ఓటును వినియోగించుకోబోతున్నారు. ఎన్డీఏ కూటమి మళ్లీ అధికారంలోకి వస్తుందని ప్రధాని మోదీ ధీమాగా ఉన్నారు. ఈ క్రమంలో పోలింగ్ కోసం ఎన్నికల సంఘం భారీగా ఏర్పాట్లు చేసింది. ఉద్యోగులు తమ సామగ్రిని తీసుకుని ప్రత్యేక వాహనాల్లో తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. ప్రధానంగా 5 నియోజకవర్గాల పైనే అందరి దృష్టి నెలకొంది. ఇక్కడ పోటీ మహా సంగ్రామాన్ని తలపించనుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. వర్లి నియోజకవర్గంలో త్రిముఖ పోటీ నెలకొంది. ఏక్‌నాథ్ షిండే సారథ్యంలోని శివసేన అభ్యర్థిగా మిలింద్ దేవర పోటీ చేస్తుండగా, ఉద్ధవ్ ఠాక్రే శివసేన తరఫున ఆయన కుమారుడు ఆదిత్య ఠాక్రే బరిలో ఉన్నారు. మహారాష్ట్ర నవనిర్మాణ సేన నేత సందీప్ దేశ్‌పాండే సైతం తన అదృష్టం పరీక్షించుకుంటున్నారు. సౌత్ ముంబై మాజీ ఎంపీ అయిన మిలింద్ దేవర అర్బన్ మిడిల్ క్లాస్ ఓటర్లపైనే ప్రధానంగా దృష్టి సారించారు. యూపీఏ-2 ప్రభుత్వంలో ఆయన సమాచార, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, షిప్పింగ్ శాఖ సహాయ మంత్రిగా కూడా పనిచేశారు. ఇక ఆదిత్య ఠాక్రే 2019లో ఎన్నికల్లోకి అడుగుపెట్టి వర్లి నియోజకవర్గం నుంచి 89,248 ఓట్ల ఆధిక్యంతో ఘనవిజయం సాధించారు. కోవిడ్-19 సమయంలోనూ ఆదిత్య అందించిన సేవలకు మంచిపేరు వచ్చింది. రాష్ట్ర ప్రభుత్వ ఆసుపత్రుల్లో కోవిడ్ పాజిటివ్ పేషెంట్ల అడ్మిషన్ వ్యవహారాలను స్వయంగా ఆయన పర్యవేక్షిస్తూ వచ్చారు. వర్లిలో మహా నవనిర్మాణ సేనకు పెద్దగా ఓటర్ల బలం లేకున్నప్పటికీ స్థానిక సమస్యలను పరిష్కరించడంలో సందీప్ దేశ్‌పాండే మంచి పేరుంది. ముఖ్యంగా మరాఠీ మాట్లాడే ఓటర్లలో ఆయనకు గుర్తింపు ఉంది.

## కాంట్రాక్ట్ ఉద్యోగులకు హైకోర్టు షాక్

**మొదటిపేజీ తరువాయి..**

ఉద్యోగులకు తెలంగాణ హైకోర్టు షాకిస్తూ...సెక్షన్ 10ఏ ప్రకారం తీసుకొచ్చిన జీవో 16ను తెలంగాణ హైకోర్టు మంగళవారం నాడు కొట్టివేసింది. కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరణ చేయడం రాజ్యాంగ విరుద్ధం అని హైకోర్టు స్పష్టం చేసింది. జీవో 16 ద్వారా గత బీఆర్ఎస్ ప్రభుత్వం వేలాది మందిని రెగ్యులరైజ్ చేసింది. ముఖ్యంగా విద్య, వైద్య శాఖల్లోనే ఎక్కువ మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరించింది. తాజాగా హైకోర్టు సంచలన తీర్పుతో రెగ్యులరైజ్ అయిన కాంట్రాక్ట్ ఉద్యోగుల భవితవ్యం మళ్లీ ఆందోళనలో పడింది. బీఆర్ఎస్ ప్రభుత్వం రెగ్యులరైజ్ చేసిన ఉద్యోగులను తిరిగి కాంట్రాక్ట్ ఉద్యోగులుగా కొనసాగించాల్సి ఉంటుందని హైకోర్టు ఆదేశాలు ఇచ్చిందని పిటిషనర్లు తెలిపారు. ? అయితే దీనిపై హైకోర్టు నుంచి తమకు ఆర్డర్ కాపీ వస్తే స్పష్టత వస్తుందని అధికారులు చెబుతున్నారు. తెలంగాణలో కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తూ సెక్షన్ 10ఏ ప్రకారం జీవో 16ను కెసిఆర్ ప్రభుత్వం తీసుకుని వచ్చింది. డిగ్రీ, జూనియర్, పాలిటెక్నిక్ కళాశాలల్లో లెక్చరర్లను గతంలో ప్రభుత్వం క్రమబద్ధీకరించింది. నిబంధనలకు విరుద్ధంగా కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరించారు.. ప్రభుత్వ నిర్ణయాన్ని నిరుద్యోగులు హైకోర్టులో సవాల్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పునకు ఇది విరుద్ధమని పిటిషనర్ల తరఫు న్యాయవాదులు కోర్టుకు వివరించారు. విచారణ చేపట్టిన హైకోర్టు జీవోను రద్దు చేస్తూ తీర్పు ఇచ్చింది. రాష్ట్రంలోని మొత్తం 40 విభాగాల్లో ఉన్న 5,544 కాంట్రాక్ట్ ఉద్యోగులను గత ప్రభుత్వం క్రమబద్ధీకరిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

ఇందులో 2,909 మంది జూనియర్ లెక్చరర్లు, 184 మంది జూనియర్ లెక్చరర్లు(ఒకేషనల్), 390 మంది పాలిటెక్నిక్, 270 మంది డిగ్రీ లెక్చరర్లు, సాంకేతిక విద్యాశాఖలో 131 మంది అటెండర్లు, వైద్య ఆరోగ్యశాఖలోని 837 మంది వైద్య సహాయకులు, 179 మంది ల్యాబ్ టెక్నీషియన్లు, 158 మంది ఫార్మాసిస్టులు, 230 మంది సహాయ శిక్షణ అధికారులు ఉన్నారు. ఎన్నో ఏళ్లుగా సగం జీతానికే సేవలు అందిస్తున్నట్లుగుర్తించిన గత ప్రభుత్వం వారి సేవలను గుర్తించి జీవో 16 ద్వారా రెగ్యులరైజ్ చేసింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం సైతం కాంట్రాక్ట్ ఉద్యోగుల సేవల్ని గుర్తించి, వారి ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయడానికి సెక్షన్ 10ఏ ప్రకారం జీవో 16 తీసుకొచ్చింది. దీని ప్రకారం కాంట్రాక్ట్ ఉద్యోగులను కేసీఆర్ ప్రభుత్వం పర్మినెంట్ చేసి వారి కుటుంబాల్లో వెలుగులు నింపింది. అయితే నియామక పరీక్షలు నిర్వహించి ఖాళీలను భర్తీ చేయాలి కానీ, నేరుగా వారిని రెగ్యులరైజ్ చేయడం రాజ్యాంగ విరుద్ధం అంటూ దాఖలైన పిటిషన్లను ధర్మాసనం మంగళవారం విచారించింది. కాంట్రాక్ట్ ఉద్యోగుల్ని పర్మినెంట్ చేయడం రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంటూ గత ప్రభుత్వం తీసుకొచ్చిన జీవోను హైకోర్టు కొట్టివేసింది. దాంతో రెగ్యులర్ అయిన ఉద్యోగులు మళ్లీ కాంట్రాక్ట్ ఉద్యోగులుగా మారనున్నారు. ఏళ్ల తరబడి పడుతున్న వారి కష్టాలు మళ్లీ మొదటికొచ్చాయని చెబుతున్నారు. కాంట్రాక్ట్ ఉద్యోగుల రెగ్యులరైజ్ ద్వారా నిరుద్యోగులుగా ఉన్న తమకు ఉద్యోగాలు దక్కకుండా పోయాయని నిరుద్యోగులు ఆరోపిస్తూ పిటిషన్ వేశారు. దీంతో ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకుంటుందో అని కాంట్రాక్ట్ ఉద్యోగులు ఎదురు చూస్తున్నారు.

## కాంగ్రెస్ అసమర్థ పాలనతో నిత్యం ఆత్మహత్యలు

**మొదటిపేజీ తరువాయి..**

ఉందా..? లేక లగచర్ల.. చైనా సరిహద్దుల్లో ఉన్న కల్లోలిత ప్రాంతమా..? అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. లగచర్లకు వెళ్తున్న మహిళా సంఘాల నేతలపై పోలీసులు దౌర్జన్యం ప్రదర్శించిన సంగతి తెలిసిందే. ప్రజా సంఘాలకు చెందిన మహిళా నేతలను పోలీసులు అడ్డుకున్నారు. ఈ ఘటనపై కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు.లగచర్లలో అర్ధరాత్రి గిరిజన ఆడబిడ్డలపై దమనకాండే కాదు.. పట్టపగలు వెళ్లిన మహిళా సంఘాల నేతలపైనా దౌర్జన్యమా..? అని కేటీఆర్ మండిపడ్డారు. నిజనిర్ధారణకు వెళ్లిన వారిని కాంగ్రెస్ ఎందుకు అడ్డుకుంటోంది..? వాస్తవాలను తొక్కిపెట్టాలని ఈ సర్కారు ఎందుకు ప్రయత్నిస్తోంది..? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లలో ఎన్నడూ లేని విధంగా ఇంటర్నెట్ సేవలు నిలిపివేశారు. కొడంగల్‌కు వెళ్లే అన్ని దారుల్లో పోలీసుల పహారా ఏర్పాటుచేశారని కేటీఆర్ తెలిపారు.

మీరెంత దాచే ప్రయత్నం చేసినా నిజం దాగదు.. ఇప్పటికే లగచర్లలో కాంగ్రెస్ సర్కారు కిరాతకం ఢిల్లీకి చేరింది. దేశ రాజధానిలో మీ అరాచకపర్వంపైనే తీవ్ర చర్చ జరుగుతోంది. ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీలను అడ్డుకోవడం అంటేనే.. కాంగ్రెస్ సర్కారు తప్పుచేసినట్లు ఒప్పుకున్నట్టే లెక్క అని కేటీఆర్ పేర్కొన్నారు. మహిళా సంఘాలను అడ్డుకున్నందుకు క్షమాపణలు చెప్పాలి. లగచర్లలో నిర్బంధాన్ని ఎత్తివేసి.. ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించాలి అని కేటీఆర్ డిమాండ్ చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అసమర్థ పాలన కారణంగా ఆర్థికంగా చితికిపోయి రైతులు, ఆటోడ్రైవర్లతోపాటు వివిధ వర్గాలకు చెందిన వారు నిత్యం ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. దీనిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా కవితాత్మంగా, తీవ్రంగా స్పందించారు. రోజుకో చావుతో తెలంగాణ తెల్లారుతోందని, కాంగ్రెసోడి కుట్రలకు బలైపోతున్నదని మండిపడ్డారు. రాజ్యహింసతో రాష్ట్రం నిత్యం తల్లడిల్లుతోందని, గాయాలతో గోడుగోడునా విలపిస్తోందని విమర్శించారు. రైతు రారాజుగా బ్రతికిన తెలంగాణలో అన్నదాతల ఆత్మహత్యలు నిత్యకృత్యమాయెనని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధికి చిరునామాగా మారిన రాష్ట్రంలో జీవనోపాధి కరువై బడుగులు బలిపీఠం ఎక్కవట్టెనని ఆయన వాపోయారు. ఇది ఎవడు చేసిన పాపమని, ముమ్మాటికీ మార్పు తీసుకొచ్చిన శాపమేనని పేర్కొన్నారు. తన పోస్టుకు ఓ రైతు, ఓ ఆటోడ్రైవర్ ఆత్మహత్యలకు సంబంధించిన పేపర్ క్లిప్పింగ్‌లను జతచేశారు.

## ఉచితంగా ఆరోగ్య సేవలందినప్పుడే పేద ప్రజలకు మేలు జరుగుతుంది

**మొదటిపేజీ తరువాయి..**

శాసనసభలో ప్రస్తావనకు తెచ్చిన పెంపు లేదని ఆయన అన్నారు పేదలు సంపాదించుకునే ఆదాయంలో సగానికి పైగా వైద్యం కోసమే ఖర్చు చేయాల్సి వస్తుందని ఆయన అన్నారు వైద్యం కోసం ఆస్పత్రిలో చేరిన వారికి పూర్తి సాయం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు పేదల కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేసే ఆయుష్మాన్ భారత్ లో కొన్ని సవరణల కోసం ప్రతిపాదన చేశామని ఆయన అన్నారు అనంతరం అదిలాబాద్ నియోజకవర్గ పరిధిలోని 52 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు జోగు రవి.రఘుపతి. సంతోష్.సుభాష్. కృష్ణ యాదవ్. కృష్ణారెడ్డి.సన్నీ.శివ.రాష్ట్ర పల్. అశోక్ రెడ్డి. నరేష్. తదితులున్నారు...

## అక్రమాలు కూల్చడమే కాదు... చెరువుల రక్షణకూ కఠిన చర్యలు

**మొదటిపేజీ తరువాయి..**

ప్రత్యేకమైన టెక్నికల్ బృందంతో సర్వే చేయిస్తాం. సర్వే నివేదిక ఆధారంగా ప్రభుత్వంతో చర్చించి మూడు నెలల్లో ఫలితాలతో మళ్లీ వస్తాం. పద్మావతి లేఅవుట్‌కు సంబంధించి కొన్ని ఫిర్యాదులు వచ్చాయి. మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ఆక్రమణలకు పాల్పడ్డారని కొందరు మా దృష్టికి తీసుకొచ్చారు. పార్కులు, రోడ్లు కబ్జాకు గురైనట్లు ఫిర్యాదులు వచ్చాయి. విచారణ చేసి నిజం అని తేలితే హైడ్రా చర్యలు తీసుకుంటుంది. అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని మరిన్ని ప్రాంతాల్లో ఇదే తరహాలో రోడ్లు, పార్కులు, చెరువులు కబ్జాకు గురైనట్లు అన్ని ప్రాంతాల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయి. వాటన్నింటిపైనా పూర్తిస్థాయి విచారణ చేస్తాం. అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వ భూమి ఎక్కువగా ఉండడంతో కబ్జాలు ఎక్కువగా జరుగుతున్నాయని ఫిర్యాదులు వస్తున్నాయి. చెరువుల పునరుద్ధరణ అనేది ప్రధాన అజెండగా పెట్టుకున్నాం. ఆక్రమణకు గురైన రోడ్లను కూడా పునరుద్ధరిస్తాం. ఆక్రమించిన వారు ఎవరైనా సరే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. అధికారులు తప్పు చేసినట్లు విచారణలో తేలితే తప్పనిసరిగా చర్యలు తీసుకుంటాం అని కమిషనర్ వెల్లడించారు.

## 25 నుంచి పార్లమెంట్ శీతాకాల సమావేశాలు

**మొదటిపేజీ తరువాయి..**

నిర్ణయించినట్లు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. సమావేశాల్లో భాగంగా 24న అఖిలపక్ష భేటీని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. పార్లమెంట్‌అనెక్స్‌లో ఈ భేటీ ఉంటుంది. పార్లమెంట్ సమావేశాలకు ముందు అఖిలపక్ష భేటీ నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఈ సమావేశాల్లో నిర్మాణాత్మక చర్చ ఉంటుందని భావిస్తున్నట్లు చెప్పారు. ఈ సమావేశాల్లో పలు బిల్లులు, అంశాలపై చర్చిస్తామన్నారు. నిర్మాణాత్మక చర్చ కోసం ఎదురు చూస్తున్నామని పేర్కొన్నారు. నవంబర్ 24న కేంద్రం అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసింది. పార్లమెంట్ హౌస్ అనెక్స్‌లో ఉదయం 11 గంటలకు ఈ సమావేశం జరగనుందని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజుజు మంగళవారం ప్రకటించారు. పార్లమెంట్ ఉభయసభల్లోని అన్ని రాజకీయ పార్టీల ఫ్లోర్ లీడర్లను సభా వ్యవహారాలపై చర్చించేందుకు కేంద్రం సమావేశానికి ఆహ్వానించింది. సభ సజావుగా సాగడంతో పాటు ముఖ్యమైన అంశాలపై భేటీలో చర్చించే అవకాశం ఉన్నది. నవంబర్ 25 నుంచి డిసెంబర్ 20 వరకు పార్లమెంట్ శీతాకాల సమావేశాలు నిర్వహించనున్నట్లు కేంద్రం ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. అదేవిధంగా రాజ్యాంగాన్ని
ఆమోదించి 75 ఏండ్లు పూర్తయిన సందర్భంగా సంవిధాన్ సదన్ సెంట్రల్ హాల్‌లో ఈ నెల 26న ప్రత్యేక వేడుకలు జరగనున్నాయి. 1949 నవంబర్ 26న రాజ్యాంగ సభ మన రాజ్యాంగాన్ని ఆమోదించిన న్యూఢిల్లీలోని సంవిధాన్ సదన్ సెంట్రల్ హాల్‌లో ఉభయ సభల సభ్యులు సమావేశం కానున్నారు. కాగా ఇదివరకూ నవంబర్ 26ను జాతీయ న్యాయ దినోత్సవంగా నిర్వహించేవారు. కానీ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 125వ జయంతిని పురస్కరించుకొని 2015 నుంచి నవంబర్ 26ను కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ దినోత్సవంగా ప్రకటించిన విషయం తెలిసిందే. మరోవైపు ఈ శీతాకాల సమావేశాల్లో జమిలి ఎన్నికలు, వక్ఫ్ సవరణ బిల్లు మొదలైనవి సభ ముందుకు రాబోతున్నట్టు తెలిసింది.

# ఏం చేశారని సంబరాలు చేసుకుంటున్నారు..?

**మొదటిపేజీ తరువాయి..**

అన్ని రంగాల్లో విఫలమైందని మెజార్టీ ప్రజలు చెబుతున్నారంటూ విమర్శించారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ అబద్ధాల పునాదుల మీద రేవంత్‌రెడ్డి పాలన కొనసాగిస్తున్నారని, ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని ప్రజలు చర్చించుకుంటున్నారని అన్నారు. హామీల చర్చపై రేవంత్ సవాలును స్వీకరిస్తున్నా. నీ హామీల అమలుపై చర్చకు మోడీ ఎందుకు? ఇక్కడ మేము ఉన్నాం. ఎక్కడ చర్చకు రావాలో రేవంత్ చెప్పాలి. మేము సిద్దంగా ఉన్నాం. నీ ఆరు గ్యారంటీలే కాదు 420 హామీలపై చర్చిద్దామని ఈటల రాజేందర్ అన్నారు. గత ప్రభుత్వం ముచ్చర్లలో ఫార్మాసిటీకోసం 19వేల ఎకరాలు భూ సేకరణ చేసేందుకు ప్రయత్నించింది. ఫార్మాసిటీలను రద్దు చేస్తాని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పొందుపర్చింది. ఫోర్త్ సిటీకోసం 30వేల ఎకరాలు అంటున్నారు. ఫోర్త్ సిటీ కోసం రైతుల పొట్ట కొడుతున్నారు. ఫార్మా సిటీ రద్దు అన్నారు.. కొడంగల్‌లో ఎందుకు రాద్ధాంతం చేస్తున్నారు. లగచర్లలో మా మీద దాడి జరగలేదని కలెక్టరే చెబుతున్నారు. అయినా, రైతులను నానా హింసలకు గురి చేస్తున్నారు. ఎనిమిది నెలలుగా నిరసన తెలుపుతున్న వారిని గుర్తించి పోలీసులు వారిపై థర్డ్ డిగ్రీ ప్రయోగించారు. లగచర్ల రైతులు నక్సలైట్లా వాళ్లేమైనా సంఘ విద్రోహ శక్తులా అంటూ ప్రశ్నలు కురిపించారు. నర్మదా, సబర్మతి నదుల్లాగే మూసీ అభివృద్ధి జరగాలి.. అందుకు స్పష్టమైన ప్రణాళిక ఉండాలి. మూసీ ఇరువైపులా ఇళ్లను కూల్చి భూములను రియల్ ఎస్టేట్ సంస్థలకు అప్పగించే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలన సంబరాలపై ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు. ముచ్చర్లలో గత ప్రభుత్వం 14 వేల ఎకరాలు భూసేకరణ చేశారు. ఆ భూములు పోగొట్టుకున్న రైతులు కూలీలుగా మారారు. కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టో లో ఫార్మా సిటీ రద్దు చేసి.. రైతులకు తిరిగి భూమి ఇస్తామని చెప్పారు. ఫోర్త్ సిటీ పేరుతో 14 వేల ఎకరాలకు తోడుగా మరో 16 వేలు సేకరించాలని ప్రభుత్వం భావిస్తోంది. రియల్ ఎస్టేట్ పేరుతో రైతుల భూములు లాక్కోవడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. కొడంగల్ లో రైతులు భూమి ఇవ్వలేమని కాళ్ళు మొక్కినా బెదిరించి సెకరించే ప్రయత్నం చేస్తున్నారు. స్వయంగా కలెక్టర్ నాపై దాడి జరగలేదని చెప్పారు. లగచర్ల చుట్టూ పక్కల గ్రామాలకు మాత్రమే సమస్య కాదు.. ప్రతీ రైతు రేపటి రోజున మాకు సమస్య వస్తుందని భయపడుతున్నారు. రైతులపై పోలీసులు థర్డ్ డిగ్రీ ప్రయోగించారు. రైతులు నక్సలైట్లు కాదు.. వేరే వాళ్ళ భూములు అడగడం లేదు.. రేవంత్ రెడ్డిది మా కొడంగల్ కాకపోయినా గెలిపిస్తే మమల్ని హింసిస్తున్నారని రైతులు కన్నీరుమున్నీరవుతున్నారు.

ఎంతో మంది ముఖ్యమంత్రులను చూశాం.. కానీ రేవంత్ లా ప్రజలను ఇంతగా ఎవరు హింసించలేదు. మూసీ పక్కన ఉన్న భూములను లాక్కొని.. కార్పొరేట్ కంపెనీలకు ఇచ్చి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయాలని చూస్తున్నారు. ఒక వైపు హైడ్రా కూల్చివేతలు.. మరోవైపు లగచర్ల లాంటి ఘటనలు జరుగుతుండగా ఇంకోవైపు ప్రభుత్వం సంబరాలు చేసుకుంటున్నారని ఈటెల విమర్శలు చేశారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఇచ్చిన హామీలు నెరవేరుతున్నాయా అనేది ముఖ్యమంత్రే చెప్పాలి. ప్రధాని మోదీని విమర్శించే స్థాయి సీఎంకు ఉందా రైతులకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి. మీ మేనిఫెస్టో ఏమయ్యింది. మహిళలు, రైతులు, విద్యార్థులు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి. ఆర్టీసీ కార్మికులకు పీఆర్సీ ఇస్తామన్నారు.. ఇచ్చారా... రేవంత్‌రెడ్డి సీఎం అయ్యాక అత్యధికంగా ఆత్మహత్య లు చేసుకుంటున్నది ఆటో డ్రైవర్లు. బెల్టు షాపులు రద్దు చేస్తామన్నారు ఏమైందన్నారు. రాష్ట్రంలో లిక్కర్ ఏరులై పారుతోంది. రాష్ట్ర ప్రజలకు ఏమిచ్చారని సంబరాలు చేసుకుంటున్నారని ఈటల రాజేందర్ ప్రశ్నించారు. రేవంత్ ! నీ స్థాయి ఎంత మహారాష్ట్ర వెళ్లి ప్రధానిపై ఇష్టారాజ్యంగా మాట్లాడుతున్నావు. ప్రజాక్షేత్రంలో ఒకలా . ! ఢిల్లీ వెళ్లి మోడీని కలిసినప్పుడు మరోలా వ్యవహరిస్తున్నావు. ఏ వర్గాన్ని వదలకుండా అన్ని వర్గాల ప్రజలను రేవంత్ మోసం చేశాడని మండిపడ్డారు. నెలనెలా నాలుగు వేల రూపాయలు ఇస్తానని చెప్పిన నిరుద్యోగ భృతి ఏమైంది ? ఆర్టీసీ కార్మికులకు ఇస్తామని చెప్పిన రెండు పెండింగ్ పీఆర్సీలు ఎందుకు ఇవ్వడం లేదు. కడుపు నొప్పి లేస్తే టాబ్లెట్ దొరకదు.. కానీ కిరాణా కొట్టులో మాత్రం లిక్కర్ దొరుకుతుంది. హామీలు నెరవేర్చకుండా.. ఏ ముఖం పెట్టుకొని ప్రజల్లోకి వెళ్లాలని కాంగ్రెస్ మంత్రులే అంటున్నారు. రేవంత్ రెడ్డి భూమి మీదకు వచ్చి మాట్లాడాలి. చట్టాన్ని మరిచిపోయి బాసుల మాట వింటున్న అధికారులు భవిష్యత్తు పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుంది. భూములు లాక్కోవడానికి నీ అయ్య జాగీరు కాదని హెచ్చరించారు.. రేవంత్ అధికారంలోకి వచ్చాక ప్రజలకు కంటి మీద కునుకు లేకుండా పోయింది. గతంలో సర్పంచ్ లు, ఎంపీటీసీలుగా పనిచేసిన వారు బిల్లుల కోసం పోతే పది శాతం కమిషన్ తీసుకుంటున్నారని దుయ్యబట్టారు.

# అభివృద్ధిని అడ్డుకునే కుట్రలను సహించం

**మొదటిపేజీ తరువాయి..**

కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఆరు నెలల్లోనే రుణమాఫీకి రూ.18వేల కోట్లు ఖర్చు చేసినట్లు చెప్పారు. ఒక్కసారి ఓడిస్తే.. మళ్లీ ప్రజల మొహం చూడరా? అధికారం ఇస్తే దోచుకోవడం.. ఓడిస్తే ఫామ్‌హౌస్‌లో కూర్చోవడమేనా మీ పని అని ప్రశ్నించారు. ప్రజల మీద ప్రేమ ఉంటే ఎందుకు ప్రజల మధ్యకు రావడం లేదని నిలదీశారు. నిజంగా ప్రజలు కష్టాల్లో ఉంటే వాళ్ల మధ్యకు వచ్చి



ఎందుకు అడగటం లేదన్నారు. రాహుల్ గాంధీని చూసి కేసీఆర్ బుద్ధి తెచ్చుకోవాలన్నారు. మూడుసార్లు అధికారం దక్కకపోయినా.. రాహుల్ గాంధీ ప్రజల మధ్యే ఉన్నారని గుర్తు చేశారు. ప్రధాన ప్రతిపక్ష నేతగా కేసీఆర్ తన బాధ్యతను ఎందుకు నిర్వర్తించడం లేదని నిలదీశారు.రాష్ట్ర ఆదాయం నెలకు రూ.18500 కోట్లలో రూ.6500 కోట్లు జీతాలు రూపంలో.. మరో రూ.6000 కోట్లు కేసీఆర్ చేసిన అప్పులకు వడ్డీ రూపంలో పోతున్నాయని తెలిపారు. దీనిపై అసెంబ్లీలో చర్చ పెడదాం రావాలని కేసీఆర్, హరీష్ రావు, కేటీఆర్‌కు సవాల్ విసిరారు. నువ్వు అసెంబ్లీకి రావు.. ఇద్దరు

చిల్లరగాళ్ళను వదిలావని కేటీఆర్, హరీష్ రావుపై ఘాటు విమర్శలు చేశారు. అభివృద్ధిని అడ్డుకోవాలని ఎవరైనా కుట్రలు కుతంత్రాలు చేస్తే జైల్లో పెట్టి ఊచలు లెక్క పెట్టిస్తామని హెచ్చరించారు. 11 నెలల్లోనే ప్రజలు ఏం కోల్పోయారో వాళ్లకు తెలిసొంచ్చిదన్న కేసీఆర్ వ్యాఖ్యలకు సైతం కౌంటర్ ఇచ్చారు. కేసీఆర్ మీరు ఫామ్ హౌజ్‌లోనే ఉండండి.. ప్రజలు ఏం కోల్పోలే.. మీ ఇంట్లో నలుగురి పదవులు మాత్రం పోయాయని రివర్స్ కౌంటర్ ఇచ్చారు. దీంతో 50వేలమందికి ఉద్యోగాలు వచ్చాయని అన్నారు. బీఆర్ఎస్ అధికారం దిగిపోతే కేసీఆర్, కుటుంబ సభ్యుల ఉద్యోగాల ఊడాయి తప్ప.. రాష్ట్రానికి ఏం కాలేదు. కేసీఆర్.. హాయిగా మీరు ఫామ్ హౌస్‌లో పడుకోండి. అవసరమైతే అక్కడే వైన్ షాప్ ఏర్పాటు చేయిస్తా. మీ ఉద్యోగాలు పోయాయి కాబట్టి రైతులకు రుణమాఫీ జరుగుతోంది. ఇంకా కొంతమందికి సాంకేతిక కారణాల వల్ల రుణమాఫీ జరగలేదు. కచ్చితంగా చేసి తీరుతాం. అభివృద్ధిపై చర్చకు బిర్లా-రంగాలు సిద్ధమా..? రైతు రుణమాఫీ చేస్తే అభినందించాల్సిందిపోయి విమర్శిస్తున్నారు. వరి వేస్తే ఉరే అని కేసీఆర్ అనలేదా?. ఆయన ఏం చెప్పాలనుకుంటున్నారో అసెంబ్లీకి వచ్చి చెప్పాలి. నువ్వు ఎప్పుడంటే అప్పుడు అసెంబ్లీ పెట్టిస్తా. కేసీఆర్ ప్రజల్లోకి వచ్చి మాట్లాడాలి. ఆయన రాకుండా ఇద్దరు చిల్లరగాళ్లను పంపుతున్నారని మండిపడ్డారు. వరంగల్‌ను అభివృద్ధి చేస్తే సగం తెలంగాణను వృద్ధిలోకి తీసుకొచ్చినట్లేనని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఉత్తర తెలంగాణకే తలమానికంగా వరంగల్ ను అభివృద్ధి చేస్తామన్నారు. వరంగల్ జిల్లా మంత్రి, ఇన్‌ఛార్జ్ మంత్రి పట్టుబట్టి అభివృద్ధి పనులను సాధించుకున్నారని చెప్పారు. విమానాశ్రయంతో వరంగల్ రూపురేఖలు మారనున్నాయన్నారు. చాలా రాష్ట్రాల్లో నాలుగైదు విమానాశ్రయాలు ఉన్నాయని.. తెలంగాణలో మాత్రం ఇప్పటివరకు ఒకేఒక ఎయిర్‌పోర్టు ఉందన్నారు. ఇందిరమ్మ రాజ్యం రావాలని ప్రజలంతా కోరుకున్నారని.. తమను దీవించి పదవులిచ్చిన



ప్రజలను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆడబిడ్డలను కోటీశ్వరులుగా మార్చేందుకు ఈ ప్రభుత్వం కంకణం కట్టుకుందన్నారు. గత ప్రభుత్వంలో కొన్నేళ్లపాటు మహిళా మంత్రి కూడా లేరని గుర్తు చేశారు. కాళోజీ కళాక్షేత్రాన్ని పూర్తి చేసేందుకు గత ప్రభుత్వానికి పదేళ్లపాటు మనసొప్పలేదని, ఎంతో పట్టుదలతో కాళోజీ కళాక్షేత్రాన్ని పూర్తి చేశామన్నారు. వరంగల్ గడ్డ నుంచి రైతులందరికీ మరోసారి మాట ఇస్తున్నా. సాంకేతిక కారణాల వల్ల కొందరికి రూ.2లక్షలలోపు రుణమాఫీ వర్తించలేదు. ఇచ్చిన మాట ప్రకారం రుణాలన్నీ మాఫీ చేస్తాం అని సీఎం ప్రకటించారు. తెలంగాణ గడ్డపై సూర్య, చంద్రులు ఉన్నంత వరకూ ఇందిరమ్మ రాజ్యంలో పేద ప్రజలు, ఆడబిడ్డలకు సంక్షేమ పథకాలు అందిస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణ ఆడబిడ్డల ఆశీర్వాదంతోనే తాను టీపీసీసీ అధ్యక్షుడిగా, ముఖ్యమంత్రిగా ఎన్నిక అయ్యానని రేవంత్ రెడ్డి చెప్పారు. మీరు భుజాల మీద మోయబట్టే మేమంతా ఇవాళ వివిధ హోదాల్లో ఉన్నామని ముఖ్యమంత్రి చెప్పారు. అందుకే ఆడబిడ్డల రుణం



తీర్చుకోవాల్సిన బాధ్యత మా ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీపై ఉంది. 2014 నుంచి 2019 వరకూ బీఆర్ఎస్ మంత్రివర్గంలో ఒక్క మహిళా మంత్రిగా లేరని ఆయన చెప్పారు. ప్రస్తుతం తెలంగాణ మహిళలు ఇచ్చిన తీర్పుతో మొదటి మంత్రివర్గంలోనే కొండా సురేఖ, సీతక్కకు మంత్రులుగా అవకాశం కల్పించామని సీఎం చెప్పుకొచ్చారు. ఈ ఓరుగల్లు ఆడబిడ్డలకే మంత్రివర్గంలో ప్రముఖస్థానం ఇచ్చి నేటి సభా నిర్వహణ కార్యక్రమాన్ని సైతం వారి చేతుల్లోనే పెట్టామని రేవంత్ తెలిపారు. ఇదే కాకుండా వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి కడియం కావ్యను పార్లమెంట్‌కు పంపించామని ఆయన చెప్పారు. ఆమె తెలంగాణ సమస్యలపై పార్లమెంట్‌లో గళం విప్పుతోందని అన్నారు. పాలకుర్తిలో ఓ రాక్షసుడు రాజ్యమేలుతుంటే యశస్విని రెడ్డి అనే సోదరి ఆ

రాక్షసుడిని ఎన్నికల్లో ఓడించి పాలకుర్తి గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేసిందని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. తెలంగాణ చీఫ్ సెక్రటరీ కూడా ఆడబిడ్డనే అని ఆయన తెలిపారు. అనేక మంది మహిళా అధికారులు పలు జిల్లాలకు కలెక్టర్లుగా ఉన్నారని వెల్లడించారు. వరంగల్ కార్పొరేషన్ మేయర్‌గా కూడా ఓ మహిళలే ఉందని సీఎం చెప్పుకొచ్చారు. వారి రుణం ఇంకా తీర్చుకోవాల్సిన అవసరం ఉందని ప్రజాపాలన విజయోత్సవ సభలో రేవంత్ రెడ్డి చెప్పారు. తెలంగాణను అవమానించిన, వ్యతిరేకించిన ప్రధాని మోదీకి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఊడిగం చేస్తున్నారని రేవంత్ రెడ్డి విమర్శించారు. గెలిపించిన సికింద్రాబాద్ ప్రజలను కిషన్ రెడ్డి ఎందుకు పట్టించుకోవడం లేదన్నారు. గుజరాత్‌లో సబర్మతి సుందరీకరణను సమర్థించి.. మూసీ సుందరీకరణను ఎందుకు వ్యతిరేకిస్తున్నారని ధ్వజమెత్తారు.

ఈ కార్యక్రమంలో మంత్రులు భట్టి విక్రమార్క, కోమటిరెడ్డి, శ్రీధర్ బాబు, పొంగులేటి,జూపల్లి, పొన్నంప్రభాకర్, కొండా సురేఖ, సీతక్క, ఎంపి కడియం కావ్య, కడియం శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# చైనా విదేశాంగ మంత్రితో జైశంకర్ భేటీ..

### సరిహద్దు ప్రాంతాల్లో బలగాల ఉప సంహరణపై చర్చ

### ఇరు దేశాలు మధ్య చర్చల్లో పురోగతి

### స్వాగతించదగ్గ విషయమన్న కేంద్రమంత్రి జైశంకర్

**న్యూఢిల్లీ,నవంబర్19(వెలుతురు):** బ్రెజిల్‌లోని రియో డి జనిరోలో కొనసాగుతున్న జీ20 శిఖరాగ్ర సదస్సులో భాగంగా కేంద్రమంత్రి జైశంకర్ చైనా విదేశాంగ శాఖ మంత్రి వాంగ్ యితో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా భారత్- చైనా సరిహద్దు ప్రాంతాల్లో వాస్తవాధీన రేఖ వెంబడి బలగాల ఉప సంహరణ విషయంలో ఇరు దేశాలు కొంత పురోగతి సాధించాయని చెప్పుకొచ్చారు. ఇది స్వాగతించదగ్గ విషయం అని పేర్కొన్నారు. ఇది ఇతర అవకాశాలకు ద్వారాలు తెరుస్తుందని చెప్పుకొచ్చారు. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలతో పాటు తదుపరి కార్యాచరణపై చర్చలు జరిపినట్లు భారత విదేశాంగ మంత్రి జైశంకర్ చెప్పుకొచ్చారు. అలాగే, అంతర్జాతీయ రాజకీయాల్లో ఇరు దేశాల ప్రాముఖ్యతను ఈ భేటీలో తమకు గుర్తు చేసిందని వెల్లడించారు. ఇక, 2020 జూన్ 15వ తేదీన తూర్పు లద్దాఖ్‌లోని గల్వాన్ లోయలో భారత్- చైనా సైనికుల మధ్య జరిగిన ఘర్షణ ఉద్రిక్తతకు దారి తీసింది. ఈ ఘర్షణలో తెలంగాణకు చెందిన కర్నల్ సంతోష్ బాబు సహా 20 మంది భారత సైనికులు మరణించారు. చైనా సైనికులు కూడా భారీగా చనిపోయారు. కానీ ఆ సంఖ్యను తెలపలేదు. ఈ పరిస్థితుల నేపథ్యంలో ఇరు దేశాల మధ్య తీవ్ర ఉద్రిక్తత కొనసాగింది. వాటిని నివారించేందుకు భారత్- చైనా మధ్య అనేక దఫాల చర్చలు జరిగాయి. నాలుగేళ్లుగా కొనసాగుతున్న ఉద్రిక్తతలకు తాజాగా ముగింపు పలుకుతూ ఇటీవల ఇరు దేశాలు కీలక గస్తీ ఒప్పందం చేసుకున్నాయి. కాగా ఈ నేపథ్యంలోనే అక్కడ ఓ ఆసక్తికరమైన ఘటన జరిగింది. ఈ సమ్మిట్ తర్వాత సంప్రదాయంగా ప్రపంచ దేశాధినేతలు దిగే ఫోటోలో అమెరికా అధ్యక్షుడు జో బైడెన్, కెనడా ప్రధాన మంత్రి జస్టిన్ ట్రూడో, ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీలు కనిపించకపోవడం చర్చనీయాంశమైంది. అయితే, ఫోటో దిగే సమయంలో బైడెన్, ట్రూడోలు ద్వైపాక్షిక అంశాలపై చర్చ జరుపుతున్నట్లు సమాచారం. అయితే, సరైన ఏర్పాట్లు చేయకపోవడం వల్ల నాయకులంతా రాక ముందే పలువురు దేశాధినేతలు ఫోటో దిగేశారని అమెరికాకు చెందిన ఓ అధికారి చెప్పుకొచ్చారు. చివరకు జో బైడెన్, జస్టిన్ ట్రూడో, జార్జియా మెలోనీలు ప్రత్యేకంగా ఫోటో దిగారు. ఇక, యూఎస్ అధ్యక్షుడిగా జో బైడెన్‌కు చివరి జీ20 సమ్మిట్ అయినందున ఆయన ఫోటోలో కనిపించకపోవడం ప్రస్తుతం చర్చ కొనసాగుతుంది. మరోవైపు ఈ శిఖరాగ్ర సమావేశానికి రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ సైతం గైర్హాజరు అయ్యారు.



## ఘనంగా ఇందిరా గాంధీకి నివాళులు అర్పించిన సీఎం రేవంత్

(రాపర్తి భాస్కర్ గౌడ్)

వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, నవంబర్ 19:
భారత దేశ తొలి మహిళా ప్రధానమంత్రి, భారతరత్న స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతి నవంబర్ 19 సందర్భంగా జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆ మహానాయకురాలు ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే గణేష్ తో పాటు గడ్డి అన్నారం పండ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధు సూదన్ రెడ్డి,ఇతర నాయకులు ఈ



సందర్భంగా స్వర్గీయ ఇందిరా గాంధీ కి నివాళులర్పించారు. అలాగే దివంగత ప్రధాని, భారతరత్న శ్రీమతి ఇందిరా గాంధీ జయంతి ని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో హైదరాబాద్ నెక్లస్ రోడ్ లోని పీవీ మార్గ్ వద్ద ఇందిరా గాంధీ విగ్రహానికి మరియు గాంధీ భవన్ వద్ద ఆమె చిత్రపటానికి పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మరియు ఇతర నాయకులతో కలిసి ఇందిరా గాంధీ కి నివాళులు అర్పించడం జరిగింది , ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు మాజీ మంత్రి గీత రెడ్డి,ఎంఎల్ ఏ దానం నాగేందర్. ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు,

## జాతీయ మానవ హక్కుల కమిషన్‌లో ఫిర్యాదు చేసిన ఈటల రాజేందర్

- లగచర్ల భూ నిర్వాసితుల సమస్య పై విచారణ జరపాలని డిమాండ్
- స్పందించిన జాతీయ మానవ హక్కుల కమిషన్

(రాపర్తి భాస్కర్ గౌడ్)

వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, నవంబర్ 19:
వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్ల ఘటనపై ఎన్ హెచ్ ఆర్ సి కి మంగళ వారం నాడు మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ ఫిర్యాదు చేశారు,



EATALA RAJENDER
MEMBER OF PARLIAMENT (LOK SABHA),
MALKAJGIRI, TELANGANA
CHAIRMAN:
• Joint Committee on Offices of Profit (18th Lok Sabha)
MEMBER:
• Standing Committee on Chemicals and Fertilizers

H.No. 7-155/5, Pudur Village, Medchal
Malkajgiri District, Telangana.
Pin Code - 501 401.
Mobile: +91 98492 24411,
+91 85888 66666
Email: rajendareatala@gmail.com
eatala.rajender@sansad.nic.in

November 19, 2024

The In-Charge Chairperson,
National Human Rights Commission,
New Delhi.

Respected Madam,

This is to draw your kind attention to the horrendous violence that the state police of Telangana unleashed against the innocent villagers of Legcharla village of Vikarabad district of Telangana, and the tribals of the surrounding hamlet during the last 8 days.

[illegible] a pharma company. Incidentally, the village falls under the Kodangal assembly constituency, represented by the Hon'ble Chief Minister of Telangana, Sri A. Revanth Reddy.

You are aware, that the villagers of Legcherla have been agitating against the forceful acquisition of their farmlands for the last eight months. On the day of the hearing, they refused to participate in the hearing, and didn't go the venue. When the officials approached the reluctant farmers, they perhaps may have expressed their anger.

However, taking umbrage under an unfortunate incident, the police have been registering cases indiscriminately. They swooped on the village on the intervening night of 11-12 November and reportedly whisked away many villagers.

In this process, the villagers reported that the police had abused them physically and verbally and used all sorts of violent methods.

It is reported that villagers who were arrested had been subjected to insurmountable custodial torture, including but not limited to the use of third-degree methods.

Further, the police warned the arrested farmers that if they spoke about the custodial torture, they would face dire consequences.


It is pertinent to draw your attention to the fact that the S.T. Commission visited the Sangareddy jail yesterday, i.e., November 18, where the arrested villagers are kept now. As per the S.T. Commission statements, the farmer narrated how the police tortured them during custody.

I request you to take appropriate action in the matter by way of sending a fact-finding team to the village as early as possible.

Thanking you.

Yours sincerely,

(Eatala Rajender, MP)



లగచర్ల గ్రామ రైతులను పోలీసు కస్టడీలో థర్డ్ డిగ్రీ ప్రయోగించి చిత్రహింసలకు గురిచేశారని..
ఇప్పటికీ పోలీసులు, అధికార పార్టీ నాయకులు భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, ముఖ్యమంత్రి నియోజకవర్గంలో ప్రజలకు రక్షణ లేకుండా పోయిందని జాతీయ మానవ హక్కుల కమిషనర్ దృష్టికి ఈటల రాజేందర్ తీసుకువెళ్లారు.వెంటనే స్పందించిన ఎన్హెచ్ఆర్సీ బృందాలను లగచర్లకు పంపించి రైతులకు న్యాయం జరిగేలా చూడాలని ఈటల రాజేందర్ విజ్ఞప్తి చేసినట్లుగా ఆయన తెలిపారు. కాగా ఈటల రాజేందర్ వినతికి కమీషన్ సానుకూలంగా స్పందించినట్లుగా సమాచారం.

## స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచాలని బీసీ డెడికేటెడ్ కమిషన్ కలిసిన బీసీ నేత జాజుల లింగంగౌడ్

హైదరాబాద్ వెలుతురు నవంబర్ 19:
స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచాలని బీసీ డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ భుసాని వెంకటేశ్వరరావును కలిసి వినతపత్రం సమర్పించినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా జాజుల



మాట్లాడుతు బీసీలకు అన్ని రంగాల్లో అన్యాయమే జరుగుతుందని 55 శాతం పైగా ఉన్న బీసీలకు అత్తెసరు రిజర్వేషన్లు కల్పిస్తున్నారని విద్యా ఉద్యోగ రంగాల్లో కూడా బీసీల జనాభా తగ్గట్టు రిజర్వేషన్లు పెంచాలని ఈ సందర్భంగా కోరారు ఈ కార్యక్రమంలో కరుణాకర్ శ్రీనివాస్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.







## నాగాలాండ్‌లో 'సంపూర్ణతా అభియాన్'పై కేంద్ర మంత్రి బండి సంజయ్ సమీక్ష

- ఆయిల్ పాం సాగును ప్రోత్సహించాలని కోరిన కేంద్ర మంత్రి
- మారుమూల ప్రాంతాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అధికారులతో భేటీ
- మొకాక్ చుంగ్ జిల్లా ఆసుపత్రిని సందర్శించిన కేంద్ర మంత్రి
- కేంద్ర మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన నాగాలాండ్ డీజీపీ
- బండి సంజయ్‌కు నాగాలాండ్ గవర్నర్ ప్రత్యేక విందు

(నాగాలాండ్‌లోని మొకాక్ చుంగ్ జిల్లా కేంద్రం నుండి....)

నాగాలాండ్,వెలుతురు నవంబర్ 19:
నాగాలాండ్ సహా వెనుకబడిన ఈశాన్య రాష్ట్రాలను సమగ్రాభివృద్ధి చేసేందుకు నరేంద్రమోదీ ప్రభుత్వం కృషి చేస్తోందని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. మూడు రోజుల పర్యటనలో భాగంగా నాగాలాండ్ లో పర్యటిస్తున్న బండి సంజయ్ అందులో భాగంగా మంగళవారం మొకాక్ చుంగ్ జిల్లాలో పర్యటించారు. మంగళవారం ఉదయం నాగాలాండ్ రాజధాని కొహిమా నుండి హెలికాప్టర్ లో మొకాక్ చుంగ్ కు చేరుకున్న బండి సంజయ్ జిల్లా డిప్యూటీ కమిషనర్ సువిసీ ఫోజీ ఆధ్వర్యంలో వివిధ శాఖల ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. సంపూర్ణతా అభియాన్ లో భాగంగా నీతి అయోగ్ ఎంపిక చేసిన ఆకాంక్షిత జిల్లాల జాబితాలో మొకాక్ చుంగ్ ఒకటి. ఈ నేపథ్యంలో బండి సంజయ్ మాట్లాడుతూ జిల్లాలో కేంద్ర పథకాలు, కార్యక్రమాల అమలులో భాగంగా క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న ఇబ్బందులు, ప్రజల నుండి వస్తున్న ఫీడ్ బ్యాక్ ను అడిగి తెలుసుకున్నారు. జిల్లా సమగ్రాభివృద్ధి కోసం కేంద్రం నుండి అందించాల్సిన సహకారంపైనా సూచనలు తీసుకున్నారు. జిల్లాలోని విద్య, వైద్యం, వ్యవసాయం, విద్యుచ్ఛక్తి, సంక్షేమం, రవాణా, జల్ శక్తి రంగాలపై ప్రత్యేకంగా సమీక్షించారు. స్కిల్ డెవలప్ మెంట్, సంక్షేమ పథకాల అమలుపైనా అధికారుల నుండి పలు వివరాలు సేకరించారు. మారుమూల ప్రాంతాల్లో స్టాఫ్ కొరత తీవ్రంగా ఉందని ఈ సందర్భంగా అధికారులు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. చాలా గ్రామాలకు రోడ్డు సౌకర్యం లేదని, దీంతో గర్భిణీలు, విద్యార్థులు తీవ్ర అవస్థ పడుతున్న విషయంపై ఆరా తీశారు. జిల్లా కేంద్రంతో నీటి కొరత వేధిస్తోందన్నారు. అట్లాగే స్కిల్ డెవలప్ మెంట్ ప్రోగ్రాంలో భాగంగా నాగాలాండ్ విద్యార్థుల్లో నైపుణ్యం పెంచేందుకు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా కేంద్రానికి ప్రత్యేకంగా నైపుణ్య శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని అధికారులు ప్రతిపాదించగా నోట్ చేసుకున్నారు. అసోం రాష్ట్రంతో సరిహద్దు సమస్యపై నిత్యం




ఘర్షణలు జరుగుతున్నాయని, వాటిని పరిష్కరించాలని అధికారులు సూచించగా మంత్రి సానుకూలంగా స్పందించారు.

ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఈసారి 'ఆయిల్ పాం' పంటలకు ప్రత్యేక ప్రాధాన్యతనిస్తున్న జిల్లాలో రైతులను ఆయిల్ పాం పంటల సాగు చేసేలా ప్రోత్సహించాలని కోరారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈసారి బడ్జెట్ లో 11 వేల కోట్లకుపైగా నిధులు కేటాయించినట్లు తెలిపారు. ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధిపట్ల నరేంద్రమోదీ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుందన్నారు. ఏటా రూ.2.5 లక్షల కోట్లు ఖర్చు చేస్తోందన్నారు. నిధుల వినియోగం, కార్యక్రమాల అమలు తీరుపై 15 రోజులకు ఒకసారి ఆయా రాష్ట్రాల్లో సమీక్షిస్తోందన్నారు. అందులో భాగంగానే తాను వచ్చానన్నారు. కేంద్ర మంత్రిత్వశాఖలు ఖర్చు చేసే మొత్తం బడ్జెట్ లో 10 శాతం మేరకు ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధికే కేటాయిస్తున్నట్లు తెలిపారు. ఇతర రాష్ట్రాలతో సమానంగా నాగాలాండ్ సహా ఈశాన్య రాష్ట్రాలు అభివృద్ధి చెందాలన్నదే మోదీ అభిమతమన్నారు. మారుమూల అటవీ ప్రాంతాల్లో నివసించే ప్రతి ఒక్కరికీ విద్య, వైద్యం, వ్యవసాయం, రవాణా సేవలన్నీ అందించాల్సిన అవసరం ఉందన్నారు. అట్లాగే కనీస మౌలిక సదుపాయాలన్నీ అందుబాటులోకి తేవడంతోపాటు మారుమూల అటవీ, కొండ ప్రాంతాల్లో నివసించే ప్రతి కుటుంబానికి జల్ జీవన్ మిషన్ కింద తాగు నీటిని అందించేలా కృషి చేస్తామని తెలిపారు. అంతిమంగా ఈశాన్య రాష్ట్రాల్లోని వెనుకబడిన ప్రాంతాల్లో నివసించే ప్రజలందరికీ సంతృప్తికర స్థాయిలో (శాచ్యరేషన్) ప్రభుత్వ ఫలాలను అందించాలన్నదే మోదీ ప్రభుత్వ లక్ష్యమన్నారు. అందుకోసం తగిన సహాయ సహకారాలు అందించేందుకు కేంద్రం సిద్ధంగా ఉందని పేర్కొన్నారు.

అనంతరం అధికారులతో కలిసి మొకాక్ చుంగ్ జిల్లా ఆసుపత్రిని సందర్శించారు. అక్కడ రోగులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కేంద్రం రూ.5 కోట్ల



కేంద్ర మంత్రి బండి సంజయ్ ను మర్యాద పూర్వకంగా కలిసిన నాగాలాండ్ డీజీపీ రూపిన్ శర్మ

నిధులతో నిర్మిస్తున్న నూతన ఆసుపత్రి భవన నిర్మాణ పనులను పరిశీలించారు. పనుల్లో జాప్యం జరుగుతున్న విషయాన్ని గుర్తించారు. నిర్ణీత సమయంలో పనులు పూర్తి చేసి నూతన భవన నిర్మాణంలో ఆసుపత్రి సేవలు అందుబాటులో వచ్చేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు.

అనంతరం అధికారులతో కలిసి హెలికాప్టర్‌లో కొహిమాకు తిరిగొచ్చిన బండి సంజయ్ కుమార్ ను నాగాలాండ్ రాష్ట్ర డీజీపీ రూపిన్ శర్మ మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్రంలో శాంతి భద్రతల అంశంపై కొద్దిసేపు చర్చించారు.

మరోవైపు నాగాలాండ్ గవర్నర్ లా గణేశన్ మంగళవారం రోజున రాత్రి ఇచ్చిన డిన్నర్ లో బండి సంజయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ తో కొద్దిసేపు ముచ్చటించారు. నాగాలాండ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు ఈ డిన్నర్‌కు హాజరయ్యారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కొడంగల్ నియోజకవర్గం మీద ఉన్న ప్రేమ ఇతర నియోజక వర్గాలపై ఎందుకు లేదు..?

**రేవంత్ రెడ్డి కేవలం కొడంగల్ కే ముఖ్యమంత్రా.. లేక రాష్ట్రానికా..!?**

**రేవంత్ రెడ్డి అన్ని నియోజకవర్గాలను సమాన దృష్టితో చూడడం లేదు...**

**రేవంత్ రెడ్డి లా ముఖ్యమంత్రి వ్యవహరించడం లేదు..**

**కేంద్రమంత్రి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి పై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం...**

**బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి...**

కరీంనగర్ వెలుతురు నవంబర్ 19:
రేవంత్ రెడ్డి కి ముఖ్యమంత్రి లక్షణాలు ఏమాత్రం లేవని , సీఎం స్థాయిలో ఉండి హుందాగా వ్యవహరించి మాట్లాడాల్సిన వ్యక్తి సోయి లేకుండా పనికిమాలిన రాజకీయ వ్యాఖ్యలు చేస్తున్నారని, వరంగల్ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కేంద్రమంత్రికి కిషన్ రెడ్డిపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తెలిపారు.

రాష్ట్రానికి సీఎంగా ఉన్న రేవంత్ రెడ్డి అధికార పగ్గాలు చేపట్టిన 11 నెలల కాలంలో ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం చేసిన విషయాన్ని చెప్పకుండా పనికిమాలిన రాజకీయాలే పరమావధిగా భావిస్తూ అనవసర వ్యాఖ్యలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. అధికారంలోకి వచ్చిన నాటినుండి కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధి మీద చూపుతున్న ప్రేమ ఇతర నియోజకవర్గాలపై ఎందుకు చూపడం లేదని ఆయన ప్రశ్నించారు.

కరీంనగర్ జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలను కొడంగల్ నియోజకవర్గంలా ఎందుకు భావించడం లేదని , ఆయన కేవలం కొడంగల్ కి ముఖ్యమంత్రా ..?లేకపోతే రాష్ట్రానీ కా..? అని ఆయన ఘాటుగా విమర్శించారు. ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న రేవంత్ రెడ్డి ఇతర నియోజకవర్గాల అభివృద్ధి కోసం ఆలోచించడం లేదని, కొడంగల్ నియోజకవర్గంలా అన్ని ప్రాంతాలను సమాన దృష్టితో చూడడం లేదని, ఆయన ముఖ్యమంత్రిలా వ్యవహరించడం లేదని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి వ్యవహారి శైలి ప్రతి ఒక్కరికి అర్థమైందని, ఆయన ముఖ్యమంత్రి లా వ్యవహరించడం లేదని, అందుకే స్థాయి మరిచి దిగజారి మాట్లాడుతున్నారన్నారు. ముఖ్యంగా వరంగల్ సభ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడిన వ్యాఖ్యలు గర్హనీయమన్నారు.

ప్రాంతం వాడు మోసం చేస్తే పాతిపెట్టాలని కాళోజీ చెప్పినట్టు చేయాల్సి వస్తే.,అందరికంటే ముందు రేవంత్ రెడ్డినే



చేయాలనీ, అతి పెద్ద తెలంగాణ ద్రోహి రేవంత్ రెడ్డే అని వ్యాఖ్యానించారు. తెలంగాణ ఉద్యమం సమయంలో రేవంత్ పొక్కలో దాక్కున్నడో అందరికీ తెలుసని, ఏనాడైనా జై తెలంగాణ అని నినదించడా.? ఆయన చేసిన ఉద్యమాలేంటి...? అని ప్రశ్నించారు.

తెలంగాణ సాధన కోసం పోరు యాత్ర చేసి, పార్లమెంటులో బిల్లు పాస్ కావాలని నిరాహార దీక్ష చేసి, నాడు జేఏసీలో భాగంగా ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొన్న కిషన్ రెడ్డి గురించా రేవంత్ రెడ్డి మాట్లాడేది ..? తెలంగాణ కోసం కిషన్ రెడ్డి ఉద్యమాలు చేస్తే నువ్వు సమైక్యాంధ్ర కోసం రేవంత్ రెడ్డి సహకరించిన విషయం అందరికీ తెలుసన్నారు. పూటకో పార్టీ మారిన చరిత్ర రేవంత్ రెడ్డి దని, ఏ ఎండకు ఆ గొడుగు పట్టే రకం , ఎక్కడ అవకాశం ఉంటే అక్కడికి చేరే పచ్చి అవకాశవాది రేవంత్ రెడ్డి అనే విషయం రాష్ట్ర మొత్తానికి తెలుసన్నారు. నీతి నిజాయితీ, నైతిక విలువలకు పెద్దపీట వేసే కిషన్ రెడ్డి గురించి మాట్లాడే అర్హత రేవంత్ రెడ్డికి లేదన్నారు. తెలంగాణ కోసం 1300 మంది ఆత్మబలిదానాలు చేసుకుంటే రేవంత్ రెడ్డి యే సోనియా గాంధీని బలిదేవత అని వ్యాఖ్యానించారని, ఇప్పుడు ఆమె ఆయనకు దేవత అయిందని ఎద్దేవా చేశారు. 1300 మంది ఆత్మహత్యలు చేసుకుంటే... ఆ చితి మంటలపై చలి కాచుకున్న కాంగ్రెస్ పార్టీ, చివరకు గత్యంతరం లేని పరిస్థితుల్లో తెలంగాణ ఇచ్చిందే తప్ప తెలంగాణపై ప్రేమతో కాదనే విషయం మర్చిపోవద్దన్నారు. సోనియా గాంధీ కాళ్లు పట్టుకొని ముఖ్యమంత్రి ఆయన రేవంత్ రెడ్డి ఏదైనా విషయం మాట్లాడే ముందు సో యుండి మాట్లాడితే మంచిదన్నారు.

ఎలాంటి రాజకీయ ప్రయోజనాలు ఆశించకుండా, కేవలం తెలంగాణ ప్రజల కోసమే... బేషరతుకు నాడు తెలంగాణ బిల్లుకు మద్దతిచ్చిన పార్టీ బిజెపి అని, నేడు తెలంగాణ అభివృద్ధికి మోడీ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని , . లక్షల కోట్ల రూపాయల నిధులు తెలంగాణకు ఇచ్చి రాష్ట్ర అభివృద్ధికి సహకరిస్తున్న విషయాన్ని లెక్కలతో సహా మా కిషన్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తో వివరించారనీ ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

రేవంత్ రెడ్డి దయాదాక్షిణ్యాల మీద తెలంగాణ రాష్ట్రంలో 8 మంది ఎంపీలు విలువ లేదని, తెలంగాణ ప్రజలు ఓట్లు వేస్తే బిజెపి అభ్యర్థులు గెలిచారన్నారు. ముఖ్యంగా కిషన్ రెడ్డి జనం మెచ్చిన నాయకుడని , అందుకే రాజకీయ ప్రస్థానం దయ దక్షిణాల మీద ఆధారపడి లేదని, స్వయంకృషితో కేంద్రమంత్రి స్థాయికి.వచ్చారన్నారు . అలాంటి వ్యక్తిపై అనవసర వ్యాఖ్యలు చేయడానికి రేవంత్ రెడ్డికి సిగ్గుండాలని, ఫేక్ గాంధీ కుటుంబానికి గులాంగా పనిచేసే రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డిని విమర్శించే నైతిక అర్హత లేదన్నారు. తెలంగాణ ప్రజలకు రేవంత్ రెడ్డి , బలిదేవత సోనియా ఇచ్చిన వాగ్దానాలను మరిచి, వాటిని అమలు చేయలేక అసహనంతో అవాకులు, చెవాకులు వాగుతున్నారని, తెలంగాణ గడ్డ మీద సోనియమ్మ సంతకంతో ఇచ్చిన వాగ్దానాలు నిలుపుకోకపోతే, సోనియాకు తెలంగాణ గడ్డపై అడుగుపెట్టే నైతికత లేదనీ, మీ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎట్ల గుణపాఠం చెప్పాలో ప్రజలు నిర్ణయిస్తారనీ ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు.

# సంపాదకీయం

## హద్దులు దాటుతున్న రాజకీయాలు!

రాజకీయమంటే అర్థం మారిపోయింది. అధికారం కోసం నానాగడ్డి తినేందుకు నేతలు వెనకాడడంలేదు. కేవలం విమర్శలే లక్ష్యంగా రాజకీయాలు చేస్తున్నారు. పరస్పర విమర్శల్లో పడి ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను అటు అధికార పార్టీ..ఇటు విపక్ష పార్టీలు పక్కన పెడుతున్నాయి.ఎంత తీవ్రంగా తిట్టి పోసుకుంటే అంత గట్టిగా రాజకీయాలు చేస్తున్నామని భావిస్తున్నారు. ఈ క్రమంలో తెలుగు రాష్ట్రాల్లో రాజకీయాలు భ్రష్టు పట్టిపోతున్నాయి. రాజకీయాల్లో విమర్శలు సాజమే అయినా అవి హద్దులు దాటడమే వికృత పరిణామానికి పరాకాష్టగా చూడాలి. భాషను ఎలా వాడుకోవాలో తెలియడం లేదు. ఎత్తులు పై ఎత్తులు వేయడం అవసరమే కానీ అలవికాని భాషలో విమర్శలతో దాడులు చేయడం అవసరమా అన్నది ఆలోచన చేయాలి. ఎదుటి వారి ఆస్తులపైనా, కుటుంబంపైనా దాడులు చేసే స్థితికి నేతలు రావడం సరికాదు. ఎదుటివారు ఎంతగా రెచ్చగొట్టేలా చేసినా..అంతకు పదింతలుగా అలాంటి పంథానే ఎన్నుకోవాలి. కానీ దాడులతో కట్టడి చేయాలనుకుంటే సరికాదు. నేతలు హుందాతనం కోల్పోతున్నారు. విమర్శలు, ప్రతి విమర్శలు సాజమే అయినా అవి కూడా హద్దులు దాటుతున్నాయి. వాడరాని భాష వాడుతున్నారు. రాయరాని భాషలో మాట్లాడుతున్నారు. రాజకీయాల్లో గతంలో దాడులు, ప్రతిదాడులు ఎప్పుడూ ఉండేవి కావు. అడపాదడపా క్షేత్రస్థాయిలో స్వల్ప ఘటనలు మాత్రమే చోటు చేసుకునేవి. కానీ ఇప్పుడా పరిస్థితి కానరావడం లేదు. అధికార పార్టీ, విపక్ష పార్టీ అన్న తేడా లేకుండా దాడులకు, ప్రతిదాడులకు తెగబడు తున్న తీరు ఆందోళన కలిగిస్తోంది. విమర్శలకూ ఓ హద్దు ఉండాలన్న ఇంగితాన్ని మరచి నేతలు ప్రవర్తిస్తున్నారు. తాజాగా మూసీ సుందరీకరణ, లగచర్ల, ఎపిలో రాజధాని, పోలవరం, విశాఖలో జగన్ అక్రమంగా నిర్మాణాలు వంటి విషయాల్లో నడిచిన డైలాగ్ వార్ కాస్తా దాడులకు దారితీస్తోంది. ఇది ముమ్మాటికీ అవాంఛనీయం. ఇలాంటి ఘటనలు జరగరాదు. అలాంటి పరిస్థితులకు రాజకీయ నాయకులు కారణం కారాదు. తెలంగాణలో ఏక్‌నాథ్ షిండే మాడల్ రాజకీయాలు చేస్తున్నారని బీజేపీపై విమర్శలు వస్తున్నాయి. బిఆర్ఎస్ రేవంత్ లక్ష్యంగా ఆయన పదవి ఊడిపోతుందని అంటున్నారు. లగచర్ల విషయంలో సామాన్యులకు నష్టం జరిగితే అడ్డుకోవాల్సిందే. విమర్శలను ప్రజలు ఆలోచించే విధంగా చేయాలి. నిజాలు ఉంటేనే మాట్లాడాలి.ఎలాంటి సంస్కారహీనత సరికాదు. ఎపిలోనూ ఇటీవల వైసిపి నేతల తీరు దారుణంగా ఉంది. ఐదేళ్లపాటు దాడులకు తెబడ్డారు. అక్రమంగా కేసులు బనాయించారు. నాయకులు యాత్రలు చేస్తుంటే అడ్డుకున్నారు. ఎక్కడ కాలు బయటపెట్టినా పోలీసులు నో చెప్పారు. సభలూసమావేశాలు నిర్వాంచుకోకుండా చేసారు. కేసులు పెట్టి వేధించారు. విపక్షాలను అడ్డుకోవడం కోసం అనేక దుర్మార్గాల కు పాల్పడ్డారు. ఇప్పుడు ఎపిలో శాంతిభద్రతలు లేవంటూ గగ్గోలు పెడుతున్నారు. ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసంబ్లీకి వస్తామని అంటున్నారు. ఇంతకన్నా దారుణం ఉండదు. ఐదేళ్ల పాటు సిఎంగా చేసిన జగన్ నిబంధనలు తెలయకుండా,తన వైఫల్యాలను గుర్తించకుండా వ్యహరిస్తున్నారు. గతంలో మల్లన్న సాగర్ విషయంలో నిరంకుశంగా వ్యహరించి, రైతులపై కేసులు పెట్టిన బిఆర్ఎస్ ఇప్పుడు లగచర్ల విషయంలో నానాగడ్డీ కరుస్తోంది. ఫార్మాసిటీ పేరుతో బలవంతంగా భూములు లాక్కున్న కెటిఆర్ ఇప్పుడు నీతులు వల్లిస్తున్నారు. అయితే ఎప్పుడైనా, ఎక్కడైనా భూసేకరణ మాత్రం బలవంతంగా సాగరాదు. సామాన్య ప్రజలకు నష్టం జరిగకుండా అడ్డుకోవాల్సిందే. సమస్యలను పెద్దవి చేసిచూపుతూ ..మొత్తంగా రాజకీయాల్లో హింసను జొప్పిస్తున్నారు. ఎవరిది పైచేయి అనేకన్నా అనేక సందర్భాల్లో అధికార పార్టీకి పోలీసులు వత్తాసుగా మారారు. దాడులకు తెగబడుతున్నా చూసీచూడనట్లుగా మిన్నికుంటున్నారు. మొత్తంగా ఉభయ తెలుగు రాష్ట్రాల్లో రాజకీయాలు శృతి తప్పుతున్నాయి.హద్దులు మీరుతున్నాయి. దాడులకు నేతలు తెగబడుతున్నారు. ఇది ఫ్యాక్షన్ తరహా రాజకీయం తప్ప మరోటి కాదు. వాంఛనీయం అస్సలు కాదు. ఇలాంటి వాటికి స్వస్తి చెప్పాలి. లేకుంటే ప్రజలు అయినా ఇలాంటి వారిపట్ల అప్రమత్తంగా ఉండాలి. ఇక లగచర్ల విషయంలో ప్రభుత్వం పునరా లోచన చేయాలి. బలవంతపు భూసేకరణమాత్రంసరికాదు. తెలంగాణలో అనాగరిక రాజ్యం నడుస్తున్నదని, నియంతృత్వ పాలన కొనసాగుతున్నదని, ఏహోదా లేని సీఎం సోదరుడు తిరుపతిరెడ్డి డిఫాక్టో సీఎంగా వ్యహరిస్తున్నట్లు బిఆర్ఎస్ ఆరోపిస్తున్నది. తెలంగాణలో అరాచక పాలనపై ప్రధాని మోదీ సా రాష్ట్రంలోని కేంద్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు మొత్తంగా బీజేపీ ఎందుకు స్పందించటం లేదని కేటీఆర్ నిలదీస్తున్నారు. గతంలో బిఆర్ఎస్ సర్కార్ ఉన్నప్పుడు కూడా ఇలాంటి డిమాండ్‌లే వచ్చాయి. మరి ఆనాటి పాలనపైనా విచారణకు ఆదేశిస్తే మంచిదే. అమాయక పేదల పక్షాన బీజేపీ,బిఆర్ఎస్ నేతలు ఎందుకు సవతి తల్లి ప్రేమను ఒలకబోస్తున్నారన్నే ముఖ్యం. గిరిజనులపై పోలీసులే లైంగిక వేధింపులకు పాల్పడ్డారని బిఆర్ఎస్ చేస్తున్న విమర్శల్లో నిజాలను వెలికి తీయాలి. ఇప్పటికైనా కేంద్రానికి మనసుంటే ఈ ఘటనపై వెంటనే విచారణ చేయాలని కెటిఆర్ డిమాండ్ చేశారు. రేవంత్‌రెడ్డి సరార్ చేసిన అఘాయిత్యాలపై బాధితులు మానవహక్కుల కమిషన్, ఎస్సీ, ఎస్టీ కమిషన్, మహిళా కమిషన్‌ను కలిసి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. కమిషన్ల ద్వారా న్యాయం జరుగుతుందని బాధితులకు, తమకు విశ్వాసం ఉన్నదని కేటీఆర్ చెప్పారు. దాష్టీకానికి పాల్పడిన పోలీసులకు నోటీసులు ఇస్తారనే నమ్మకం తమకు ఉందన్నారు. 'లగచర్ల ఘటనను దేశ ప్రజాస్వామ్యం దృష్టికి తెస్తం.. రాజ్యసభలో మా ఎంపీలు, ఇతర ప్రజాప్రతినిధులతో వివరించి తెలంగాణలో రేవంత్ బండారాన్ని ఎండగడుతం అని స్పష్టంచేశారు. అయితే సమస్యలను దృష్టికి తెచ్చే క్రమంలో ఎలాంటి అలజడులు, పరస్పర నిందా రోపణలు సరికాదు. రాజకీయాల్లో మంచి వాతావరణం కోసం అందరూ కృషి చేయాలి.

## సుదర్శన చక్రం తిరుగులేని ఆయుధం

(ఆధ్యాత్మిక చింతన)

శ్రీమహావిష్ణుకు చెందిన అత్యంత శక్తివంతమైన ఆయుధమే సుదర్శన చక్రం.హిందూ పురాణాల ప్రకారం ఈ ఆయుధం చాలా శక్తివంతమైన ఆయుధం కావడమే కాకుండా దైవిక శక్తి కలిగి ఉండి దుష్టశక్తులను సరారిస్తుంది. మానవుని జీవితంలో లేదా కుటుంబంలో జరుగుతున్న
ప్రతికూల అంశాలకు కారణమైన దుష్టశక్తుల నుండి రక్షింపబడడానికి, నరదృష్టి తొలగించడానికి ఈ సుదర్శన హోమం చేయడం జరుగుతుంది. తమిళనాడు – చెంగల్పట్టు జిల్లాలోని తిరుపుళ్కుషి



గ్రామంలో ఒకానొకప్పుడు ప్రజలు తీవ్రజ్వరంతో బాధపడుతుంటారు. ఆ సందర్భాన నిగమాతదేశికులవారు సుదర్శనాన్ని ఎంతో విశ్వాసంతో ప్రార్థిస్తారు. తను రచించిన రమణీయమైన సుదర్శనాష్టకాన్ని పఠిస్తారు. అప్పుడు ఆ గ్రామస్తులు జ్వరపీడ నివృత్తులై ఆరోగ్యవంతులవుతారు. చక్రత్తాళ్వార్లు సర్వకాల సర్వావస్థల యందు కూడ భగవానుని సన్నిధానంలోనే ఉంటారు. పెరుమాళ్ళు హిరణ్యాక్షుని సరారించిన సందర్భం లో చక్రత్తాళ్వార్లు వరాహస్వామివారి కోరలరూపంలో ఉన్నారని విశసించబడుతోంది.హిరణ్యాక్షుని చీల్చిన నరసిరుని పదివేళ్ళకు ఉండే నఖాల రూపంలో సుదర్శనుడు ఉన్నాడంటారు. పరశురామావతారంలో సుదర్శనం పరశువుగా మారినట్లు చెప్తారు. రామావతారంలో సుదర్శనం ఒక జ్యోతి ఆకారంలో రాముని అంటిపెట్టుకొని ఉండేదట. రాముని విల్లు అంబులుగా సుదర్శనం అవతరించిందని కూడా చెప్తారు. జ్యోతిశ్శాస్త్రరీత్యా గ్రహపీడ కలిగిన వారు ఆయా గ్రహాలను పూజించి నవగ్రహాది జపాలను చేస్తుండటం అద్వైతాది మతాలలో కనిపిస్తుంది.

అయితే విశిష్టాద్వైతులు మాత్రం ఆయా బాధల నివారణార్థం సౌలభ్య చూడామణి స్తోత్రం, సుదర్శన కవచం, సుదర్శనశతకం, సుదర్శన నారసిరాం, సుదర్శనాష్టోత్తర శతనామస్తోత్రాలను జపించటం, పారాయణం చేయటం సంప్రదాయంగా వస్తోంది. వైష్ణవ సంప్రదాయ పూర్వ వర్తమాన పంచాంగాలను పరశీలిస్తే కూడా ఈ విషయం స్పష్టమౌతుంది. అందుకే కేవల విశిష్టాద్వైత సంప్రదాయ దేవాలయ పరిధులలో నవగ్రహాది ప్రతిష్టలు కానరావు, సుదర్శన ప్రతిష్టలు దర్శనమిస్తాయి. సుదర్శన విగ్రహాలకు ముందువైపు సుదర్శనుడు దర్శనమివ్వగా వెనుకవైపు నారసిరుడు దర్శనమిస్తాడు.దుర్మాంత్రికుల బెడదను నివారించేందుకు శ్రీరంగ క్షేత్రంలో శీసుదర్శన నారసిరామూర్తి ప్రష్టించబడిందని పెద్దలమాట. నేడు కూడా శత్రుభయ నివారణార్థం సుదర్శన నారసిరా మంత్రాన్ని పారాయణం చేయటం ఉంది. పరవిద్యాభేదనం, వశీకరణం, ఆకర్షణం,సంమోహనం అనే పేరుతో లభిస్తున్న వివిధ సుదర్శన మంత్రాల ప్రయోజనం, వాటి పేరే సూచిస్తున్నాయని వేరుగా చెప్పనవసరం లేదు. చక్రాంకనం కానివాడు శ్రీవైష్ణవుడే కాదు అని విశిష్టాద్వైత సంప్రదాయ గ్రంథాలు తెలుపుతున్నాయి.

# కెసిఆర్ మౌనం వెనుక ఏముంది?

రాష్ట్రంలో రాజకీయాలు శీతాకాలపు చలిని మరిపించేంత వేడి పుట్టిస్తున్నా తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు మౌనమే పాటిస్తున్నారు. అప్పుడప్పుడు పార్టీ నాయకులు, కార్యకర్తలతో అంతర్గతంగా మాట్లాడుతున్న అంశాల సారాంశం మాత్రం బయటకు వస్తోంది. ఇటీవలే%ా% పాలకుర్తి నియోజకవర్గం వారితో మాట్లాడి, పంపిందీ అటువంటి సందేశమే! చాన్నాళ్లుగా ఆయన పాటిస్తున్న మౌనం వెనుక ఏముంది! అది వ్యూహాత్మక ఎత్తుగడా? రాజకీయ వైరాగ్యమా? జనం మెదళ్లను ఈ ప్రశ్న తొలుస్తోంది. ఇదుగో ఇప్పుడొస్తారు, అదుగో అప్పుడొస్తారు, అసెంబ్లీకి క్రమం తప్పకుండా వస్తూ సర్కారును ఎండగడతారు, దీపావళి కాగానే జనంలోకి వచ్చి జిల్లాల్లో పర్యటనలు చేస్తారు%ా% ఇలా రకరకాల వార్తా కథనాలు సామాజిక మాధ్యమాల్లో వస్తున్నా ఆయన మాత్రం బయటకు రాలేదు. అసెంబ్లీలో ఒక పూట కనిపించారంతే! అసెంబ్లీ, లోక్‌సభ%ా% రెండు వరుస ఎన్నికల్లో భారత్ రాష్ట్ర సమితి బిఆర్ఎస్ ఓటమి తర్వాత ఇంటికి, ఫాన్మ్ హౌజ్‌కు మాత్రమే కెసిఆర్ పరిమితమవుతున్నారు.

బయట ఏ కార్యక్రమాల్లోనూ పాల్గొనడం లేదు. అసెంబ్లీ ఎన్నిక ఫలితాల రోజు తగిలిన కాలిగాయం వల్ల ఆస్పత్రిలో, ఇంట్లో కొంతకాలం వైద్య చికిత్స తీసుకున్నారు. లోక్‌సభ ఎన్నికల ముందు కొన్నాళ్లు బస్సుయాత్ర చేశారు. ఇక లోక్‌సభ ఎన్నికల్లో కనీసం ఒక స్థానమైనా దక్కక పార్టీ పరాజయం పొందిన తర్వాత ఆయన ఎక్కడికీ రావట్లేదు. అధికారికంగా రాజకీయ ప్రకటనలూ చేయట్లేదు. రాష్ట్రంలో, కేంద్రంలో పాలక పక్షాలైన కాంగ్రెస్, బిజెపి నాయకులు నేరుగా ఆయనపై విమర్శలు చేసినా, నిర్దిష్ట ఆరోపణాస్త్రాలు సంధించినా కెసిఆర్ బదులీయడం లేదు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఒకడుగు ముందుకు వేసి, 'మీకు విశ్రాంతి కోసమే ప్రజలు అలా తీర్పిచ్చారు, విశ్రాంతి తీసుకుంటూనే ఉండండి, మీ ఇంట్లో నాలుగుద్యోగాలు పోవడం తప్ప రాష్ట్రంలో ఎవరికీ, ఏ నష్టమూ లేద'ంటూ రెచ్చగొట్టినా%ా% ఆయనేం స్పందించడం లేదు. దీని వెనుక ఏదో బలమైన కారణమే ఉండి ఉంటుందనే ఊహ రాజకీయ వర్గాల్లోనే కాక, సామాన్య జనంలోనూ ఉంది! పుష్కర కాలానికిపైగా ఉద్యమం నడిపి, తెలంగాణ సిద్ధించాక పదేళ్లు అధికారం చెలాయించి%ా% నిత్యం క్రియాశీలంగా ఉన్న నాయకుడు ఒక్కసారిగా తెరపై నుంచి తప్పుకోవడాన్ని, ఆరు మాసాలు కనబడక, వినబడక పోవడాన్ని ప్రజలు ఒకింత వింతగానే చూస్తున్నారు.

గెలిచి తీరుతాం అని నమ్మిన చోట జనం ఇంత దారుణంగా ఓడించడమేమిటి? అన్న బాధ ఆయన్ని కొంతకాలం వేధించే ఉంటుంది. 'మేము చెప్పిన నిజాలు నమ్మలేదు, కాంగ్రెస్ అబద్ధాలను ప్రజలు నమ్మటం వల్లే మా అధికారం పోయింది, సరే.. అసెంబ్లీ పోతే పోయింది, లోక్‌సభ ఎన్నికల్లోనైనా పది, పన్నెండు సీట్లిస్తే గట్టిగా స్వరం వినిపించడానికి, తెలంగాణ అస్తిత్వం నిలబెట్టడానికి ఉంటుందని తానే స్వయంగా కోరినా ఒక చోటైనా బిఆర్ఎస్‌ను గెలిపించకపోవడాన్ని ఎలా అర్థం చేసుకోవాలి' అన్న ప్రశ్న ఆయన్ని వెంటాడింది. దాని మూలంగా 'ఏహే, ఈ జనం ఇంతే, వారికి నేనింత జేసినా చివరకు ఇవా ఫలితాలు? ఇదా పరిణామం?' అనే రాజకీయ వైరాగ్యమేమో? అందుకే ఆయన బయటకు రావట్లేదేమో! నోరి విప్పట్లేదేమో? అనే సందేహానికీ ఆస్కారముంది. కానీ, తరచి చూస్తే, అలా అనిపించట్లేదు. సమకాలికుల్లో ఎంతో పరిణతి చెందిన నాయకుడాయన. రాజకీయ వైరాగ్యమేమీ ఆయనకు లేదని, ఇది వ్యూహాత్మక మౌనమే అనుకోవడానికి ఊతమిచ్చే సంకేతాలు తరచూ వెలువడుతు న్నాయి. ఒకోసారి ఒంటరిగా, చిన్న బృందాలుగా, సమూ హాలుగా పార్టీ నాయకులు కార్యకర్తలు అప్పుడప్పుడు కెసిఆర్‌ను కలుస్తున్నారు. వారినుద్దేశించిన ఆయన జరిపే ప్రసంగాలు, సంభాషణలను విశ్లేషించినా అదే



స్పష్టమవుతోంది. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ తారక రామారావు, సీనియర్ మాజీ మంత్రి టి. హరీష్‌రావులకు తరచూ సూచనలు, సలహాలు ఇస్తుండటం, దిశానిర్దేశం చేస్తుండటాన్ని బట్టి ఆయనకొక నిర్దిష్ట వ్యూహమున్నట్టు తెలుస్తోంది.

పార్టీ మారిన ఎంఎల్ఎలను 'ఫిక్స్' చేసి, ఎండగట్టడానికి అవిశ్వాస తీర్మానం మంచి అస్త్రమనే ప్రతిపాదన ఒకటి పార్టీలో వచ్చింది. దాన్ని తిరస్కరించి, అది తొందరపాటవుతుంది తప్ప ఫలితమీయదని ఆ ఆలోచనను కెసిఆర్ విరమింపజేసినట్టు సమాచారం. అదే సమయంలో న్యాయపరంగా పటిష్ట పోరాటం చేయాలన్న ఆయన సంకల్పమే కేసును తాజా స్థితివరకు తెచ్చింది. ఉప ఎన్నికల పరిస్థితి తేవాలని ఆయన పట్టుదలగా ఉన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలే తిరస్కరిస్తారు, అంత వరకు ధైర్యం కోల్పోకుండా ఓపిగ్గా ఉండాలని పార్టీ శ్రేణులకు బోధిస్తున్నారు. అందులో భాగంగానే ఆయన మౌనం వహిస్తున్నట్టుంది. కెసిఆర్ తనయ, ఎంఎల్‌సి కవితకు ఢిల్లీ లిక్కర్ కేసులో సుప్రీం కోర్టు బెయిల్ ఇచ్చే వరకు కూడా ఈ అంశం ఆయన్ని మానసికంగా కృంగదీయడం తెలిసిందే! బెయిల్‌పై విడుదల తర్వాత ఆయన లాగే ఆమె కూడా దాదాపు మౌనాన్నే ఆశ్రయించారు.

వ్యూహం. ఎంత కాలం?

బయటకు రాకపోయినా, మౌనం వీడి మాట్లాడకపోయినా పార్టీ సీనియర్ నాయకుల్ని, శ్రేణుల్ని ప్రభుత్వంపైకి కెసిఆర్ బాగానే ఉసిగొల్పుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసే తప్పిదాల్ని ఎప్పటికప్పుడు ఎత్తి చూపాలనే విషయంలో ఆయనకు భిన్నాభిప్రాయం లేదు. తాను మాత్రం నోరు విప్పి మాట్లాడటం లేదు. బహిరంగ ప్రకటనలేవీ చేయట్లేదు. తాను నోరిప్పితే సిఎంతో సహా మంత్రి మండలి మొత్తం ఒంటికాలిపై లేచి, గాయిగాయి చేసి గత్తర లేపుతారని, అంతకన్నా మౌనమే మంచిదని ఆయన ఓ నిశ్చితాభిప్రాయానికి వచ్చినట్టుంది. కొన్ని కీలక విషయాల్లో మాట్లాడినా పదేళ్ల తమ హయాంలో అవే అంశాల్లో జరిగిన తప్పిదాలు, లోపాలు ఎత్తిచూపే, ఎండగట్టి నిందించే అస్త్రాలను కాంగ్రెస్ చేతికిచ్చినట్టవుతుందనే భయం కూడా లోలోపల ఉండొచ్చు.

రుణమాఫీతో సహా రైతు సమస్యల నుంచి సర్పంచులకు బిల్లులు చెల్లించని దీనస్థితి వరకు ఏది ఎత్తుకున్నా ఎదురు నిందలు తప్పట్లేదు. ఈ స్థితిలో కొంతకాలం నిరీక్షణే మంచిదని ఆయన వ్యూహం. 2023 అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతూ, 'కాంగ్రేసోల్ల మాటలు నమ్మి ఓట్లేయక మీరు మమ్మల్ని ఓడిస్తారనుకోండి, మాకు పోయేదేమీ లేదు, మేం పోయి రెస్ట్ తీసుకుంటం, గప్పుడు ఇగ మీకే కష్టాలు' అని కెసిఆర్ స్వయంగా చెప్పారు. ఫలితాల తర్వాత కూడా%ా%. హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చదని, ప్రజల్ని ఇబ్బందుల పాల్జేసుందనీ మాట్లాడిన సందర్భాలున్నాయి. రోజులు గడిచే కొద్దీ ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వంపై కోపం, అసహనం, చీత్కారం పెరుగుతాయని ఆయనకి తెలుసు. 'తప్పులు చేస్తున్నారు, చేయనీయండి.. వాళ్ల పతనం వాళ్లే లిఖించుకుంటారు' అనే తలంపుతో, 'పరిస్థితి పక్వానికి రావాలనే'ది ఆయన ఆలోచన. అది గ్రహించని పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆవేశపడిపోతున్నారని, నాలుగేళ్ల పాటు ఆర్థిక మానవ వనరుల్ని వృథా చేసుకోవడం అనవసరమనేది కెసిఆర్ నిశ్చితాభిప్రాయం.

### ఉద్యమకాలం వేరు

తెలంగాణ రాష్ట్ర సమితి ఆవిర్భావం తర్వాత దాదాపు పదమూడేళ్ల ఉద్యమ కాలంలో కెసిఆర్ వ్యూహాత్మక నాయకత్వం నెరిపారు. ఉద్యమాన్ని ఒకోసారి ఉద్ధృత స్థితికి, ఇంకోసారి మంద్ర స్థితికి తీసుకువెళ్తూ 'డీల్ మాంజా' వ్యూహం పాటించేది. ఉద్యమం కనుక అప్పుడది సాగింది. తానే ప్రకటించినట్టు ఇప్పుడు బిఆర్ఎస్ ఓ ఫక్తు రాజకీయ పార్టీ! పోటీ పార్టీలు రంగంలో ఉన్నాయి. కెసిఆర్ ప్రత్యక్ష నేతృత్వం లేకుండా పార్టీని వదిలేస్తే%ా% ఆ రాజకీయ శూన్యతలోకి వ్యాపించడానికి బిజెపి వంటి పార్టీలు సిద్ధంగా ఉన్నాయి. ఢిల్లీ నాయకత్వం కూడా 'దక్షిణ' ప్రాధాన్యతతో దూకుడుగా ఉంది. గుడులని, ఇతర ప్రజా సమస్యలని ఇప్పటికే బిజెపి ప్రజాక్షేత్రంలో ప్రత్యక్ష పోరాటాలు మొదలెట్టింది. అసెంబ్లీ ఓటమి తర్వాత త్వరగా కోలుకోనందునే లోక్‌సభ ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు అధ్వానపు ఫలితాలొచ్చాయి.

పొరుగునున్న ఆంధ్రప్రదేశ్‌లో 23 సీట్లకు పరిమితమైన 2019లో చంద్రబాబు గానీ, 67 ఒకసారి (2014), అయిదేళ్ల అధికారం అనుభవించిన 151 నుంచి 11కు మరోసారి (2024) పడిపోయినపుడు జగన్మోహన్‌రెడ్డి గానీ పక్షం రోజుల్లో కోలుకొని ప్రజాక్షేత్రంలోకి వచ్చారు. జనాలకి అండగా నిలబడి, పార్టీ శ్రేణులకు కొత్త నమ్మకాన్ని కలిగించారు. బిఆర్ఎస్‌కు ఎన్నికల్లో ఓటమి కొత్తేమీ కాదు. సవాల్‌గా రాజీనామా పత్రాలు విసిరి తెప్పించిన ఉప ఎన్నికల్లోనూ పలు చోట్ల ఓడింది. 2009లో ఇతర పార్టీలన్నిటితో కలిసి మహాకూటమి గట్టి పోరినా.. డజన్ సీట్లూ దక్కని దుస్థితి. ఉద్యమకాలంలో మద్దతిచ్చినట్టు సబ్బండ వర్గాలు ఇపుడు పార్టీ వెంట నడవటం లేదు. ఎప్పట్లాగే రెడ్డి సామాజిక వర్గాన్ని కాంగ్రెస్ మచ్చిక చేసుకుంటే బిజెపి బిసి రాగం వినిపిస్తోంది. తొలి రెండు ఎన్నికల్లోనూ లభించినంత బిసిల, ముస్లిం మైనారిటీల, దళితుల మద్దతు బిఆర్ఎస్‌కు 2023, 2024 ఎన్నికల్లో లభించలేదు.

కుటుంబ పాలన అనే తప్పు. ఇన్నేళ్లలో పార్టీకి 'వెలమ' అని కులముద్ర పడలేదు. కానీ, దూరమైన సామాజిక వర్గాలను తిరిగి సమీకరించుకోవడానికి కెసిఆర్ ప్రత్యక్ష నేతృత్వానికి మించిన అస్త్రం పార్టీకి మరోటి లేదు.

# ప్రతిభకి చదువు అవసరమా?



ప్రస్తుతం పట్టభద్రుల కంటే 'వృత్తి నిపుణుల' అవసరమే ఎక్కువ. చాలా మంది నాలుగేళ్ళ పాటు కాలేజీలో సమయం వృథా చేస్తారు. చివరికి ఉపయోగపడే నైపుణ్యాలేవి వారి వద్ద ఉండవు. నేడు ఎలక్ట్రీషియన్స్, ప్లంబర్స్, కమ్మరి వంటి 'వృత్తి నిపుణులు' కావాలి. సక్సెస్ అయ్యేందుకు డిగ్రీ పట్టా 'అవసరం లేదు' అని టెస్లా అధినేత ఎలన్ మస్క్ అభిప్రాయం. పైన ఉదహరించబడిన వాక్యాలతో నేను పూర్తిగా ఏకీభవించనుగాని కొంత మేరకు సమర్ధించగలను కూడా. ఎందుకంటే ప్రపంచంలో చాలా మంది చదువుతో సంబంధం లేకుండానే వారి వారి ప్రతిభ, నైపుణ్యాల ఆధారంగా వివిధ రంగాలలో రాణించి సమాజానికి ఉపయోగపడే నూతన యంత్రాలను, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఆవిష్కరించి చరిత్రకెక్కిన దాఖలాలు ఉన్నాయి. అంతంత మాత్రం చదువుతో వారి వద్ద వున్న ప్రతిభాపాటవాలతో, నైపుణ్యాలతో వాసికెక్కన వారు కూడా వున్నారు.వారిలో అక్కినేని నాగేశ్వర రావు, సచిన్ టెండుల్కర్, డా. కిరణ్ కుమార్ (లలిత జువెల్లర్స్ అధినేత) లూయి బ్రెయిల్, (బెయిలి లిపి ఆవిష్కర్త), థామస్ ఆల్వాఎడిసన్, బిల్‌గేట్స్, రైట్ సోదరులు, లారీ ఎల్లీసన్, మైకేల్ డెల్ మొదలైనవారు. మొదటగా మన తెలుగునాట ప్రసిద్ధి పొందిన సినీనటులు డా. అక్కినేని నాగేశ్వర్‌రావు గురించి తెల్సుకుందాం. కేవలం నాల్గవ తరగతి వరకు మాత్రమే చదివిన నాగేశ్వర్ రావుకి నాటకాలపై మక్కువతో ఓ రోజు స్టేజీ పైన నాటకం ప్రదర్శించిన అనంతరం సినీ నిర్మాత ఘంటసాల బలరామయ్య అక్కినేనిని విజయవాడ రైల్వేస్టేషన్‌లో గుర్తించటం, ఆయన కెరీర్‌కు కీలక మలుపు. శ్రీ సీతారామ జననం (1944)లో రాముడి పాత్రతో ప్రారంభమైన నటనా జీవితం ఇంతింతై వటుడింతై అన్న చందంగా సినీ పరిశ్రమలో వటవృక్షంలా ఎదిగి ఎంతో మందికి ఆదర్శప్రాయులైనారు. వీరి ప్రతిభను గుర్తించిన కేంద్రం దాదాసాహెబ్‌ఫాల్కే పురస్కారం (1990), పద్మవిభూషణ్ (2011), పద్మభూషణ్ (1998), ఫిలింఫేర్ అవార్డులు, నంది అవార్డులు, వివిధ రాష్ట్రాలు వారి సేవలకు గౌరవంగా సూచకంగా ఎన్నో అవార్డులు ఇచ్చాయి. నాల్గవ తరగతి వరకు మాత్రమే చదివిన అక్కినేనికి ఆంగ్ల భాషపై సాధికారికమైన పట్టు వుంది.

అంతర్జాతీయ వేదికలపై అనర్గళమైన ప్రసంగాలు చేసేవారు. చివరి శ్వాసవరకు నటనతోనే జీవితాన్ని ముగించి తెలుగు వారి గుండెల్లో చెరగని ముద్రను వేశారు. ఇక రెండవ వ్యక్తి భారతీయ క్రికెట్ చరిత్రలో ఎన్నో మైలు రాళ్ళను అధిగమించిన క్రికెట్ దిగ్గజం సచిన్ టెండుల్కర్ కేవలం పదవ తరగతి మాత్రమే చదివాడన్న విషయం ఎంతమంది తెలుసు? కాని అతనిలోని ప్రతిభా నైపుణ్యాలను గమనించిన అతని సోదరుడు. (అజిత్ టెండుల్కర్) రమాకాంత్ అచ్రేకర్ వద్ద క్రికెట్ మెలకువలు నేర్చుకోవడానికి పంపించాడు. ఆ తర్వాత అతడు అంతర్జాతీయ క్రికెట్‌లో సాధించిన విజయాలు, రికార్డులు అన్నీఇన్నీ కావు. అంటే ఇక్కడ సచిన్ టెండుల్కర్ చదువు ద్వారా పేరు ప్రతిష్ఠలు పొందలేదు. అతనిలోని క్రీడా నైపుణ్యం ద్వారా మాత్రమే ప్రపంచ వ్యాప్తంగా ఎంతో మంది అభిమానులను సంపాదించుకున్నాడన్న విషయం మరువకూడదు. అతిపిన్న వయస్సులో భారతరత్న అవార్డు (2014) పొందిన వ్యక్తిగా మరో చరిత్రను సృష్టించిన విషయం విదితమే. సచిన్ టెండుల్కర్ పేరు ప్రపంచవ్యాప్తంగా చాలా మందిని ప్రభావితం చేసింది.

అతడిని స్ఫూర్తిగా తీసుకొని ఎంతోమంది యువక్రీడాకారులు భారత జట్టులో చోటు సంపాదించి రాణించటం గొప్ప విశేషం. ఇక మూడవ వ్యక్తి డా. ఎం. కిరణ్ కుమార్ (లలిత జువెల్లర్స్ స్థాపకులు) 'డబ్బులు ఊరికే రావు' అంటూ ప్రతి రోజు టివిలలో దర్శనమిచ్చే ఇతడు కనీసం ప్రాథమిక స్థాయిలోనే విద్యాభ్యాసం ముగించి ఓ బంగారు షాపులో పని నేర్చుకోవడానికి వెళ్ళాడన్న విషయం ఎంత మందికి తెలిసి వుంటుంది? నేడు రూ. వెయ్యి కోట్లకు అధిపతిగా ఎలా మారాడు? దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాలలో అనేక శాఖల ద్వారా తన వ్యాపార కార్యకలాపాలను నేటికీ విస్తరిస్తూనే ఉన్నాడు. మరి ఇతడికి చదువు ఏం ఉపయోగపడింది? అనేది ఆలోచించావల్సిన అంశం.

మరొక వ్యక్తి లూయిబ్రెయిల్ ఇతడు బాల్యంలోనే ఒక కన్నుకి సోకిన ఇన్‌ఫెక్షన్ రెండవ కన్నుకి కూడా వ్యాపించి శాశ్వతంగా రెండు కళ్లను కోల్పోవలసి వచ్చింది. అతడు పెరిగి పైన కొద్ది తన లాంటి అంధులకు మార్గదర్శకుడిగా ఏదో చేయాలన్న సంకల్పం అతడిని బ్రెయిలి లిపిని ఆవిష్కరించేలా చేసింది. అదే నేడు చిన్నచిన్న మార్పులతో ప్రపంచవ్యాప్తంగా ఎంతోమంది అంధుల జీవితాల్లో కొత్త వెలుగులు చూయిస్తోంది. ఇక మరొక వ్యక్తి థామస్ ఆల్వాఎడిసన్ (ఫిబ్రవరి 11, 1847 అక్టోబర్ 18, 1931) ఎనిమిది సంవత్సరాల వయస్సులో స్కార్లెట్ ఫీవర్ వల్ల పాఠశాలకి ఆలస్యంగా వెళ్లటం జరుగుతుంది. అప్పుడు అతడిని పాఠశాలలోని ఓ టీచర్ ఇతడిని మానసిక వైకల్యంతో బాధపడుతున్నాడని పాఠశాల నుండి బహిష్కరించటం జరిగింది. అనంతరం అతడిని పాఠశాల నుండి ఇంటికి తీసుకొని వచ్చిన తన తల్లి (నాన్సి ఈలియట్) టీచర్‌గా మారి పాఠాలు బోధిస్తుంది. బైబిల్, అర్థమెటిక్, రాయడం, చదవటం, చిన్నచిన్న కథలు మొదలైనవి గురువుగా మరి చదువునేర్పింది.

అలా అంతంత మాత్రం చదువుతోనే ఎడిసన్ బల్బును ఆవిష్కరించిన విషయం అందరికీ తెలిసినదే కదా! ఇక్కడ థామస్ ఆల్వా ఎడిసన్ ఏ యూనివర్శిటీ నుండి కూడా పరిశోధనా పట్టా కాని, డిగ్రీ స్థాయి పట్టా కాని అందుకో లేదన్న విషయం ఎంతమందికి తెలుసు? అంటే ఎడిసన్ చదివింది గొప్ప చదువు ఏం కాదు. కేవలం తనలోని ప్రతిభ ఆధారంగానే ప్రపంచానికి పరిచయం అయ్యాడు. ఇక చివరి వ్యక్తి మైక్రోసాఫ్ట్ వ్యవస్థాకుడు బిల్ గేట్స్ (మూడవ విలియం హెన్రీ అసలు పేరు) ఇతడు కూడా అంతంత మాత్రం చదువును మాత్రమే కొనసాగించాడు. పాఠశాల దశలోనే తన మిత్రుడు పాల్ అల్లెన్‌తో కలిసి కంప్యూటర్ లాంగ్వేజ్ఐన బేసిక్ (దీర్) నేర్చుకొని అందులో ప్రోగ్రాములు రాయటం మొదలుపెట్టాడు. అలా ప్రారంభమైన అతని జీవితం ఈరోజు అమెరికాలోని సంపన్నులలో మొదటి వరుసలో ఉన్నాడంటే ఆశ్చర్యపోవలసిందే. వీటికి తోడు మిలిండాగేట్స్ ఫౌండేషన్ ద్వారా అనేక దాతృత్వ కార్యక్రమాలు ప్రపంచ వ్యాప్తంగా కొనసాగించటం గొప్ప విషయం.

అదే విధంగా ల్యారి ఇల్లిసన్, మైకేల్ డెల్, విరాట్ కోహ్లి ఇలా చెప్పుకుంటూపోతే జాబితా చాలా పెద్దదవుతుంది.

అంటే ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమిటంటే మనిషి జన్మతః సహజ సామర్థ్యాల ఆధారంగానే ఈ ప్రపంచంలోకి ఆహ్వానింపబడతాడు. పెరిగి పెద్దవాడవుతున్న కొద్దీ అందుబాటులో ఉన్న సదుపాయాలు, సౌకర్యాల ద్వారా మనిషి తన ఆలోచనలను మెరుగుపర్చుకోవడానికి ప్రయత్నం చేస్తాడు. సహజంగా అందరికీ ఒక ప్రశ్నరావచ్చు. 'ప్రతిభకి చదువు అవసరమా'? అనేది ఇక్కడ మనం గమనించాల్సిన విషయమే మిటంటే ఆది మానవుడు ఏమీ చదువుకోలేదు. తన ప్రాణరక్షణ కోసం క్రూరమృగాల నుండి ఎలా కాపాడుకోవాలన్న ఆలోచన అతడికి/ ఆమెకి వచ్చినప్పుడు వాటి నుండి తనను తాను రక్షించుకోవడానికి, ఈటెలు, బరిసెలు, ఎత్తైన చెట్లు, కొండగుహలు సురక్షితంగా ఉంటాయని భావించాడు. ఇక్కడ అతనికి తట్టిన ఆలోచన మాత్రమే ఉపయోగపడింది.

అనంతరం యాదృచ్ఛికంగా దొరికిన కాల్చిన మాంసం రుచిగా ఉండటంతో పచ్చిమాంసం స్థానంలో కాల్చిన మాంసాన్నితినాలన్న ఆసక్తి పెరగటంతో 'నిప్పును' కనిపెట్టాడు. అప్పటి నుండి మనిషి ఆహారపు అలవాట్లు జీవనశైలి మారటం మొదలైంది. ఇక్కడ కూడా అక్కినేని నాగేశ్వరరావు, సచిన్ టెండుల్కర్, డా. కిరణ్ కుమార్, లూయిబ్రెయిల్, థామస్ ఆల్వాఎడిసన్, బిల్‌గేట్స్, రైట్‌సోదరులు, లారీ ఎల్లీసన్, మెకేల్‌డెల్ మొదలైన వారు ప్రపంచ ప్రసిద్ధి పొందిన విశ్వవిద్యాలయాలలో చదువుకోనప్పటికీ వీరిలో వున్న ప్రతిభ, సహజ సామర్థ్యాలు, నైపుణ్యాలు ఆధారంగా ప్రపంచ ప్రసిద్ధమైన వ్యక్తులుగా ఎదిగారు. ఆయా రంగాలను ప్రభావితం చేసి సమాజానికి, నేటి యువతకు స్ఫూర్తి సందేశం ఇచ్చారు. మరి చదువు ఎందుకు అవసరం అనే ప్రశ్న అందరికీ ఉదయించకమానదు. చదువు ద్వారా సృజనాత్మక ఆలోచనలు, భిన్న వైఖరులు, తెలియని విషయాలు' తెలుసుకొని ఇంకొంచెం మెరుగై తనను తాను తీర్చిదిద్దుకోవడానికి చదువు మనిషికి ఉపయోగపడుతుంది. చదువుకోవటం మూలంగానే మనిషి శిల నుండి శిల్పంగా మారే అవకాశం వుంటుంది. కొత్త కొత్త ఆవిష్కరణలు చేసి మార్పులు, చేర్పులు చేస్తూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానపు పోకడలు మొదలైనవన్ని తెలుసుకోగలుగుతాడు.

ఆది మానవుడికి అంతరిక్షంలోకి వెళ్లాలన్నా, చంద్ర మండలంలోకి వెళ్లాలన్న ఆలోచన ఒకవేళ వారికి వచ్చి ఉంటే అది అప్పట్లో వారికి సాధ్యం కాలేదు. నేడు అంతరిక్ష కేంద్రం సునితా విలియమ్స్, విల్‌మోర్‌లు ఉన్నారంటే వారికి వారిలో ఉన్న ప్రతిభతో పాటు వారు చదువుకున్న చదువు కూడా ఉపయోగపడింది. కాబట్టి మనిషిలో కలిగిన ఆలోచనే చంద్రమండలానికి చేరువకావడానికి చదువు ఉపయోగపడింది భావించాలి. మనిషి ఆలోచన ద్వారానే (చదువు) రాబోయే ఉపద్రవాలను ముందే పసిగట్టి నష్టనివారణను చేయగలుగుతున్నాము. అలాగే మనిషిలో మొదలైన ఆలోచనే కొత్త ఆవిష్కరణలకు దిక్సూచి అయింది. కాబట్టి ఎలన్‌మస్క్ చెప్పినట్లుగా ఏమీ చదువుకోని వ్యక్తి ప్రతిభ నైపుణ్యం వేరు, చదువుకున్న వ్యక్తి ప్రతిభ నైపుణ్యం వేరుగా ఉంటుందనేది మనం గమనించాలి. రైట్ సోదరులు కనిపెట్టిన నాటి విమానానికి నేడు నూతన సాంకేతిక పరిజ్ఞానం ద్వారా నడుస్తూ భవిష్యత్తులో కూడా అనేక మార్పులను మనం చూడగలం. కావున చదువు అనేది ప్రతిభావంతుడికి అదనపు బలంగా ఉపయోగపడుతుందని ఖచ్చితంగా చెప్పవచ్చును.

# నవంబర్ 21న రంగారెడ్డి జిల్లాకు బీసీ కమిషన్ బృందం రాక

**- కలెక్టర్ సి.నారాయణ రెడ్డి వెల్లడి**

**రంగారెడ్డి జిల్లా, నవంబర్ 19, (వెలుతురు న్యూస్):**
తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల వారీగా కల్పించాల్సిన అవసరమైన రిజర్వేషన్ల దామాషాను పేర్కొనే విషయంలో ఆసక్తి కలిగిన ఆయా రాజకీయ పార్టీలు, సంఘాలు, ప్రజల అభిప్రాయాలను తెలుసుకునేందుకు వీలుగా తెలంగాణ బీసీ కమిషన్ ప్రతినిధుల బృందం నవంబర్ 21న రంగారెడ్డి జిల్లాకు విచ్చేయనుందని కలెక్టర్ సి. నారాయణ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజ్ గిరి, వికారాబాద్ ఉమ్మడి జిల్లాకు సంబంధించి నవంబర్ 21న రంగారెడ్డి లోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ (కలెక్టరేట్)లో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు కమిషన్ చైర్మన్ నిరంజన్ నేతృత్వంలో సభ్యులు రాపోలు జయప్రకాశ్, తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మి, బీ.సీ వెల్ఫేర్ కమిషనర్లతో కూడిన బృందం ప్రజాభిప్రాయ సేకరణ జరుపనుందని వెల్లడించారు. అభిప్రాయాలు తెలియజేయాలనుకునే వారు రాతపూర్వక సమర్పణలు, అభ్యర్థనలను నేరుగా సమర్పించ వచ్చని సూచించారు. వారి అభ్యర్థనలతో పాటు నిర్దేశిత నమూనాలో వెరిఫికేషన్ అఫిడవిట్ ఆరు సెట్లను తెలుగు లేదా ఆంగ్ల భాషలో ఇవ్వాల్సి ఉంటుందని, వారి వాదనలకు మద్దతుగా వారి వద్ద ఉన్న సమాచారం, మెటీరియల్, సాక్ష్యాలను, సంబంధిత కేసుల వివరాలను పేర్కొంటూ, సమర్పణలు, అభ్యర్థనలు, సలహాలు, ఆక్షేపణలను కమిషన్ కు నివేదించ వచ్చని కలెక్టర్ సూచించారు.

# అబ్దుల్లా పూర్‌మెట్‌లో సీపీఐ పార్టీ సమావేశం

**అబ్దుల్లా పూర్‌మెట్, నవంబర్ 19, (వెలుతురు న్యూస్):**
భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అబ్దుల్లాపూర్ మెట్ మండల పరిధిలోని జెఎంఎం యూఆరెమ్ కాలనీ శాఖ సమావేశం మంగళ వారం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కార్యవర్గ సభ్యులు శాఖ ఇంచార్జ్ కేతరాజు నరసింహ ఆధ్వర్యంలో జరిగింది ,ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు ,అబ్దుల్లాపూర్ మెట్ మండల ప్రధాన కార్యదర్శి ముత్యాల యాది రెడ్డి హాజరై ప్రసంగించారు ,పార్టీ సభ్యత్వం





మరియు సిపిఐ పార్టీ 100 సంవత్సరాల ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా అబ్దుల్లా పూర్ మెట్ మండలంలో భారీ ర్యాలీ నిర్వహిం చాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు ,అలాగే పార్టీ ప్రజా సంఘాలు ఏఐటియుసి మరియు ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్. మహిళా సంఘం ప్రజా సంఘాలు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి నాగవల్లి యాదగిరి ,సీనియర్ నాయకులు ఐతరాజు బిక్షపతి వేముల శ్రీనివాస సాగర్ ,మహిళా సంఘం నాయకులు కామిల్ల చందన ,ఏనుగంటి లక్ష్మి బిఓసి మండల అధ్యక్షుడు పానుగంటి పర్వతాలు ,తేరాల లక్ష్మి వాసిరెడ్డి ,లక్ష్మి ప్రియ ,అన్నపూర్ణ ,ప్రభాకర్ శేఖర్ ఎనుగంటి నాంపల్లి నరేందర్ ,చంచల బాబు లక్ష్మణ్ ,రామకృష్ణ ,కత్తుల మురళి ,తిప్పరాజు పుల్లయ్య ,గోదాల రామకృష్ణ ,రాము గౌడ్ ,సుల్తాన్ ,నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# నరేందర్ రెడ్డికి హైకోర్టులో ఊరట

**-చర్లపల్లి జైలులో ప్రత్యక బార్యక్ ఇవ్వాలని హైకోర్టు ఆదేశం**

**-ఇంటి నుంచి భోజనానికి అనుమతి**

**(రాపర్తి భాస్కర్ గౌడ్)**



**హైదరాబాద్ బ్యూరో, నవంబర్ 19, (వెలుతురు న్యూస్):**
కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డికి మంగళవారం హైకోర్టులో ఊరట లభించింది, చర్లపల్లి జైల్లో ఆయనకు స్పెషల్ బ్యారక్ ఇవ్వాలని జైలు సూపరిండెంట్‌ను హైకోర్టు ఆదేశించింది. తోటి ఖైదీలతో కాకుండా పట్నం నరేందర్ రెడ్డికి ప్రత్యేక బ్యారక్ ఇవ్వాలని పిటిషన్ దాఖలైంది. దీనిపై విచారణ జరిపిన కోర్టు.. ఇంటి నుంచి భోజనానికి కూడా అనుమతిస్తూ హైకోర్టు ఆదేశాలిచ్చింది.

# సబ్ స్టేషన్ల ఏర్పాటుకు స్థలాలను కేటాయించాలని పిఏసి చైర్మన్ గాంధీ

**స్థలాలను కేటాయించాలని హెచ్‌ఎండిఏ కమిషనర్ సర్ఫరాజ్‌ను కోరిన గాంధీ**

**హైదరాబాద్ బ్యూరో, నవంబర్ 19, (వెలుతురు న్యూస్):**
శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ప్రజల సౌకర్యార్థం సబ్ స్టేషన్ల నిర్మాణము కొరకు మయూరీ నగర్ లో ఒక ఎకరం,నల్లగండ్ల హుడా కాలనీ లో మరో ఒక ఎకరం



చొప్పున స్థలాలను కేటయించాలని హెచ్ ఎం డి ఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ ను కలిసి వినతి పత్రాన్ని సమర్పించిన శేరిలింగంపల్లి ఎంఎల్ ఏ, పి ఏ సి చైర్మన్ అరికేపూడి గాంధీ, తమ నియోజక వర్గంలో సబ్ స్టేషన్ ల నిర్మాణము కొరకు ప్రత్యేక చొరవ తీసుకోవాలని హెచ్ ఎం డి ఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ ను ఆరెకపూడి గాంధీ కోరారు. అమీర్‌పెట్‌లోని హెచ్ ఎం డి ఏ కార్యాలయంలో కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ ని మర్యాదపూర్వకంగా కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలు మరియు పలు అభివృద్ధి పనులపై చర్చించిన ఆరెకపూడి గాంధీ దీనికి స్పందించిన కమిషనర్ సర్ఫరాజ్ సాధ్యమైనఓతా వరకు పనులు జరుగుతున్నాయని తెలిపినట్లుగా అరికెపూడి గాంధీ తెలిపారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో హైకోర్టుకు శ్రావణ్ కుమార్


**హైదరాబాద్,నవంబర్19(వెలుతురు):** రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు మళ్లీ తెరపైకి వచ్చింది. గత కొంతకాలంగా ఈ కేసులో విచారణ కొనసాగుతూనే ఉంది. తాజాగా పలువురు బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలకు పోలీసులు నోటీసులు ఇవ్వడంతో మరోసారి హాట్ టాపిక్‌గా మారింది. ఈ కేసులో ఓ మీడియా ఛానెల్ ఎండీగా ఉన్న శ్రావణ్ కుమార్‌ను పోలీసులు నిందితుడిగా చేర్చిన సంగతి తెలిసిందే. ఇప్పటికే శ్రావణ్‌కు నాంపల్లి కోర్టు నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. తాజాగా శ్రావణ్ కుమార్ రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించాడు. ఈ కేసులో తనకు ముందస్తు బెయిల్ ఇవ్వాలని హైకోర్టులో పిటిషన్ వేశారు. దీంతో విచారించిన న్యాయస్థానం తదుపరి విచారణను ఈ నెల 28కి వాయిదా వేసింది.

# బాలికల పాఠశాలలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**రంగారెడ్డి జిల్లా, నవంబర్ 19, (వెలుతురు న్యూస్):**
మంగళవారం మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను (బాలికల) ఆకస్మికంగా తనికి చేశారు. తనిఖీలో భాగంగా కలెక్టర్ నారాయణ రెడ్డి పాఠశాలలో విద్యార్థులకు తయారు చేస్తున్న మధ్యాహ్న భోజనమును పరిశీలించారు. భోజనం తయారు చేసే సిబ్బందితో మాట్లాడుతూ భోజనం తయారు విధానం, తయారు చేసిన భోజనం, కూర, చారు వంటివి ప్రత్యేకంగా రుచి చూసి వంటలను చేసిన సిబ్బందిని మెచ్చుకున్నారు. రోజు ఇదే మాదిరిగా రుచికరమైన ఆహారం విద్యార్థులకు అందించితే వారు అనారోగ్యానికి గురి కాకుండా ఉంటారన్నారు. పాఠశాలలో ఉన్న మరుగుదొడ్లను శుభ్రంగా ఉంచడానికి కనీసంగా రోజుకు రెండుసార్లు స్కావియేంజర్‌తో శుభ్రపర్చాలన్నారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ప్రధాన ఉపాధ్యాయురాలికి ఫోన్ కాల్ ద్వారా సూచించారు. పదవ తరగతిని క్లాస్ తరగతిని కలెక్టర్ తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులతోమాట్లాడుతూ విద్యార్థుల తల్లితండ్రుల జీవనోపాధి గురించి విద్యార్థులతో అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి తల్లి తండ్రి వారు కష్టపడి పాఠశాలకు మిమ్మలను పంపించడం జరుగుతుందన్నారు. మెరుగైన సౌకర్యాలు ఉన్న పాఠశాలలో మీరందరూ చదువుకోవడం చాలా సంతోషమన్నారు. ప్రతి విద్యార్థి 15 నుండి 25 సంవత్సరాల లోపు క్రమశిక్షణ, మంచి అలవాట్లు అలవర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. ప్రస్తుత సమాజంలో విద్యార్థులు ఫోన్ లకు, సోషల్ మీడియాకు బానీసలైతున్నారు. అలాంటి అలవాట్లకు దూరంగా ఉంటే ప్రత్యేకమైన అలవాట్లను అలమర్చుకోవాలని సూచించారు. మీరంత క్రమశిక్షణ, పరిశుభ్రతను, మంచి





అలవాట్లను పాటించి, మీతోటి విద్యార్థులను కూడా పాటించేలా చూడాలన్నారు. జీవితంలో ఎదగడానికి పదవ తరగతి తొలిమెట్టు అని అన్నారు. గడిచిన కాలాన్ని తిరిగి పొందలేమని, ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకొని జీవితంలో ఉన్నతస్థితికి చేరుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన వారు గొప్ప గొప్ప స్థానాల్లో ఉన్నారన్నారు. తరగతిలో ఉపాధ్యాయులు బోధించే పాఠ్యంశాలను క్షుణ్ణంగా అర్థం చేసుకొని, కసితో, క్రమశిక్షణతో చదవాలని, ఉన్నత స్థితికి మీరంత చేరుకోవాలని అన్నారు. మీ కన్న తల్లిదండ్రుల కలలను నెరవేర్చే విధంగా చదువును ఇష్టపడి చదవాలని, మన చదువుకు ఆటంకంగా మరే వస్తువులను, పరిస్థితులను అధిగమించి చదువును కొనసాగించినప్పుడే ఉన్నత స్థాయికి చేరుకుంటామన్నారు. పదవ తరగతి పరీక్షలలో మీరంత పదికి పది గ్రేడ్ పాయింట్లు సాధించాలని తెలిపారు. విద్యార్థులకు టీం వర్క్ అలవాటు చేయాలని ప్రధానోపాధ్యాయునికి సూచించారు. నేను మరొకసారి మీ పాఠశాలకు వస్తాను. నేను వచ్చినప్పుడు మీ అందరిలో నేను సూచించిన మార్పును చూడాలని తెలిపారు.

ఈ అకస్మిక తనీఖీలో ఎమ్మార్వో సైదులు, ఎంపిడిఓ శైలజా రెడ్డి, యం.ఇ.ఓ నాయక్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ ఆసుపత్రి స్థాయిలో వైద్య సేవలు అందించాలి

**- జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి**

**రంగారెడ్డి జిల్లా, నవంబర్ 19, (వెలుతురు న్యూస్):**
ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని, కార్పొరేట్ ఆసుపత్రి స్థాయిలో వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి డాక్టర్లకు సూచించారు.

మంగళవారం మహేశ్వరం మండలంలోని కమ్యూనిటీ హెల్త్ కేర్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఆకస్మికంగా తనికి చేశారు. ఈ తనిఖీలో భాగంగా ముందుగా డయాలసిస్ సెంటర్, రిజిస్ట్రేషన్ సెంటర్, ఫార్మసీ సెంటర్, అవుట్ పేషెంట్ బ్లాక్, ప్రసూతి గదులు (ఇమ్యూనేషన్ సెంటర్), ఎక్స్ రే రూం, క్యాస్వాలీటీ సెంటర్లను ప్రత్యేకంగా పర్యవేక్షించారు.

డయాలసిస్ సెంటర్‌లో ఉన్న రోగులను కలిసి వారికి ఆసుపత్రి సిబ్బంది సహకరిస్తున్నారా లేదా అనే కోణంలో పేషెంట్ ను అడిగి తెలుసుకున్నారు. డయాలసిస్ సెంటర్ ఇంచార్జ్ తో మాట్లాడుతూ రోజు వారిగా ఎంత మందికి డయాలసిస్ చేస్తున్నారు. వారంలో ఎన్ని సార్లు చేస్తున్నారు, సిబ్బంది పేషెంట్లకు సేవలందించే తరుణంలో దురుబాషలాడకుండా, విసుకోక్కుండా సేవా భావంతో మెరుగైన సేవలందించాలని ఇంచార్జ్‌కి తెలిపారు. అనంతరం రోగుల అటెండర్లతో మాట్లాడుతూ ఆరోగ్యం విషయంలో వారికి ప్రభుత్వం చేపడుతున్న డయాలసిస్ సెంటర్లో వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రతి రోగికి అన్ని విధాల సహకరించాలని, నెగిటీవ్ కోణంలో ఆలోచించకుండా సిబ్బంది ఎప్పటికప్పుడు రోగులకు ఆత్మవిశ్వాసం కల్పించాలని సూచించారు. కమ్యూనీటి హెల్త్ సెంటర్ లోని రిజిస్రేషన్ పాయింట్ వద్ద అవుట్ పేషెంట్లను వారికి వచ్చిన వ్యాధుల గురించి అడిగి, రిజిస్ట్రేషన్ సెంటర్ లో ఉన్న ఉద్యోగి ప్రతి పేషెంట్ వివరాలను ప్రిస్కిప్షన్ లో పొందుపరిచే విధంగా ఉండాలని తెలిపారు. పేషెంట్లకు అనుకూలంగా ఉండేలా ప్రిస్కిప్షన్ సైజ్ డిజైన్ మార్చి తయారు చేయాలని ఎంపిడిఓను ఆదేశించారు. అవుట్ పేషెంట్ల బ్లాక్ లో పేషెంట్లను కలిసి ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న వైద్యం గురించి అడిగి తెలుసుకున్నారు. శిక్షణలో ఉన్న డాక్టర్లతో మాట్లాడుతూ రోగికి అందించే వైద్యంలో





ఎలాంటి లోపం జరుగకుండా చూడాలని అన్నారు.

గర్బిణిల ఇమ్యూనేషన్ సెంటర్‌ను పరిశీలిస్తూ గర్భిణిలకు అందిస్తున్న వైద్యం గూర్చి అడిగి, నెలలో ప్రసూతీలు జరిగే విధానం, ఎన్ని జరుగుతున్నాయని, ప్రతి నెలలో ఎంత మంది గర్భిణిలకు వైద్యసేవలు అందిస్తున్నారని గైనకాలజిస్టు డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ఎక్స్ రే విభాగంలో రిజిస్టర్ లో నమోదు చేస్తున్న విధానంను, ఇప్పటి వరకు ఎన్ని ఎక్స్ రేలు తీయడం జరిగిందని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

సెలవులో ఉన్న ఆసుపత్రి సూపరిటెండెంట్‌తో కలెక్టర్ ఫోన్ ద్వారా మాట్లాడుతూ సిబ్బంది సెలవుల గురించి, ఆసుపత్రి పరిసరాలు శుభ్రంగా ఉంచాలని, డాక్టర్లకు, సిబ్బందికి రోస్టర్ ప్రకారం డ్యూటీలు వేయాలని, ప్రభుత్వ ఆసుపత్రిలో కార్పొరేట్ ఆసుపత్రులలో అందించే వైద్య సేవలు అందించాలని, రోగులకు కనీస అవసరాలను తీర్చే విధంగా ప్రణాళికా రూపొందించాలని ఆదేశించారు. వారంలో ఒక్క సారి ఆసుపత్రిలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి పరిసర ప్రాంతాలలో చెత్త చెదారం లేకుండా గ్రామ పంచాయతీ కార్మికులతో సమన్వయం చేసుకోని పరిసరాలను శుభ్రంగా ఉంచాలని తెలిపారు. ఆసుపత్రికి వస్తున్న ప్రజలు వాళ్లకు అందుతున్న వైద్యం విషయంలో ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని అన్నారు. ప్రజలకు సరైన సేవలు అందిస్తే, వారికి ఆరోగ్యం బాగుంటుందన్నారు. ఉద్యోగుల నుండి ఆసుప్రతిలో అందించే సేవలు మెరుగైన సేవలు నిత్యం అందిస్తే, కష్టపడి పని చేస్తే మీకు, ఆసుప్రతికి ప్రభుత్వం నుండి సహకారం అందించడానికి ముందుంటామని తెలిపారు.

ఈ ఆకస్మిక తనీఖీలో కలెక్టర్ వెంట ఎమ్మార్వో సైదులు, ఎంపిడిఓ శైలజా రెడ్డి, యం.ఇ.ఓ నాయక్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ సాగుకు కొరకు ఏఈవోలు ద్వారా దరఖాస్తులు స్వీకరించాలి

**- జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి**

**రంగారెడ్డి జిల్లా, నవంబర్ 19, (వెలుతురు న్యూస్):**
జిల్లాలో పదివేల ఎకరాలలో ఆయిల్ ఫామ్ సాగుకు రైతుల నుండి ఈనెల 30వ తేదీ వరకు ఏఈవోలు ద్వారా దరఖాస్తులు స్వీకరించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు.

మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని మినీ సమావేశం మందిరం నుండి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు ఎంఈఓలు,మెడికల్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఏఈఓ లు క్లస్టర్ కు 200 ఎకరాల లక్ష్యంగా ఆయిల్ ఫామ్ సాగుకు రైతుల నుండి దరఖాస్తుల స్వీకరించాలని అన్నారు. ఇప్పటి వరకు జిల్లాలో 1590 ఎకరాలు ఆయిల్ ఫామ్ సాగులో ఉందని, ఆయిల్ ఫామ్ పది వేల ఎకరాల్లో సాగు చేస్తే మన జిల్లాకు కంపెనీ వస్తుందని అన్నారు. ఎన్.ఆర్.జి.ఎస్ ద్వారా మొక్కలు నాటడం, మొక్కల పెంపకం కూడా చేపడుతున్నారని అన్నారు

ఈ నెల 21 గురువారం నుండి జిల్లాలోని హాస్టల్స్ పాఠశాలలు, హాస్పిటల్స్ లో ఎలాంటి పిచ్చి మొక్కలు లేకుండా పరిశుభ్రంగా ఉండే విధంగా స్పెషల్ డ్రైవ్ వారం రోజులపాటు నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మొత్తం పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా స్పెషల్ డ్రైవ్ చేపట్టి గ్రాస్ కటింగ్ మిషన్లను కొనుగోలు చేసి ఎలాంటి గడ్డి పిచ్చి మొక్కలు లేకుండా ఈ డ్రైవ్ చేపట్టాలని అన్నారు. ఆ తదుపరి జిల్లా ప్రత్యేక అధికారులు ప్రతి హాస్టల్లో హాస్పెటల్ లో, పాఠశాలలో పరిశుభ్రతల పై తనిఖీలు నిర్వహిస్తారని తెలిపారు.




జిల్లాలోని పాఠశాలలో హాస్టల్స్ లో హాస్పిటల్స్ లో ముందస్తు అనుమతి లేకుండా అధికారులు సిబ్బందికి గైర్హాజరు అయితే అలాంటి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ అధికారులను హెచ్చరించారు.

తదుపరి ఆరోగ్య శాఖపై సమీక్షిస్తూ ప్రభుత్వ ఆసుపత్రులలో డెలవరీల శాతం తక్కువగా ఉన్నందున దాన్ని అధిగమించేందుకు డాక్టర్లు సిబ్బంది కృషి చేయాలని అన్నారు. గర్భిణీలకు అవసరమైన పరీక్షలు నిర్వహించాలని, అదే విధంగా అవసరమైన మందులను అందజేయాలని తెలిపారు.

ప్రభుత్వ ఆసుపత్రులలో డెలివరీలు, చేసుకునే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని వైద్యాధికారులను ఆదేశించారు.


ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం విక్రయించిన రైతులకు సకాలంలో బిల్లులు చెల్లింపులు జరిగేలా ధాన్యం సేకరణ జరిగిన వెంటనే ఆన్లైన్లో ఓ పి ఎం ఎస్ వివరాలు నమోదు చేసే పక్కాగా పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు ధాన్యం తరలింపును వెంటనే చేపట్టాలని ఏఈవోలు తమ పరిధిలోని కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్ని సౌకర్యాలు ఉండేలా చూడాలని ఆదేశించారు. పత్తి కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బంది ఏర్పడకుండా చూడాలని అధికారులకు సూచించారు కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అడిషనల్ కలెక్టర్ ప్రతిమా సింగ్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 'సర్వే'పై జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ

**రంగారెడ్డి జిల్లా, నవంబర్ 19, (వెలుతురు న్యూస్):**
రంగారెడ్డి జిల్లాలో సామాజిక, విద్య, ఉపాది, రాజకీయం మరియు సమగ్ర కుటుంబ సర్వేను మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలోంని మన్నాన్‌పల్లి గ్రామంలో జరుగుతున్న సర్వేను జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు.





ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమగ్ర సమాచారం సేకరణ వలన అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించి వారికి ఏ అవసరం ఉంటుందో తెలుసుకోవడం జరుగుతుందని అన్నారు. ప్రతి ఒక్కరు ఈ సర్వేకు సహకరించాలని ఎలాంటి అపోహలకు తావివ్వకూడదని అన్నారు. ఈ సమగ్ర ఇంటింటి సర్వేలో ఏ ఒక్క కుటుంబాన్ని కూడా విడిచి పెట్టవద్దని అన్ని కుటుంబాల సమగ్రంగా వివరాల సేకరణ చేయాలని కలెక్టర్ ఎన్యుమరేటర్లను ఆదేశించారు. సర్వే నిర్వహిస్తున్న ఎన్యూమిరేటర్ ని సర్వే విధానం అడిగి తెలుసుకున్నారు.

సర్వే జరుగుతున్న తీరును పరిశీలించి, ఎన్యుమరేటర్‌కు తగు సూచనలు సలహాలు ఇచ్చారు.

ఈ ఆకస్మిక తనీఖీలో ఎమ్మార్వో సైదులు, ఎంపిడిఓ శైలజా రెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రంగారెడ్డి కోర్టులో ఇందిరా గాంధీ జయంతిని నిర్వహించిన కాంగ్రెస్ లీగల్ సెల్

### -పలువురు కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ కన్వీనర్లుగా నియామకం

**రంగారెడ్డి జిల్లా,నవంబర్ 19, (వెలుతురు న్యూస్):** మాజీ ప్రధాన మంత్రి స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకొని రంగారెడ్డి జిల్లా కోర్టులో ఎస్సే రైటింగ్ కాంపిటీషన్ ఫర్ అడ్వకేట్స్ పోస్టర్లు రిలీజ్ చేశారు,ఇంపార్టెన్స్ ఆఫ్ కాన్స్టిట్యూషన్ ఇన్ ప్రజెంట్ టైమ్స్ టు సేవ్ డెమోక్రసీ అను టాపిక్ పై టిపిసిసి లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ గైడెన్స్ అనుసారం ఈ టాపిక్ ఇవ్వబడినది. అదేవిధంగా ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకొని టి పి సి సి రంగారెడ్డి జిల్లా కన్వీనర్లుగా ఎడ్ల భరత్ రెడ్డి, కొమ్మూరి గాల్ రెడ్డి, ఈసారపు సైదులు, నందుటి సంతోష్ కుమార్, గొబ్బూరి రాములు మరియు జాయింట్ కన్వీనర్లుగా పాలకూరి సుధా, అందూరి శ్రీనివాసరావు, అవనగంటి నాగిరెడ్డి, సింగపంగా రాజేష్, ఉమాదేవిలను మరియు కాలారు అశోక్ లను టీపీసీసీ లీగల్ సేల్ రాష్ట్ర చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ సూచనల మేరకు, టిపిసిసి లీగల్ సెల్ రంగారెడ్డి జిల్లా చైర్మన్ బొడ్డు బిక్షపతి గౌడ్ నియమించారు,వీరంతా సోనియా గాంధీ ,రాహుల్ గాంధీ, ఏఐసీసీ ప్రెసిడెంట్ మల్లికార్జున కార్గే, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ ప్రెసిడెంట్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, టిపిసిసి లీగల్ సెల్ ప్రెసిడెంట్ పన్నం అశోక్ గౌడ్ ల నాయకత్వాన్ని




మరియు కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి పనిచేయగాల మన్నారు, మాజీ ప్రధాన మంత్రి స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకొని రంగారెడ్డి జిల్లా కోర్టులో ఎస్సే రైటింగ్ కాంపిటీషన్ ఫర్ అడ్వకేట్స్ పోస్టర్లు రిలీజ్ చేశారు,ఇంపార్టెన్స్ ఆఫ్ కాన్స్టిట్యూషన్ ఇన్ ప్రజెంట్ టైమ్స్ టు సేవ్ డెమోక్రసీ అను టాపిక్ పై టిపిసిసి లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ గైడెన్స్ అనుసారం ఈ టాపిక్ ఇవ్వబడింది,అదేవిధంగా ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా టి పి సి సి రంగారెడ్డి జిల్లా కన్వీనర్లుగా ఎడ్ల భరత్ రెడ్డి, కొమ్మూరి గాల్ రెడ్డి, ఈసారపు సైదులు, నందుటి సంతోష్ కుమార్, గొబ్బూరి రాములు మరియు జాయింట్ కన్వీనర్లుగా పాలకూరి సుధా, అందూరి శ్రీనివాసరావు, అవనగంటి నాగిరెడ్డి, సింగపంగా రాజేష్, ఉమాదేవి,కాలారు అశోక్ లను టీపీసీసీ లీగల్ సేల్ రాష్ట్ర చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ సూచనల మేరకు, టిపిసిసి లీగల్ సెల్ రంగారెడ్డి జిల్లా చైర్మన్ బొడ్డు బిక్షపతి గౌడ్ నియమించారు, కాగా వారు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు.



## కమలా నగర్‌లో పర్యటించిన కార్పొరేటర్ నవజీవన్ రెడ్డి

**వనస్థలిపురం, నవంబర్ 19, (వెలుతురు న్యూస్):** హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి మంగళ వారం మార్నింగ్ వాక్ లో భాగంగా డివిజన్ లోని కమలా నగర్ లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీ లోని సమస్యలను కాలనీవాసులని అడిగి తెలుసుకున్నారు,కాలనీ లో ఎలాంటి సమస్యలు ఉన్న వెంటనే తమకు సమాచారం అందించాలని కార్పొరేటర్ జీవన్ రెడ్డి సూచించారు ,ఈ పర్యటనలో బీజేపీ సీనియర్ నాయకులు వెంకన్న,కాలనీ ప్రధాన కార్యదర్శి సుబ్బా రావు,మరియు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.





## ఏం చేశారని విజయోత్సవ సంబరాలు..

### - ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు..

**కూకట్‌పల్లి, నవంబర్ 19, (వెలుతురు న్యూస్):** రాష్ట్రంలో ఏడాది పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏమి సాధించిందని ప్రజలకు ఇచ్చిన హామీలు ఏమి నెరవేర్చారని ప్రజా పాలన విజయోత్సవ సంబరాలు నిర్వహిస్తున్నారని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మంగళవారం శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ఆల్విన్ కాలనీ డివిజన్ లో సీనియర్ నాయకులు ఎర్రవల్లి సతీష్ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన బిఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ రాజకీయ నాయకుడిగా రాజకీయ ప్రస్థానం ఈ నియోజకవర్గం నుండి మొదలైందని కౌన్సిలర్ గా గెలుపొంది వైస్ చైర్మన్ గా ఎన్నో అభివృద్ధి పనులు చేసానని ఎమ్మెల్యే కృష్ణారావు గుర్తుచేశారు. బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం హాయంలోనే హైదరాబాద్ మహానగరం అభివృద్ధి చెందిందని దానికి నిదర్శనం హైదరాబాదులో మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మేడ్చల్ జిల్లాలో బిఆర్ఎస్ పార్టీ అన్ని నియోజకవర్గాల్లో విజయం సాధించిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా రాష్ట్రాన్ని అభివృద్ధి చేయకుండా కెసిఆర్, బిఆర్ఎస్ పార్టీని తిట్టడమే లక్ష్యంగా పనిచేస్తుదన్నారు. చరిత్రలో కేసీఆర్ ని తిట్టిన వారు ఎవరు బాగుపడలేదని రాబోయే రోజుల్లో ప్రభుత్వానికి, పార్టీకి అదేగతి పడుతుందని ఎమ్మెల్యే అన్నారు. శేర్లింగంపల్లిలో కాంగ్రెస్ పార్టీలో నాయకులు చేరారు తప్ప కార్యకర్తలందరూ బిఆర్ఎస్ పార్టీ లోనే ఉన్నారని కార్యకర్తలకు నాయకులకు ఎలాంటి ఆపద వచ్చినా తాను అండగా ఉంటామని ఎమ్మెల్యే మాధవరం హామీ ఇచ్చారు. అనంతరం

శంబిపూర్ రాజు మాట్లాడుతూ మేడ్చల్ జిల్లాలో బిఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో 100 శాతం విజయాలు సాధించిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన విజయోత్సవ సభ కాదు సంవత్సరికం జరుపుకుంటున్నారని ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు ఎద్దేవ చేశారు. ఏం సాధించారని ప్రభుత్వం ప్రజలకు ఏం చేసిందని సంవత్సర వేడుకలు జరుపుకుంటున్నారని రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ కోసం పని చేసే ప్రతి కార్యకర్తకు నాయకునికి మంచి రోజులు వస్తాయని, పార్టీ కోసం పనిచేసిన నాయకులకి ఖచ్చితం న్యాయం జరుగుతుందని ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు రోజా రంగారావు , జూపల్లి సత్యనారాయణ, కే. జగన్, మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ రంగారావు, సంతోష్ రావు, రాములు గౌడ్, కర్ణాటక రాజు, సమాద్, ఖాజా, జగదీష్, సాయి గౌడ్, మనీష్ గౌడ్, మహేష్, నాగేశ్వరరావు, మాచర్ల భద్రయ్య, ఏడుపాయల శ్రీను, శంకర్, లక్ష్మణ్, అడ్వకేట్ శ్రీనివాస్, రామస్వామి , పాండు తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్‌లోని చెట్లకొమ్మలను తొలగించిన కార్పొరేటర్ జి.మహాలక్ష్మి రామన్ గౌడ్



**హైదరాబాద్,నవంబర్ 19, (వెలుతురు న్యూస్):** గత కొంతకాలంగా హిమాయత్ నగర్ డివిజన్లో ఆర్టికల్చర్ డిపార్ట్మెంట్ మరియు ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ మెయిన్ రోడ్డు మీద సందులలో అంతట కూడా చెట్టుకొమ్మలు చేసి తొలగించ కుండా ఉన్న వాటిని తీయడానికి జిహెచ్ఎంసి వెహికల్ ని పంపించి తీయించడం జరిగింది డివిజన్ అంతటా కూడా గ్రీన్ వేస్టేజ్ చాలా ప్రాంతాల్లో పేరుకుపోయిందని దానిని సాధ్యమైనంత త్వరగా ప్రత్యేక వెహికల్ ని ఏర్పాటు చేసి తీయించాలని చెప్పడం జరిగింది, ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జి. మహాలక్ష్మి రామన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

**తుర్కయంజాల్, నవంబర్ 19, (వెలుతురు న్యూస్):** తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ భూనీళా సమేతా శ్రీ ఆది వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి కల్యాణ మహోత్సవానికి



చుట్టుపక్కల గ్రామాలు, కాలనీల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. మహిళలు కుంకుమార్చన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వామివారి బ్రహ్మోత్సవాలు ఈనెల 21వ తేదీ వరకు జరుగుతాయి. ఈ కార్యక్రమంలో ఆలయ మేనేజింగ్ ట్రస్టీలు నోముల అశోక్ కుమార్ గౌడ్, శైలజా రాణి, నోముల కృష్ణ గౌడ్, నోముల దయానంద్ గౌడ్, కొత్త కురుమ మంగమ్మ శివకుమార్, మేతరి అనురాధ దర్శన్, తదితరులు పాల్గొన్నారు.

## దేశానికి ప్రధానిగా ఎనలేని సేవలు చేసిన ఉక్కు మహిళా ఇందిరాగాంధీ

### ఇందిరాగాంధీ ఆశయ సాధనకు ప్రతిఒక్కరు కృషిచేయాలి

### - టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

**కూకట్‌పల్లి నవంబర్ 19 వెలుతురు:** ప్రజల హృదయాల్లో ఇందిరమ్మ రాజ్యంతో చెరగని ముద్ర వేసిన ఇందిరాగాంధీ ఆశయ సాధనకు ప్రతిఒక్కరు కృషిచేయాలని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం పేర్కొన్నారు. మాజీ ప్రధానమంత్రి, భారతరత్న ఇందిరాగాంధీ 107వ జయంతి సందర్భంగా మంగళవారం నెక్లెస్ రోడ్ లోని ఇందిరాగాంధీ విగ్రహానికి, గాంధీ భవన్ లో ఇందిరాగాంధీ చిత్ర పటానికి టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు టి. కుమార్ రావు, డా. సత్యం శ్రీరంగం, రఘువీరా రెడ్డి, చరణ్ కౌశిక్ యాదవ్, లింగం యాదవ్, శ్రీకాంత్ యాదవ్ అధికార ప్రతినిధులు, ప్రధాన కార్యదర్శులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ భారతదేశంలో మొట్టమొదటి మహిళా ప్రధాన మంత్రి, 1966 నుండి 1977 వరకు వరుసగా 3 పర్యాయాలు, తిరిగి మరల.1980 లో ప్రధాన మంత్రిగా పనిచేసి ఐరన్ లేడీ అఫ్ ఇండియాగా పిలువబడిన ప్రజా నాయకురాలు ఇందిరా గాంధీ అని అన్నారు. " గరీబీ హటావో " నినాదంతో నలభై మూడు రోజులపాటు



దేశమంతటా పర్యటిస్తూ 300సభలు, 36వేల మైళ్లు పర్యటన చేసి ప్రజల దృష్టిలో గొప్ప నాయకురాలుగా పేరు సంపాదించ ుకుందన్నారు.

పాకిస్తాన్‌తో యుద్ధ సమయంలోను, అణు పరీక్షల సమయంలోను, బ్యాంకుల జాతీయకరణ, రాజభరణాల రద్దుతో పాటు పలు సంస్కరణల అమలులో ఇందిరాగాంధీ ప్రదర్శించిన ధైర్యసాహసాలు అనన్య సామాన్యమైనవని అన్నారు. భారత దేశంలో పంచవర్ష ప్రణాళికలతో దేశాన్ని అభివృద్ధి చేయాలని తమ తండ్రి ఆంకాక్ష మేరకు పేదరిక నిర్మూలన కోసం 20 సూత్రాల పథకాన్ని ప్రవేశపెట్టి ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దారని అన్నారు. అనేక పథకాల ద్వారా ప్రజా సంక్షేమం కోసం ప్రణాళికలు రూపొందించుకుని దేశ ప్రజల కోసం స్వపరిపాలన అందించిన గొప్ప నేత అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



**తూర్కయంజాల్ వెలుతురు నవంబర్ 19:**

**మంగళవారం రోజున కార్తీక పౌర్ణమి మూడవ మంగళవారం సందర్భంగా శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో ఓంకారేశ్వర స్వామికి పంచామృతాలతో అభిషేకం చేసి పూలతో అలంకరణ చేయబడినది ఈ యొక్క కార్యక్రమానికి భక్తులు చాలామంది వచ్చి ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలు తీసుకొని స్వామివారి కృపకు పాత్రులైనారు.**



# పేదరిక నిర్మూలన కోసం ఇందిరాగాంధీ కృషి..

### కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ, బండి రమేష్

**కూకట్‌పల్లి,నవంబర్ 19 వెలుతురు:** పేదల సంక్షేమం కోసం మాజీ ప్రధాని ఇందిరాగాంధీ ఎన్నో అభివృద్ధి పథకాలు తీసుకొచ్చి పేదరిక నిర్మూలన కోసం ఎనలేని కృషి చేశారని కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ అన్నారు. మంగళవారం దివంగత ప్రధాని ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గంలోని కే.పి.హెచ్.బి. కాలనీ లోని మలేషియన్ టౌన్షిప్ చౌరస్తాలో గల రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద నియోజకవర్గ మాజీ కాంగ్రెస్ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్వే సత్యనారాయణ మాట్లాడుతూ భారతరత్న ఇందిరాగాంధీ భారత రాజకీయాల్లో చెరగని ముద్ర వేసింది అన్నారు. దేశంలో మరే ప్రధాని చేపట్టని విధంగా ఇందిరాగాంధీ బ్యాంకుల జాతీయ కరణ, ఆభరణాల రద్దు ఇలాంటి పథకాలతో పాటు గరీబి హటావో పేరుతో నిరుపేదలకు ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకువచ్చారని గుర్తు చేశారు. ఇందిరాగాంధీ నేటి తరం నాయకులు ఆదర్శంగా తీసుకోవాలని ఆయన సూచించారు. ఆదర్శంగా పరిపాలించిన తీరుతో పాటు దేశం




కోసం ప్రాణ త్యాగం చేసిన ఘనత ఇందిరా గాంధీకే దక్కు తుందన్నారు. అనంతరం ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా మహిళ నాయకురాళ్లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కెపిహెచ్బి డివిజన్ అధ్యక్షుడు తమ్మినేని ప్రవీణ్ కుమార్, ఏఎంసీ మెంబర్ ఫణీంద్ర కుమార్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సంజీవరావు, మేకలు మైకల్, లక్ష్మీనారాయణ, పొడుగు అప్పారావు, రంగస్వామి, డివిజన్ అధ్యక్షురాలు పొన్నం రజిత, కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు రేష్మ, గిరి నాయుడు, శ్రీధర్ చారి, రాజు ముదిరాజ్, రామ కృష్ణారెడ్డి, బాబురావు, నితీష్ గౌడ్, మహిళా నాయకురాలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు వివిధ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దేశ ఐక్యత, సమగ్రత కోసం ఇందిరాగాంధీ చేసిన కృషి మరువలేనిది

### - కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్...

**కూకట్‌పల్లి నవంబర్ 19 వెలుతురు:** దేశ ఐక్యత, సమగ్రత కోసం ఇందిరాగాంధీ చేసిన కృషి మరువలేనిదని ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అన్నారు. దివంగత భారత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా మంగళవారం ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ లోగల ఇందిరా గాంధీ విగ్రహానికి ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.



ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రపంచ స్థాయిలో ధీటుగా భారతదేశాన్ని నిలబెట్టడంలో ఇందిరాగాంధీ కీలక పాత్ర పోషించారని అన్నారు. కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, సమ్మారెడ్డి, జిల్లా గణేష్, అనిల్ రెడ్డి, శివరాజ్ గౌడ్, బోయాకిషన్, జి.రవి, మరేళ్ల శ్రీనివాస్, బి.వెంకటేష్, నరసింగరావు, గుడ్ల శ్రీనివాస్, యాదగిరి, సంగమేష్, అగ్రవాసు, మహేష్, వాలి నాగేశ్వరరావు, భిక్షపతి, రవీందర్, ఎం.శ్రీనివాస్, శ్రీదేవి, ఇంతియాజ్, నాగార్జున, ప్రసాద్, శివ, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



## 22న జరిగే మహిళా సమాఖ్య జిల్లా మహాసభను జయప్రదం చేయాలి

**- సిపిఐ జిల్లా కార్యదర్శి సయ్యద్ జలాల్.**

**సదాశివపేట, నవంబర్ 19,వెలుతురు**
ఈనెల 22న సదాశివపేటలో జరిగే మహిళా సమాఖ్య జిల్లా మహాసభను ఎక్కువ సంకలో మహిళలు హాజరై సభను జయప్రదం చేయాలనీ సిపిఐ జిల్లా కార్యదర్శి సయ్యద్ జలాల్ పిలుపునిచ్చారు మంగళవారం రోజున మహిళా సమాఖ్య ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమాసానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై పై విధంగా పిలుపునిచ్చారు

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు రాజకీయంగా ఆర్థికంగా ఎదగాలన్నారు వారికి ప్రభుత్వ ఉద్యోగాలలో 33% రిజర్వేషన్ రిజర్వేషన్లు అమలుపై కేంద్రంతో పోడాలన్నారు చట్టసభల్లో 50 శాతం మహిళలు రిజర్వేషన్లు అమల ఏవిధంగా పోరాడు సాధించుకోవాలన్నారు ఇంకా ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి ఆర్ లక్ష్మి సిపిఐ పట్టణ కార్యదర్శి వినోద. బుజ్జమ్మ యాదమ్మ .కళావతి. శంకరప్పా. ముంగి రమేష్ తదితరులు పాల్గొన్నారు

## నూతనకల్ మండల కేంద్రములో ఇందిరాగాంధీ జయంతి వేడుకలు

**నూతనకల్,నవంబర్ 19,(వెలుతురు న్యూస్):**
నూతనకల్ మండల కేంద్రము లో ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా పోటో కి పూల వేసి నివాళి అర్పించిన నూతనకల్ మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు నాగం సుధాకర్



రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల గుడిసెలను ఇళ్లుగా చేసి.. పెద్దల బ్యాంకులను పేదలపరం చేసి,దేశ ఆర్థిక, రక్షణ వ్యవస్థలను బలోపేతం చేసి.. హరిత విప్లవం, పేదరిక నిర్మూలనకై కృషి చేసిన భారతదేశ తొలి మహిళ ప్రధాని, భారతరత్న, స్వర్గీయ "శ్రీమతి ఇందిరా గాంధీ" అని అన్నారు.ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి కళ్ళెం కృష్ణా రెడ్డి గ్రామ శాఖ అద్యక్షులు బొడ్డుపల్లి అంజయ్య కాంగ్రెస్ నాయకులు సంజీవరెడ్డి, చురకంటి చంద్రారెడ్డి, కేశవచారి, శ్రీకాంత్, సిద్దార్థ్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## పాలమూరు యూనివర్సిటీ అభివృద్ధికి కృషి చేస్తాము: ఎండిఎఫ్

**-మర్యాద పూర్వకంగా వైస్ ఛాన్సలర్‌ను కలిసిన ఎండిఎఫ్ నేతలు**

**హైదరాబాద్ బ్యూరో, నవంబర్ 19,(వెలుతురు న్యూస్):**
పాలమూరు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జిఎన్ శ్రీనివాస్ ను మంగళ వారం నాడు మర్యాదపూర్వకంగా కలిసిన మహబూబ్ నగర్ దేవలప్మెంట్ ఫోరం చైర్మన్



మున్నూరు రవి , పటేల్ వెంకటేష్ , జైనోజు రమేష్, చంద్రకాంత్ గుప్త, పల్లె మహేష్ యాదవ్ , బత్తిని రాము యూనివర్సిటీ అభివృద్ది మరియు విద్యార్థులకు అందించాల్సిన మౌలిక వసతుల కొరకు మహబూబ్ నగర్ డెవలప్మెంట్ ఫోరం తమ వంతు కృషి చేస్తుందని ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ కు తెలిపారు,

## మేకల మల్లయ్య మృతికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

**రామన్నపేట, నవంబర్ 19,(వెలుతురు న్యూస్):**
రామన్నపేట మండలం దుబ్బాక గ్రామ మాజీ ఎంపీటీసీ మేకల భద్రమ్మ గారి భర్త మేకల మల్లయ్య అనారోగ్యంతో, మరణించగా మృతదేహానికి మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి



లింగయ్య పూలమాలలు వేసి, శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యంగా ఉండాలని, తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం. మాజీ ఎంపీపీ నీల దయాకర్ .మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్. మాజీ ఎంపీటీసీలు సాల్వేర్ అశోక్. దోమల సతీష్, పున్న వెంకటేశం, ఎండి అమీర్, నాయకులు బదూల రమేష్, ఎస్కే చాందు, మిర్యాల మల్లేశం, గ్రామ శాఖ అధ్యక్షుడు గుండాల రాంబాబు, ఎడ్ల రామచంద్రారెడ్డి, క్యాస వీరస్వామి, బైరోజు పురుషోత్తం, నీల చెన్నకేశవులు, కన్నెబోయిన వెంకన్న, ఆనగల్లు యాదయ్య, గుండాల శంకర్, గట్టు భిక్షం, కళ్లెం స్వామి, కర్రి శీను, తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఆర్టీసీలో పనిభారాలు తగ్గించాలి,వేధింపులు ఆపాలి : సిఐటీయూ

**సూర్యాపేట, నవంబర్ 19,(వెలుతురు న్యూస్):**
ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కారం చేసుకునేందుకు కార్మిక యూనియన్ కార్యకలాపాలాలకు అనుమతించాలని, కిలోమీటర్లు పెంపు, వేధింపులు ఆపేందుకు రాష్ట్ర ప్రభుత్వం, యాజామాన్యం చర్యలు తీసుకోవాలని సిఐటియు సూర్యాపేట జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు యం. రాంబాబు, నెమ్మాది వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు.మంగళవారం నాడు సిఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు స్థానిక డిపో గేటు ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల సమయము లో తాము ఎన్నికల్లో గెలిస్తే ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కారం చేస్తానని కాంగ్రెస్ ఎన్నికల మ్యానిపేస్టో పొందుపరచిందని, ఏడాది పూర్తి అవుతున్నా సమస్యలు పరిష్కారం చేయలేదని, కొత్త సమస్యలు రోజురోజుకు ఉత్పన్నం అవుతున్నాయని అన్నారు.గత టీఆర్ యస్ ప్రభుత్వం అమలు చేసిన విధానాలనే కాంగ్రెస్ పార్టీ కూడా వాటినే కొనసాగిస్తున్నట్లుగా కార్మికులు అభిప్రాయ పడుతున్నట్లు అన్నారు. సర్వీస్ కండిషన్స్ ఘోరంగా దెబ్బతిన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.చట్ట విరుద్ధంగా రన్నింగ్ టైమ్ తగ్గించటం , రెస్టు టైమ్ పెంచటం వలన కార్మికులకు పని గంటల నియంత్రణ లేకపోవటం వలన కార్మికులు శారీరక, మానసిక అందోళనలకు చెంది అనారోగ్యా లకు గురైతున్నారని అన్నారు.ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారం, కార్మికులు ఐక్యం అయి పోరాటం చేయ వలసిన అవసరం అనివార్యంగా ఏర్పడిదన్నారు. శ్రామిక మహిళా



జిల్లా కన్వీనర్ చెరుకు యాకలక్ష్మి మాట్లాడుతూ మహిళా కండక్టర్ లకు డ్యూటీ చార్ట్ లో సింగిల్ క్రూ వేయటం వలన ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కుటుంబ బాగోగులు, ఇంటి పనులు వలన నేటికీ మహిళలు సమాజం లో స్వేచ్ఛ గా మెలగలేని పరిస్థితులు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళా కార్మికుల, ఉద్యోగుల యెడల వివక్షత కొనసాగుతున్నదని దాని వ్యతిరేకంగా కార్మిక వర్గం ఐక్యం కావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు చెరుకు ఏకలక్ష్మి, ఎస్ డబ్ల్యూ ఎఫ్ రీజియన్ కార్యదర్శి బత్తుల సుధాకర్, డిపో అధ్యక్షులు గుండు రమేష్, నాయకులు శ్రీనివాస్, వీరా స్వామి, ప్రసాద్, మల్లయ్య, నాగార్జున,రసూల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆటలతో మానసిక ఉల్లాసం - జిల్లా కలెక్టర్, ఎస్పీ

**సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయం వద్ద టెన్నిస్ కోర్ట్ ప్రారంభించిన జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్**

**సూర్యాపేట, నవంబర్ 19,(వెలుతురు న్యూస్):**
సూర్యాపేట జిల్లా పోలీసు కార్యాలయం ప్రాంగణం వద్ద ఏర్పాటుచేసిన టెన్నిస్ కోర్టు ప్రారంభానికి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఐఏఎస్ హాజరై జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ ఐపీఎస్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలక్టర్ మాట్లాడుతూ ప్రతిరోజు ఆటలు ఆడటం వల్ల ఆరోగ్యం బాగుంటుంది, మానసిక ఉల్లాసం కలుగుతుందని కలక్టర్ అన్నారు. ఎస్పి మాట్లాడుతూ నిత్యం విధుల నిర్వహణలో వత్తిడి అధిగమించడానికి సమయం దొరికితే ఆటలపై దృష్టి పెట్టాలని కోరారు, టెన్నిస్ కోర్ట్ ను సద్వినియోగం చేసుకోవాలని తెలిపినారు. క్రీడా కోర్ట్ తయారు చేయడంలో బాగా పని చేసిన, సమన్వయం చేసిన పోలీసు సిబ్బందికి కలక్టర్, ఎస్పి ల చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందించి అభినందించారు.

ఈ కార్యక్రమంలో అడ్మిన్ అదనపు ఎస్పి నాగేశ్వరరావు, ఏఆర్ అధనపు ఎస్పి జనార్ధన్ రెడ్డి, సూర్యాపేట సబ్ డివిజన్ డిఎస్పి రవి, ఏఆర్ డిఎస్పి నరసింహ చారి, సిఐ సురేందర్ రెడ్డి, ఆర్ ఐ నారాయణ రాజు, ఆర్ఎస్ఐ లు,ఎస్సై లు ఉన్నారు.




# పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్‌లను విడుదల చేయాలి

**విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి.**

**పి.డి.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షుడు పి.మహేష్**

**సూర్యాపేట,నవంబర్ 19,(వెలుతురు న్యూస్):**
ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం. (పి.డి.ఎస్.యు) ఆధ్వర్యంలో చంద్ర పుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రంలో మీటింగ్ నిర్వహించడం జరిగింది.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన పి.డి.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షుడు పి.మహేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం పది నెలలు గడుస్తున్నా నేటికీ విద్యారంగ సమస్యల మీద దృష్టి పెట్టకపోవడం, విద్యాశాఖ కు ప్రత్యేక మంత్రిని కేటాయించడం లేదని తద్వారా గత కొద్ది సంవత్సరాల నుంచి విద్యా రంగంలోని సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉందని పేర్కొన్నాడు. ఐదు సంవత్సరాల నుంచి పేద విద్యార్థులకు న్యాయబద్ధంగా రావలసిన ఫీజు రియంబర్స్మెంట్,స్కాలర్షిప్ లను విడుదల చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం తీవ్రమైన జాప్యం చేస్తుందన్నారు. దీనితో పేద విద్యార్థులు ఉన్నత చదువులకు దూరమయ్యే పరిస్థితి ఉందన్నారు. రియంబర్స్మెంట్ రాకపోవడంతో ప్రైవేట్ యాజమాన్యాలు




విద్యార్థులను బలవంతంగా ఫీజులు కట్టెల ఒత్తిడి చేస్తూ వేధింపులకు గురి చేస్తున్నాయన్నారు. రియంబర్స్మెంట్ సకాలంలో విడుదల కాకపోవడంతో స్కాలర్షిప్స్ రియంబర్స్మెంట్ మీద ఆధారపడి నడుస్తున్న చిన్న తరహా ప్రైవేటు డిగ్రీ కాలేజీలు మూతకు గురవుతున్నాయన్నారు. కొన్ని బడా డిగ్రీ కళాశాలలు నాన్ దోస్తు కాలేజీలుగా అవతరించి విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్నాయన్నారు.ఇప్పటికే ఇంటర్మీడియట్ విద్యా విధానం అంతా కార్పొరేట్ల కబంధహస్తాల్లోకి పోయిందని దీంతో డిగ్రీ విద్య కూడా కార్పొరేట్ల వశమయ్యే ప్రమాదం ఉందన్నారు. ఇదే జరిగితే పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు తీవ్రమైన నష్టం వాటిల్లుతుందన్నారు. ఒకపక్క ఏడాది పాలనకు ముందే ఉత్సవాలకు కోట్లాది రూపాయలను వెచ్చిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు మాత్రం మొండి చేయి చూపిస్తుందన్నారు. వెంటనే రియంబర్స్మెంట్,స్కాలర్షిప్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో సంక్షేమ గురుకుల హాస్టల్ లో సమస్యలు పరిష్కరించే నాథుడే కరువయ్యారన్నాడు. హాస్టల్ విద్యార్థులకు మెస్ ,కాస్మోటిక్ చార్జీలను పెంచామని అంటున్న అవి కూడా సరిపోవని వాటిని డబుల్ చేయాల్సిన అవసరం ఉందని అన్నాడు. హైదరాబాద్ నగరంలో ప్రభుత్వ విద్యాసంస్థలు కళాశాలలు, యూనివర్సిటీలు నిధుల లేమితో కొట్టుమిట్టాడుతున్నాయన్నారు. ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడిని కట్టడి చేయాలన్నారు. నగరంలో ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులందరికీ ఉచితంగా బస్సు పాసులను, మెట్రోపాస్ లను ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.విద్యార్థులు చదువులతో పాటు సామాజిక స్పృహను కలిగి ఉండి ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షులు పుల్లూరి సింహాద్రి, పి.డి.ఎస్.యు నాయకులు కె. శ్రీనివాస్, డివిజన్ కార్యదర్శి పిడమర్తి భరత్, మహేష్,పవన్, జీవన్ గణేష్, నవీన్,రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# స్టేషన్ బెయిల్‌తో బాధితులకు అన్యాయం

**నల్లగొండ, నవంబర్ 19,(వెలుతురు న్యూస్):**
ఎస్సీ ఎస్టీలపై ఎస్సీ ఎస్టీలపై దాడులు చేసిన నిందితులకు పోలీస్ స్టేషన్ బెయిల్ మంజూరు చేయడం వల్ల బాధితులకు అన్యాయం జరుగుతుందని తెలంగాణ రాష్ట్ర ఎస్సి ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, కమిషన్ సభ్యులు శ్రీమతి కుస్రాం నీలాదేవి, శ్రీరామ్ బాబు నాయక్, కొనకంటి లక్ష్మీనారాయణ, జిల్లా శంకర్ జాతీయ ఎస్సీ కమిషన్ చైర్మన్ కిషోర్ మాక్వానా, జాతీయ ఎస్టి కమిషన్ మంగళవారం తిరుపతి సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కఠినమైన చట్టాలు, పటిష్టమైన నిఘా ఉన్నప్పటికీ అణగారిన వర్గాలపై ఇప్పటికీ కూడా ఆగడంలేదున్నారు. ఈ నేపథ్యంలో వ్యవస్థను మరింత కనపడుతుంది, వ్యవస్థను మరింత బలపరచడానికి, సమర్థవంతంగా అమలు చేయడం మార్గదర్శకాలు అవసరమన్నారు. కేసులు నమోదైనప్పటికీ వారి స్టేషన్ బెయిల్ అవుతుండడంతో తలోభాలకు గురిచేయడం, హింసకు పాల్పడమంటి చర్యలకు తిరుగుతున్నారని తెలిపారు. ఈ కారణంగా బాధితులు కేసులనూ ఉపసంహరించుకుని న్యాయాన్ని కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.దీఃతో ఎస్సీ ఎస్టీలపై దాడులను కేసుల్లో నిందితులకు తక్షణమే స్టేషన్ బెయిల్ మంజూరు చేయడంతో సమాజంలో తప్పుడు సందేశాన్ని వ్యాపింపజేస్తుందన్నారు.

ఇలాంటి పరిస్థితులతో బాధితులలో నమ్మకం కోల్పోయే పరిస్థితి కల్పిస్తున్నారు. అందుకే నిందితులను తక్షణము అరెస్ట్ చేసి కనీసం కొంత కాలమైన కస్టడిలో ఉంచడడం ద్వారా దాడులను నిరోధించడానికి, బాధితుల రక్షణకు సహకరించి నట్లుగా ఉంటుందన్నారు. అందువల్ల ఎస్సీ ఎస్టీ పై దాడుల కేసుల్లో నిందితులకు స్టేషన్ బెయిల్ మంజూరు చేయకుండా ప్రత్యేక మార్గదర్శకాలు జారీచేయాలని, బాధితులకు న్యాయం అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.



# ఐదేళ్ళలో కోటిమందిని కోటీశ్వరులుగా చేయడమే ప్రభుత్వ లక్ష్యం : డాక్టర్ రామ్మూర్తియాదవ్

**-కాంగ్రెస్ విజయోత్సవ సభకు వరంగల్ తరలిన కాంగ్రెస్ నాయకులు**

**సూర్యాపేట నవంబర్ 19,(వెలుతురు న్యూస్):**
ఐదేళ్లలో కోటి మందిని కోటీశ్వరులుగా చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కాంగ్రెస్ నాయకులు, ఉంద్రగొండ లక్ష్మి నర్సింహ్మాస్వామి దేవస్థాన చైర్మన్ డాక్టర్ రామ్మూర్తియాదవ్ అన్నారు. ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి చేసుకున్నందున వరంగల్లో మంగళవారం నిర్వహించిన ఇందిర మహిళా శక్తి సభకు సూర్యాపేట నుంచి 2000ల మంది కార్యకర్తలు తరలివెళుతున్న సందర్భంగా వాహనాలకు జెండా ఊపి ప్రారంభించి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన మొదటి రోజునే మహిళలకు ఉచిత బస్సును ఏర్పాటు చేసి 105కోట్ల మంది ఉచిత ప్రయాణం చేయగా 7,290బస్సులు ఏర్పాటు చేశామన్నారు. ఉచిత సిలిండర్లను 43మంది లక్షల మంది ఉపయోగించుకోగా



3,500ల కోట్లు కేటాయించామన్నారు. గ్రూప్ 1, గ్రూప్ 3 పరీక్షలను ఎలాంటి పేపర్ లీకేజీలు లేకుండా ప్రశాంతంగా నిర్వహించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు. విదేశాల నుంచి 35వేల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నూతన కంపెనీలను ఏర్పాటు చేస్తున్నారని అన్నారు. కాళేశ్వరం చుక్క నీరు వాడకుండా ఈ ఏడాది వరి సాగు అధికంగా చేశారని అన్నారు. పదేళ్ళలో బీఆర్ఎస్ ప్రభుత్వం 7 లక్షల కోట్ల అప్పులు చేస్తే 72వేల కోట్ల అప్పును కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటి వరకు తీర్చిందన్నారు. దేశంలో కాంగ్రెస్లో రాహుల్, ప్రియాంక గాంధీ తరువాతి స్థానం రేవంత్రెడ్డికే దక్కుతుందన్నారు. చరిత్రలో ఎవరూ చేయలేని కుల గణనను తెలంగాణ సీఎం రేవంత్రెడ్డి చేస్తున్నారని ఇది పూర్తయితే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు వెలుగు వెంకన్న, షఫీ ఉల్లా, సీనియర్ నాయకులు ముదిరెడ్డి రమణారెడ్డి, గట్టు శ్రీనివాస్, నిమ్మల వెంకన్న, పిల్లల రమేష్ నాయుడు, వల్గాస్ దేవేందర్, పిల్లల రమేషానాయుడు, తండు శ్రీనివాస్ గౌడ్, బైరబోయిన శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



## మరణించిన హెడ్‌కానిస్టేబుల్ కుటుంబ సభ్యులకు భద్రత ఎక్స్‌గ్రేషియా చెక్ అందజేత

**పోలీస్ కుటుంబాలకు అండగా నిలుస్తాం: పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్**

**గోదావరిఖని, నవంబర్ 19 (వెలుతురు):**
రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తూ కె. లక్ష్మి నారాయణ హెచ్ సీ 1583 అనారోగ్యంతో మరణించగా ఆయన భార్య శంకరమ్మ కి భద్రత ఎక్స్గ్రేషియా 8,00,000/- రూపాయల చెక్ ను రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్, తన కార్యాలయం లో వారికి అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా మరణించి హెడ్ కానిస్టేబుల్ కుటుంబ ప్రస్తుత స్థితిగతులను సీపీ అడిగి తెలుసుకోవడంతో పాటు, వారి కుటుంబానికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ప్రభుత్వపరంగా అందాల్సిన ఇతర బెనిఫిట్లను తక్షణమే అందజేసేవిదంగా చూస్తామని తెలియజేశారు. పోలీస్ సిబ్బంది కుటుంబాల సంక్షేమం పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబర్చడం తో పాటు వారి కుటుంబాలకి అండగా ఉంటామని సీపీ అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి.రాజు, సూపరిండెంట్ సంధ్య, జూనియర్ అసిస్టెంట్ నజియా ఇరమ్ పాల్గొన్నారు.

## 1503 రైతులకు బోనస్ కింద 5 కోట్ల 91 లక్షల పైగా బోనస్ చెల్లింపు

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**ప్రతి క్వింటాల్ సన్నరకం ధాన్యానికి 500 రూపాయల బోనస్**

**సన్నరకం ధాన్యం కొనుగోళ్లపై ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్**


**పెద్దపల్లి,నవంబర్ 19 (వెలుతురు):**



పెద్దపల్లి జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా మొత్తం 1503 మంది రైతుల నుండి లక్ష 18 వేల 260 క్వింటాళ్ల సన్న రకం ధాన్యం కొనుగోలు చేసి 5 కోట్ల 91 లక్షల 30 వేల 600 రూపాయల బోనస్ చెల్లించామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళవారం ఒక ప్రకటనలో అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు సన్న రకం దాన్యం ప్రత్యేకంగా కొనుగోలు చేస్తున్నామని, ప్రతి క్వింటాల్ సన్న రకం ధాన్యానికి 500 రూపాయల బోనస్ చెల్లిస్తున్నామని, నవంబర్ 14 నుంచి నవంబర్ 18 వరకు మొత్తం 1503 రైతుల నుంచి లక్ష 18 వేల 260 క్వింటాళ్ల సన్న రకం ధాన్యం కొనుగోలు చేసి 5 కోట్ల 91 లక్షల 30 వేల 600 రూపాయల బోనస్ చెల్లించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## 71వ అఖిల భారత సహకార వారోత్సవాల్లో పాల్గొన్న కోదండరాం

**హైదరాబాద్ బ్యూరో, నవంబర్ 19 (వెలుతురు):**
మంచిర్యాల జిల్లా భీమారం మండలం ఖాజీపల్లి గ్రామంలో 71వ అఖిల భారత సహకార వారోత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర శాసనమండలి సభ్యుడు ప్రొఫెసర్ కోదండరాం హాజరయ్యారు.ఈ సందర్భంగా కోదండరాం మాట్లాడుతూ, సహకార సంఘాల ప్రాధాన్యతను వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఐక్యంగా సహకార సంఘాలలో భాగస్వామ్యం అవ్వడం ద్వారా ఆర్థికంగా మెరుగుపడే అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. సహకార వ్యవస్థ,గ్రామీణ అభివృద్ధికి మరియు ప్రజల ఆర్థిక స్వావలంబనకు కీలకమని కోదండరాం చెప్పారు. "సహకార సంస్థల ద్వారా సామూహికంగా పని



చేస్తే, సామాజిక శక్తిని పెంచుకోవచ్చు మరియు గ్రామాల అభివృద్ధికి మరింత ఊతమివ్వవచ్చు" అని కోదండరాం తెలిపారు,గ్రామీణ ప్రాంతాల్లో విద్య, ఆరోగ్యం, వ్యవసాయం వంటి రంగాల్లో ప్రధాన పాత్ర పోషించగలదని, అందులో ప్రతి ఒక్కరూ చురుకుగా పాల్గొనాలని కోదండరాం ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గొర్రెల, మేకల పెంపకం వృత్తిదారుల సంఘం సభ్యులు కోదండరాంను ఆత్మీయంగా సన్మానించారు. వారోత్సవాల్లో గ్రామస్థులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, సహకార సంఘాల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నిరుద్యోగులకు కంప్యూటర్, డిటీపి, ఉచిత శిక్షణ

**గోదావరిఖని, నవంబర్ 19 (వెలుతురు):**



రామగుండం ఏరియా-1 ఆధ్వర్యంలో సామాజిక భాధ్యత స్వయం ఉపాధి కల్పనలో భాగంగా నిరుద్యోగ యువతులకు మహిళలకు జీవనోపాధికల్పించుటకుఎం ఎస్ ఎం ఈ, మైక్రోస్మాల్అండ్ మీడియంఎంటర్ ప్రైజెస్ఆధ్వర్యంలో ఉచితముగా కంప్యూటర్, డిటిపి కోర్సునిర్వహించబడును. ఆర్ జీ,వన్, జిఎం,లలిలత్ కుమార్,తెలిపారు. ఇట్టి కోర్సు నేర్చుకొనుటకు సింగరేణి ఉద్యోగుల పిల్లలు,వారి కుటుంబ సభ్యులు,సింగరేణి ప్రభావిత పరిసర ప్రాంత నిరుద్యోగ మహిళ యువతుల నుండి దరఖాస్తులు కోరడమై నది. అర్హత గల అభ్యర్థులు ఆధార్ కార్డు,క్యాస్ట్ సర్టిఫికెట్,పదవ తరగతిపాస్,సర్టిఫికెట్ పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు మూడు తీసుకొని తేదీ.25.11.2024 సోమవారం లోపు స్తానిక జి.వి.టి.సి వొకేషనల్ సెంటర్, నందుఅందజేయగలరు.

## నవంబర్ 23న జాబ్ మేళా నిర్వహణ

**- జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు**

**పెద్దపల్లి,నవంబర్ 19 (వెలుతురు):** జిల్లాలోని నిరుద్యోగ యువకులకు పెద్దపల్లి చొప్పదండి లోని కృషి విజ్ఞాన్ ఫర్టిలైజర్స్ లో ఉద్యోగాలు కల్పించుటకు ఈనెల 23న శనివారం రోజున సమీకృత జిల్లా కలెక్టరేట్లో రూమ్ నెంబర్ 225 నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి వై. తిరుపతి రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కృషి విజ్ఞాన్ ఫర్టిలైజర్స్ సంస్థలో 40 సేల్స్ ఎగ్జిక్యూటివ్, 4 ఫీల్డ్ డెవలప్మెంట్ అధికారులు, 2 హెచ్ ఆర్ పోస్టులు ఖాళీలు ఉన్నాయని, సేల్స్ ఎగ్జిక్యూటివ్ పోస్టులకు ఇంటర్, ఫీల్డ్ డెవలప్మెంట్ అధికారులకు బిఎస్సి అగ్రికల్చర్, హెచ్ఆర్ పోస్టుకు ఎంబీఏ తరగతి ఉత్తీర్ణత సాధించిన వారు అర్హులని, వీరి వయస్సు పురుషులకు 50 సంవత్సరాలు, మహిళలకు 40 సంవత్సరాలలోపు ఉండాలని తెలిపారు. ఆసక్తి ఉన్నవారు నవంబర్ 23న ఉదయం 11 గంటల సర్టిఫికేట్స్ జిరాక్స్ లతో సమీ కృత జిల్లా కలెక్టరేట్‌కు వచ్చి తమ పేరు నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 9908674056, 8985336947, 8121262441 నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు ఆ ప్రకటనలో తెలిపారు.

# కాంగ్రెస్ సర్కార్ ఏడాది పాలనలో ఉద్ధరించిందేమీలేదు...

**అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన ఘనత కాంగ్రెస్‌దే**

**ప్రజలకు అండగా ఉంటాం.. ప్రభుత్వ తీరును ఎండగట్టడానికి ఉద్యమిస్తాం**

**బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**

**కరీంనగర్, నవంబర్ 19 (వెలుతురు):**
కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలనలో ఉద్ధరించిందేమీ లేదని, ఏదో ఘనకార్యం చేసినట్టు, రాష్ట్రాన్ని ఉద్ధరిస్తున్నట్లు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉద్దెర ముచ్చట్లు చెప్పుకోవడానికి సిగ్గుండాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి విమర్శించారు. మంగళవారం రోజున కరీంనగర్‌లోని బిజెపి జిల్లా శాఖ కార్యాలయంలో పార్టీ ముఖ్య నేతల సమావేశం జరిగింది. ఇట్టి సమావేశానికి అధ్యక్షత వహించిన ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు ఎండగట్టడానికి, ప్రజలకు అండగా నిలవడానికి బిజెపి శ్రేణులందరూ సమాయత్తం కావాలన్నారు. ఆరు గ్యారంటీలు, 420 హామీలు , డిక్లరేషన్లు ఏమయ్యాయని ఆయన ఈ సందర్భంగా ప్రశ్నించారు. వంద రోజుల్లో ఆరు గ్యారంటీలని ఏ ఒక్క గ్యారెంటీని కూడా పూర్తి



స్థాయిలో సక్రమంగా అమలు చేయలేని చేతకాని దద్దమ్మ ప్రభుత్వం కాంగ్రెస్ అని ఘాటుగా వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ఏడాది పాలన తో ఏ ప్రజానీకానికి మేలు జరగలేదని, అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన ఘనత కాంగ్రెస్కే దక్కుతుందన్నారు. అధికారం కోసం అడ్డగోలుగా ఇచ్చిన హామీలను అమలు చేయలేక కాంగ్రెస్ రోజుకో నాటకంఆడుతుందన్నారు .మొదట్లో గత బిఆర్ఎస్ ప్రభుత్వ తప్పులను ఎత్తిచూపి కేసుల పేరిట రాద్ధాంతం చేసిన కాంగ్రెస్ సర్కార్ ఆ అంశాలను పక్కదారి పట్టించిందన్నారు. ఆ తర్వాత డ్రగ్స్, హైడ్రా లాంటి అంశాలను తెరపైకి తెచ్చిందని, నేడు కులగనన సర్వే పేరిట రాజకీయాలు చేస్తుందన్నారు. ప్రజల సంక్షేమ అభివృద్ధి కోసం పనిచేస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నేడు ఆ విషయాన్ని మరిచిందన్నారు. ప్రజా పాలన పేరుతో దరఖాస్తులను స్వీకరించిందే తప్ప ప్రజలకు కాంగ్రెస్ చేసింది ఏమీ లేదన్నారు. ప్రజా క్షేత్రంలో కాంగ్రెస్ తీరును ఎండ గట్టి, ప్రజలందరికీ న్యాయం జరిగే వరకు బిజెపి తగిన పోరాటాలు చేస్తుందనీ తెలిపారు. ఈ సమావేశంలో మాజీ శాసనసభ్యురాలు బొడిగ శోభ, మాజీ జిల్లా అధ్యక్షులు భాస సత్యనారాయణ రావు, మాజీ మేయర్ డి శంకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమల ఆంజనేయులు, గుగ్గిల రమేష్ , ఇనుగొండ నాగేశ్వర్ రెడ్డి, బూట్ల రాజేంద్రప్రసాద్, కొరటాల శివరామయ్య, పార్లమెంటు కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శులు మాడ వెంకటరెడ్డి, బత్తుల లక్ష్మీనారాయణ, రంగు భాస్కరాచారి, గుర్రాలవెంకటరెడ్డి, ఎర్రబెల్లి సంపత్ రావు, పుప్పాల రఘు, దండు కొమరయ్య, కరివేద మహిపాల్ రెడ్డి , నరసింహ చారి, ఎడమ సత్యనారాయణ రెడ్డి, జానపట్ల స్వామి, శ్రవణ్ , రాజు, ప్రవీణ్ రెడ్డి లతోపాటు జిల్లా, రాష్ట్ర బాధ్యులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీఐపై మహిళా కమిషన్‌కు ఫిర్యాదు చేస్తాం

**బీఆర్ఎస్ పార్టీ మహిళల కార్పొరేటర్ల ఆగ్రహం..**

**గోదావరిఖని,నవంబర్ 19 (వెలుతురు):**
పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన బీఆర్ఎస్ పార్టీ మహిళ కార్పొరేటర్లు. నాయకురాళ్ల మీద గోదావరిఖని,వన్,టౌన్ సీఐఇంద్రసేనారెడ్డి అనుచితంగా ప్రవర్తించారని, తమనుఅవమాన పరిచారని వెంటనే సీఐపైచర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్, మహిళ కార్పొరేటర్లు, గాదం విజయ, కవితా సరోజిని,ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన, విలేకరుల,సమావేశంలోవారుమాట్లాడుతూ మున్సిపల్ ఆఫీస్ వద్దధర్నా చేసిన సమయంలో బీఆర్ఎస్ పార్టీ మహిళా నాయకురాళ్లు, కార్పొరేటర్ల మీద పోలీస్ స్టేషన్‌లో కేసులు నమోదయ్యాయని అన్నారు. అయితేఈ కేసులకు సంబంధించి ఆధార్ కార్డులు అందరూ తీసుకొని రావాలని తెలుపగాఆధార్ కార్డులుతీసుకొని పోలీస్ స్టేషన్ కు వెళ్లిన సమయంలోసీఐ ఇంద్రాసేనారెడ్డి, మీరేమైనానాపెళ్లికి వచ్చారాఅంటూ ఇష్టం వచ్చినట్లుమాట్లాడడంతోసీఐపై ఏసీపీకి ఫిర్యాదుచేశామని అయినాఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. సీఐ




ఇంద్రసేనారెడ్డి వ్యవహరించిన తీరుపై హైదరాబాద్ మహిళా కమిషన్ కు ఫిర్యాదు చేస్తామని అన్నారు. పోలీస్ స్టేషన్ కు వెళ్లిన మహిళ కార్పొరేటర్లతోనే ఆ విధంగా వ్యవహరించారంటే ఇక సామాన్య,ప్రజలకు ఏవిధంగాన్యాయం జరుగుతుందనివారు ప్రశ్నించారు.

సీఐ పార్టీ కార్యకర్తల వ్యవహరిస్తున్నారని విమర్శించారు. గతంలో బీఆర్ఎస్ పార్టీలో ఉన్న వారు ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో చేరి ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ మెప్పు పొందడం కోసం మాజీ ఎమ్మెల్యే కోరకంటి చందర్ ను విమర్శించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. మీడియా సమావేశంలో మాట్లాడిన వారు అసలు కాంగ్రెస్ పార్టీ కోసం పని చేసిన వారు ఉన్నారా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎక్కడ అభివృద్ధి జరిగిందో తాము చర్చకు సిద్ధమని. గోదావరిఖని చౌరస్తాకు చర్చకు వస్తారా అని సవాల్ విసిరారు. అధికారం ఎక్కడ ఉంటే అక్కడికి వెళ్లే వారికి మాజీ ఎమ్మెల్యే చందర్‌ను విమర్శించే హక్కు లేదన్నారు. రామగుండంలో కేవలం కూల్చివేతలే తప్ప అభివృద్ధి ఎక్కడ ఉందని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరుగ్యారెంటీలు ఎక్కడ అమలు చేశారో చూపించాలన్నారు. బీఆర్ఎస్ పార్టీ హాయంలో ఉన్న మేయర్ రాయలసీమకు చెందిన వారైతే, కాంగ్రెస్, కండువా కప్పగానే తెలంగాణ మేయార్ అయిపోయారా అని ప్రశ్నించారు.మా పార్టీ కండువా ఉన్నప్పుడు రాయలసీమఅయితే కాంగ్రెస్ కండువా వేసుకోగానే తెలంగాణ మేయర్ ఏలా అయిపోయారనివారు ప్రశ్నించారు.

ఈ విలేకరుల సమావేశంలో మహిళా కార్పొరేటర్లు, నాయకురాళ్లు కల్వచర్ల కృష్ణవేణి, రాకంలత,అంజలి, సంధ్యారెడ్డి,రమ్య యాదవ్,గుర్రంపద్మ, స్వప్న,తోపాటు, పాల్గొన్నారు.

# ఆర్టీసీలో కార్మిక సంఘాలను పునరుద్ధరణ చేయాలి

**బస్ డిపో ముందు సి.ఐ.టి.యూ ధర్నా..**

**గోదావరిఖని, నవంబర్ 19 (వెలుతురు):**
ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, మంగళ వారం, సిఐటియూఆధ్వర్యంలోరాష్ట్రవ్యాప్తంగా అన్నిబస్సుడిపోల ముందు ధర్నాలు చేయాలని పిలుపునివ్వడం జరిగింది.అందులో భాగంగా సిఐటియు పెద్దపల్లి జిల్లాకమిటీ ఆధ్వర్యంలో గోదావరిఖని బస్ డిపో ముందు ధర్నా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సిఐటియూజిల్లా అధ్యక్షులువేల్పుల కుమారస్వామి, మాట్లాడుతూగత బిఆర్ఎస్,ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల ఐక్యతను దెబ్బతీయడానికిఆర్టీసీ కార్మిక సంఘాలపై ఆంక్షలు విధించడంజరిగిందనీ అన్నారు.దీన్ని అలుసుగా తీసుకొని కార్మికులప్రశ్నించకుండాఉండడానికి బిఆర్ఎస్ ప్రభుత్వం ఏ నిర్ణయం అయితే చేసిందో ఆఅ వకాశాన్ని ఉపయోగించుకొని డిపోమేనేజర్,దగ్గర నుంచిపైఅధికారుల వరకుకార్మికులపై పనిగంటలు,పని వేళలు,పనిభారాలు మోపుతున్నారనీ అన్నారు.వారంలో ఆరురోజులపాటు సింగిల్, క్రూడ్యూటీలు చేయిస్తున్నారనీ అన్నారు. అత్యవసరపరిస్థితుల్లో కూడాఒక్కరోజైనాసరే సెలవుదొరకడం కార్మికులకుకష్టంగా మారిందన్నారు.

ఇలాంటి వేధింపులు డిపో మేనేజర్,పై అధికారులు ఆపాలని సిఐటియుపెద్దపల్లి జిల్లాకమిటీడిమాండ్ చేస్తుందనీ అన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆర్టీసీలోయూనియన్ కార్యకలాపాలకు అనుమతిస్తామని హామీఇవ్వడం జరిగిందనీకానీ అధికారంలోకి వచ్చి 11నెలలు గడుస్తున్న ఇంతవరకు ఆ హామీని అమలు చేయడం లేదన్నారు. అంతేకాకుండా గత బిఆర్ఎస్ ప్రభుత్వం నియమించినవెల్ఫేర్ కమిటీలోకొత్తవారిని నియమించాలని ఆర్టీసీనిఆదేశించడం జరిగింది.అంటే కాంగ్రెస్,పార్టీకి కూడా కూడా ఆర్టీసీలో కార్మిక సంఘాలను పునరుద్ధరణ చేయాలనే ఆలోచనలేనట్లు ఉందని అన్నారు.

కార్మిక సంఘాలను ఏర్పాటు చేసుకోవడం పాలకుల భిక్ష కాదని, కార్మిక వర్గం పోరాడి సాధించుకున్నహక్కు అని ఇది పాలకులు గుర్తించాలని అన్నారు. ఆర్టీసీ కార్మికులగొంతు నొక్కడంసరైనదికాదని,ఆర్టీసీకార్మికులకు రాష్ట్రవ్యాప్తంగా కార్మిక వర్గం,ప్రజలుఅండగా నిలవాల్సిఉందని అన్నారు.అదేవిధంగా అదేవిధంగాఆర్టీసీ కార్మిక సంఘాలపై ఆంక్షలు ఎత్తివేయాలని, వెంటనే గుర్తింపు సంఘంఎన్నికల నిర్వహించాలని డిమాండ్చే




శారు. దీంతో పాటు ఆర్టీసీ నిర్వహణలో కార్మిక సంఘాలకు భాగస్వామ్యం కల్పించాలని, ప్రజాతంత్ర హక్కుల పునరుద్ధరించాలని, కార్మికులపై వేధింపులు ఆపాలని అన్నారు.

ఈధర్నాకార్యక్రమంలో సిఐటియూ,జిల్లా కమిటీసభ్యులు నేర్వట్లనరసయ్య, నాయకులు,కార్యకర్తలు టి.నరహరిరావు, రంగయ్య,శివకుమార్,గణేష్,బాలకృష్ణ, శ్రీనివాస్,తిరుపతి,

సంపత్,దీప,మహేశ్వరి,అంజలి,శంకరమ్మ, నరసమ్మ, మంజుల, రమ,వాసవి,రజియా సుల్తానా,వరలక్ష్మి,సుగుణమ్మ, జమున పాల్గొన్నారు.

# డిప్యూటీ మేయర్‌పై హత్యాయత్నానికి పాల్పడిన వ్యక్తిపై కేసు నమోదు చేయాలి : బిఆర్ఎస్ నాయకుల డిమాండ్

**గోదావరిఖని, నవంబర్ 19 (వెలుతురు):**
కృష్ణా నగర్ గుడి నిర్మాణం విషయంలో డిప్యూటీ మేయర్ అభిషేక్ రావుపై పెట్రోల్ పోసి హత్యాయత్నానికి పాల్పడిన వ్యక్తిపై పోలీసులు హత్యాయత్నం కేసు నమోదు చేయాలని

బిఆర్ఎస్, కార్పొరేటర్ రమణా రెడ్డి,ఎన్టీపీసీ,పట్టణ ప్రధాన కార్యదర్శి బుర్ర శంకర్ గౌడ్ డిమాండ్ చేశారు. ఎన్టీపీసీ లో మంగళవారం ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ శివ కేశవ ట్రస్ట్,భూమి ఎన్టీపీసీ,కృష్ణా నగర్ కు చెందినకాలనీ వాసులదిఅని ఆ భూమితోసాగర్ రావుకుగాని, అభిషేక్ రావు,కు,గానిఎలాంటి సంబంధంలేదని సాగర్ రావు, ట్రస్ట్‌కు పెద్దమనిషిమాత్రమేనని తెలిపారు.

కాలనీ వాసులకు సంబంధించిన ట్రస్ట్,భూమిలో తప్పకుండాకాలనీవాసులుగుడినిర్మాణంచేపట్టి తీరుతారని వెల్లడించారు. గుడి విషయంలో శ్రీనివాస్,కొందరు, క్రిస్టియన్,లను ఇతర మతస్తులను పోగుచేసి గుడినిర్మాణంలో

వివాదంసృష్టించాలని చూస్తున్నారని తెలిపారు.డిప్యూటీ మేయర్,పైగంజాయి వ్యాపారి అంటూ నిందలువేయడం సరికాదని,అభిషేక్ రావుపైఎన్టీపీసీ లో భూదందాలు, గంజాయివ్యాపారి అన్నమాటలు నిరూపితంవేయాలని



డిమాండ్ చేశారు. భూదందాలు,హత్యా నేరాలకుపాల్పడి తన అనుచరులను కోల్పోయినచరిత్ర తనకేఉందని అన్నారు.డిప్యూటీ మేయర్,పైఇలాంటి నిరాధారమైన ఆరోపణలు చేయడం మానుకోవాలని హితవు పలికారు.

ఈవిలేఖరులసమావేశంలో,బి ఆర్ ఎస్, ఎన్టిపిసి, పట్టణకమిటీ నాయకులు ఈదునూరి శంకర్,పర్వతాలు, కార్పొరేటర్,కల్వచర్ల కృష్ణవేణీ,కంకటి రవి గౌడ్,ముద్దసాని సంద్యారెడ్డి, పాల్గొన్నారు.

# ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు

**గోదావరిఖని, నవంబర్ 19 (వెలుతురు):**
మాజీ ప్రధానమంత్రి, స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతి వేడుకలను, మంగళవారం రామగుండం కార్పొరేషన్ ఏరియా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రామగుండం నియోగికవర్గ శాసన సభ్యులు ఎమ్మెల్యే, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, నేతృత్వంలో ఎన్ఎస్‌యుఐ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మెంటం ఉదయరాజ్ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు,

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నగరపాలక మేయర్ బంగి అనిల్ కుమార్ , కార్పొరేషన్ అధ్యక్షులు బొంతలరాజేష్, పట్టణ అధ్యక్షులు తీపారపు శ్రీనివాస్,హాజరై,ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భారతీయ మహిళా శక్తికి, ధైర్యసాహసాలకు ప్రతీక ఇందిరా గాంధీ అని అన్నారు.

దొరతనం, జామీందారీ వ్యవస్థనుఅంతంచేసిన ధీశాలి,హరిత విప్లవంతో పంటల ఉత్పత్తిని పెంచిన అన్నపూర్ణ,గరీభీ హటావోనినాదంతో పేదరికాన్ని,అసమానతల్నితగ్గించిన మహానేత కొనియాడారు. బ్యాంకింగ్ వ్యవస్థ ను జాతీయం చేసి,

అలీనవిధానమే కాదు అణుబాంబు పరీక్షనూ చేపట్టిన ఉక్కుమహిళ ఇందిరా గాంధీ అని అన్నారు. భారతరత్న స్వర్గీయ ఇందిరాగాంధీ ఆశయాలను ముందుకుతీసుకెళ్తూ దేశ ప్రగతికీకృషి చేస్తామనరు. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్ ఎండీ ముస్తఫా,సీనియర్ నాయకులు,కాల్వ లింగస్వామి,గట్ల రమేష్, సింహాచలం ,నాయిని ఓదెలు యాదవ్,కౌటం సతీష్, సుతారి లక్ష్మణ్ బాబు , దొంతుల కిరణ్ ,చొప్పరి శ్రీనివాస్,ఎట్ల కృష్ణ, ఆడెపు రవి,భాస్కర్ , గుంపులతిరుపతి యాదవ్,నజీముద్దీన్ , నజీం,పంజా శ్రీనివాస్,శివప్రసాద్,మారంగుల రమేష్ ,యుగేందర్, కొప్పుల శంకర్,మాటేటి సతీష్,రాచకొండ కోటీశ్వరులు,బోయిని మల్లేష్,యాదవ్ , రోహిత్,దినేష్, సుమంత్, పాల్గొన్నారు.



## ముత్తారం మండలంలో ఆరుగురు పంచాయతీరాజ్ సిబ్బందిని సస్పెన్షన్

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి, నవంబర్ 19 (వెలుతురు):**
ముత్తారం మండలంలో పనిచేసే ఆరుగురు పంచాయతీరాజ్ సిబ్బందిని సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.
మంగళవారం నాడు ముత్తారం ఎంపీడీవో కార్యాలయానికి ఉదయం 11.30 గంటలకు ఆకస్మిక తనిఖీ నిర్వహించిన జిల్లా కలెక్టర్ సిబ్బంది విధులకు గైర్హజరవడం గమనించారు. బయోమెట్రిక్ అటెండెన్స్ రిజిస్టర్లు పరిశీలించగా ఆ సిబ్బంది అనుమతి లేకుండా చాలా రోజులుగా విధులకు ఉమ్మా కొట్టడం గమనించిన కలెక్టర్ , పలుమార్లు ఆ సిబ్బందికి మెమోలు జారీ చేసినప్పటికీ విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడాన్ని తీవ్రంగా పరిగణిస్తూ సస్పెండ్ చేశారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన ముత్తారం మండలం ఎంపీడీవో కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ ఎండి.ఖాదర్ పాషా, జూనియర్ అసిస్టెంట్ వి.నరేష్, కార్యాలయ సభ ఆర్డినేట్ ఎండి.ఫయాజ్, ఎంపీడీవో కార్యాలయలో సిబ్బంది గా పని చేస్తున్న పంచాయతీ కార్యదర్శులు సురేందర్, ఫయాజ్ , జైపాల్ లను సస్పెండ్ చేసినట్లు కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## విద్యార్థుల కనీస అభ్యాసన సామర్థ్యాల పెంపుకు కృషి చేయాలి....

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**


**పెద్దపల్లి,వెలుతురు,నవంబర్ -19:**
ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల కనీస విద్యా ప్రమాణాల పెంపుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.
మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి మండలంలో రాఘవపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రాథమిక ఉపాధ్యాయులకు నిర్వహించిన ఒకరోజు ఓరియంటేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలో 1వ తరగతి నుంచి 5వ తరగతి చదివే విద్యార్థులకు కనీస విద్యా ప్రమాణాలు అందేలా చూడాలని, ప్రతి విద్యార్థి పై శ్రద్ధ వహించి చదవడం, రాయడం, చదివింది అర్థం చేసుకోవడం వంటి



సామర్థ్యాలు ఉండేలా కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి సబ్జెక్టులో విద్యార్థుల సామర్థ్యాలను ఎప్పటికప్పుడు బేరీజు వేస్తూ డిసెంబర్ నెలలో నిర్వహించే మిడ్యాండ్ టెస్ట్ లో వారి యొక్క ఓరల్ రీడింగ్ ఫ్రీక్వెన్సీ, రీడింగ్ కంప్రెషన్ పెంచాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్ ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వడ్ల కొనుగోలు కేంద్రాల్లో రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారు

**బిజెపి జిల్లా అధికార ప్రతినిధి అలివెలు సమ్మిరెడ్డి...**



**శంకరపట్నం, నవంబర్ 19 (వెలుతురు):**
శంకరపట్నం మండలం పరిధిలో వడ్ల కొనుగోలు కేంద్రంలో అధికారులు, మిల్లర్లు కుమ్మక్కై రైతుల ను నిలువు దోపిడి చేస్తున్నారని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి అలివేలి సమ్మిరెడ్డి ఆరోపించారు. మంగళవారం రోజున శంకరపట్నంలో ఆయన మాట్లాడుతూ వడ్ల కొనుగోలు కేంద్రాల్లో 40 కిలోల కాను 42 కిలోలు తూకం వేస్తూ, అదనంగా ఒక ట్రాక్టర్కు క్వింటాల్ ధాన్యాన్ని మిల్లర్లు కట్ చేస్తున్నారని తెలిపారు.తరుగు, తేమ పేరుతో ఒక్కొక్క రైతు నుండి ఒక లోడుకు రెండు క్వింటాలు ధాన్యాన్ని అదనంగా తూకం వేస్తున్నారన్నారు. ముఖ్యంగా 40 కిలోల సంచి వేసి మాత్రమే కొనుగోలు చేస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం, గత బిఆర్ఎస్ ప్రభుత్వం మాదిరిగానే అధికంగా తూకం వేస్తూ రైతులను మోసం చేస్తుందన్నారు. కనుక రేపటినుండి కొనుగోలులో 40 కిలోలు సంచి తో మాత్రమే కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కొనుగోళ్ల విషయంలో రైతులకు అన్యాయం చేస్తే సహించేది లేదని ఆయన హెచ్చరించారు.

## అంతర్గాం మండలంలో ఏసీబీకి చిక్కిన ఆర్ఐ

**12వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన అవినీతి రెవిన్యూ అధికారి**

**గోదావరిఖని, నవంబర్ 19 (వెలుతురు):**
పెద్దపల్లి జిల్లా అంతర్గం మండలం లో 12వేల రూపాయలు లంచం తీసుకుంటూ ఉండగా ఓ అవినీతి రెవిన్యూ అధికారి ఏసీబీ కి రెడ్ హ్యాండెడ్ గా పట్టుపడ్డాడు. వివరాల్లోకి వెళ్తే. గత నేల 27వ తేదీన లింగాపూర్ నుండి అంతర్గంకు అలకుంట మహేష్ అనే వ్యక్తి ఇసుక తరలిస్తుండగా అంతర్గం ఎస్.ఐ వెంకటస్వామి, పట్టుకొని తహసీల్దార్ కార్యాలయానికి తరలించారు. దీనికి 25 వేల రూపాయల జరిమానా విధించడంతో ఈనేల14వ తేదీన మహేష్, జరిమానాను కట్టారు. అయితే పట్టుకున్న ట్రాక్టర్ ను రిలీజ్,చేయడానికి ఆర్.ఐశ్రీధర్ లంచం డిమాండ్ చేసినట్లు సమాచారం. దీంతో ఆర్.ఐ వేధింపులు భరించలేక మహేష్, ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. ఈ మేరకు బాధితుడి నుండిలంచం తీసుకుంటూ ఉండగా ఏసీబీ అధికారులు ఆర్ఐనిపట్టుకున్నారు. దీనిపై ఏసీబీ అధికారులు తహసీల్దార్ కార్యాలయంలో విచారణ చేపడుతున్నారు. ప్రస్తుతం లంచం తీసుకున్న ఆర్ఐ పరారీలో ఉన్నట్లు ఉన్నట్టు తెలుస్తుంది.

## లగచర్ల నిందితుడు సురేశ్ లొంగుబాబు

**కోర్టులో హాజరు పర్చిన పోలీసులు**

**కొడంగల్,నవంబర్19(వెలుతురు):**
లగచర్లలో అధికారులపై దాడి కేసులో కీలక నిందితుడు బోగమోని సురేశ్ ఎట్టకేలకు పోలీసుల ఎదుట లొంగిపోయాడు. దీంతో సురేశ్ను కొడంగల్ కోర్టులో పోలీసులు హాజరు పర్చారు. కలెక్టర్పై దాడి కేసులో సురేశ్ను ఏ2గా పోలీసులు ఎఫ్ఐఆర్లో పేర్కొన్నారు. ఘటన జరిగిన నాటి నుంచి పరారీలో ఉన్న నిందితుడు మంగళవారం ఉదయం పోలీసుల ఎదుట ప్రత్యక్షమయ్యాడు. కలెక్టర్ బృందాన్ని ప్రజాభిప్రాయ సేకరణ వేదిక వద్ద నుంచి ఊరిలోకి తీసుకెళ్లడంలో సురేశ్ కీలకంగా వ్యవహరించాడు. అక్కడికి వెళ్లిన వెంటనే ఆందోళనకారులు నినాదాలు చేస్తూ ముందుకు దూసుకు రావడంతో గందరగోళం నెలకొంది. ఆ సమయంలో సురేశ్ సైతం నినాదాలు చేసినట్లు వీడియోల్లో కనిపించడంతో ఆయనే పక్కా పథకంతో అధికారుల్ని అక్కడికి రప్పించి ఉంటాడని పోలీసులు అనుమానిస్తున్నారు. అప్పటికే వారిని రెచ్చగొట్టి దాడికి సిద్ధం చేసి ఉంటాడని.. కలెక్టర్ వాహనం దిగిన క్షణాల వ్యవధిలోనే ఆందోళనకారులు ఆయనపైకి దూసుకురావడంతోపాటు వెంకట్రెడ్డిని వెంటాడి కొట్టేందుకు అదే కారణమై ఉంటుందని నమ్ముతున్నారు. సురేశ్ను పోలీస్ కస్టడీకి తీసుకొని విచారించే అవకాశముంది. అయితే ఘటన జరిగిన నాటినుంచి సురేశ్ అదృశ్యమయ్యాడు. పోలీసుల వేట ముమ్మరం కావడంతో పోలీసులు ఎదుట లొంగిపోయాడు.

## ఉత్పత్తి ఉత్పాదకతపై సీ అండ్ ఎండి, కోఆర్డినేటర్ సుబాని సమీక్షా సమావేశం

**గోదావరిఖని, నవంబర్ 19 (వెలుతురు):**
ఆర్ జి-1 ఏరియాలో ఉత్పత్తి, ఉత్పాదకత,గురించి యస్.ఓటు సి.అండ్ యండి జి.యం కో ఆర్డినేషన్,జియం సుభాని,మంగళవారం,ఆర్జీ.1 అధికారులతో సమీక్షాసమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా ఆర్జీ-1 జియంకార్యలయంకు వచ్చినసుభాని,కి మొదట ఆర్జీ-1 లోని అన్ని విభాగాల అధికారులు వారికి పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. ఈ సందర్భముగా సుభాని మాట్లాడుతూ ఆర్జీ.1నందు ఉత్పత్తి, ఉత్పాదకత, బొగ్గు రవాణా,ఓవర్ బర్డెన్,తరలింపు, రక్షణ,సివిల్,పర్సనల్ సంబందించి



అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆర్జీ-1లోనిఅన్ని విభాగాల అధికారులతోఈ ఆర్థిక సంవత్సరం సాదించవలసిన బొగ్గు ఉత్పత్తి,బొగ్గు రవాణా,ఓవర్ బర్డెన్ తరలింపు నిర్దెశించిన బొగ్గుఉత్పత్తి,రవాణా సాదించుటకు ప్రణాళికలగురించి అధికారులతోదిశా నిర్దెశముచేశారు.
ఈ కార్యక్రమంలో లలిత్ కుమార్, జియంఆర్జీ.1జియం క్వాలిటీఆర్జీరీజియాన్,బైద్యయస్.ఓ.టుజియంగోపాల్,సింగ్, ఏజంట్ రమేష్,జీడికె ఓసీ 5 పిఓ కె.చంద్ర శేఖర్,ఏజీఎంఐ.ఈ.డి ఆంజనేయులు, ఎన్విరాన్,మెంట్ అధికారి ఆంజనేయ ప్రసాద్,మేనేజర్స్ వివిధశాఖల అధికారులు సాయిప్రసాద్, ధనలక్ష్మిబాయి, పాల్గొన్నారు.

## కార్మికులకు చలికాలం స్వెటర్లు వెంటనే ఇవ్వాలి

**శ్రీరాంపూర్, నవంబర్ 19 (వెలుతురు):**
ప్రతి సంవత్సరం చలికాలం కార్మికులకు ఇచ్చే స్వెటర్లు ఇంతవరకు ఇవ్వలేదు అదే హెల్మెట్ లేకపోతే డ్యూటీకి అనుమతించకపోవడం ఎలాగైతే చేస్తున్నారో గరం కోట్లు లేకుంటే కూడా డ్యూటీకి అనుమతించకూడదు కానీ ఇది యాజమాన్య తప్పిదం కావున నిమ్మకు నీరెత్తినట్లు చూస్తుంది . సర్ఫేస్లో పనిచేసే ప్రతి కార్మికునికి చలికాలంలో గరం కోట్లు ఇవ్వాలి.
వారికి చలికాలంలో గరం కోట్లు ఇవ్వాల్సి ఉండగా చలి మొదలవుతూ ఉన్నప్పటికీ ఇవ్వలేదు సెక్యూరిటీ సిబ్బందికి కూడా గరం కోట్లు సకాలంలో అందించాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియుగా డిమాండ్ చేస్తున్నాం గతంలో సేఫ్టీ లాకర్లకు టెండర్ వేసి ఎందుకు ఆపినారో తెలియజేయాలని, కార్మికుల సెల్ఫోన్లు వస్తువులు హెల్మెట్లు భద్రపరుచుకోవడానికి అన్ని గనుల మీద సేఫ్టీ లాకర్లు ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేశారు.
ఇప్పటికైనా యాజమాన్యం కార్మికుల సంక్షేమంపై దృష్టి పెట్టాలని ఒక ప్రకటనలో తెలియజేయడం జరిగింది. ఈ




కార్యక్రమంలో బ్రాంచ్ అధ్యక్షులు గుల్ల బాలాజీ, ఆర్గనైజింగ్ సెక్రటరీ వెంగళ శ్రీనివాస్, కోశాధికారి కస్తూరి చంద్రశేఖర్, వైస్ ప్రెసిడెంట్ తోడే సుధాకర్, ఆర్గనైజర్ సాయిల శ్రీనివాస్, మెల్లం శ్రీధర్ కార్మికులు పాల్గొనడం జరిగింది.

## మార్కెట్ యార్డ్ తరలింపుకు చర్యలు : జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**మున్సిపాలిటీ పారిశుధ్య విధులకు అవసరమైన వాహనాల ప్రతిపాదనలు అందించాలి**

**పట్టణంలోని కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలి**

**మంథని మున్సిపాలిటీ పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి,నవంబర్ 19 (వెలుతురు):**
మంథని పట్టణంలో ఉన్న మార్కెట్ యార్డ్ తాత్కాలికంగా తరలించేందుకు అనువైన తలాలను ఎంపిక చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులకు సూచించారు.
మంగళవారం జిల్లా కలెక్టర్ కలెక్టరేట్ లో మంథని మున్సిపాలిటీ పై అదనపు కలెక్టర్ అరుణా శ్రీ తో కలిసి రివ్యూ నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మంథని పట్టణంలో మార్కెట్ యార్డు ఉన్నచోట సమీకృత వెజ్ నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణం చేపట్టాలని , దీని కోసం మార్కెట్ యార్డ్ ను తాత్కాలికంగా తరలించేందుకు అనువైన స్థలాన్ని




ఎంపిక చేయాలని కలెక్టర్ సూచించారు. మంథని పట్టణంలో ఉన్న మురికి కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, పారిశుద్ధ్య విధులను ప్రత్యేక శ్రద్ధతో నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. మంథని పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు అవసరమైన పారిశుద్ధ్య వాహనాల ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పట్టణంలోని రోడ్లు శుభ్రంగా ఉండేలా చూడాలని, వీధి దీపాల పనితీరు నిరంతరం పరిశీలించాలని, పారిశుద్ధ్య సిబ్బంది అటెండెన్స్ పర్యవేక్షించాలని అన్నారు.
ఈ సమావేశంలో ఈ ఈ.పిఆర్.గిరీష్ బాబు , జడ్పీ సీఈవో నరేందర్ , మంథని మున్సిపల్ కమిషనర్ మనోహర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బెడేన్ పావల్ గొప్ప మహనీయుడు : పర్సనల్ మేనేజర్ కిరణ్బాబు

**గోదావరిఖని, నవంబర్ 19 (వెలుతురు):** స్కౌట్, & గైడ్స్, వ్యవస్థాపకుడు బెడేన్,పావల్, మంచి క్రమశిక్షణతో మంచి నడవడికలలో ఈ వ్యవస్థలా మార్పు తీసుకురావడానికి దీన్నే స్థాపించిన మహనుభావుడు అని ఆర్జీ వన్, పర్సనల్ మేనేజర్, కిరణ్ బాబు, కొనియాడారు.
స్థానిక ఆర్.సి.ఓ.ఏ క్లబ్ ఎదురుగానున్న బెడెన్ పావెల్ పార్క్ నందు 18వ తేదీ నుండి నుండి 20 తేదీ వరకు, 3 రోజులు జరుగు స్కౌట్స్ & గైడ్స్, కలర్ పార్టీశిక్షణా శిబిరం కార్యక్రమంలో భాగముగా మంగళవారం, ముఖ్య అతిథిగా ఆర్జీ-1 పర్సనల్ మేనేజర్, కిరణ్ బాబు హాజరై స్కౌట్స్ & గైడ్స్ జెండా ఆవిష్కరించారు. బెడేన్ పావెల్, నిస్వార్థ సేవలో ప్రతి ఒక్కరు మంచి క్రమ శిక్షణ మంచి నడివడికలతో మిధునాలని ఆయన పిలుపునిచ్చారు.
3 రోజులశిక్షణలో అన్ని మెళకువలు నేర్చుకొని భవిష్యత్తులో ప్రతిఒక్కరి ఎదుగుదలకు తోడ్పాతుతుందని తద్వారాక్రమశిక్షణ, సేవాభావం, దేశభక్తి పెంపొందంచ బడుతుందని తెలిపారు.
ఈ కార్యక్రమములో బంగారు, సారంగపాణి సీనియర్ పర్సనల్ ఆఫీసర్,ఇంచార్జి అధికారి బి ఎస్, & జి.వెంకట



స్వామి స్కౌట్స్ & గైడ్స్,శిక్షకుడు సింగరేణి జిల్లాల వివిధ ఏరియాల స్కౌట్స్ & గైడ్స్ విధ్యార్థులు బెల్లంపల్లి, మందమర్రి, గోదావరిఖని,భూపాలపల్లి, ఇల్లందు ఏరియాల సింగరేణిపాటశాల విద్యార్థులు, స్కౌట్స్, మాస్టర్స్ భాస్కర్, శక్తి కుమార్,దేవేందర్, స్వర్ణలత, కుమార్, బుచ్చయ్య, రాజయ్య, కుమారస్వామి,రేణుక పాల్గోన్నారు.

## ఉప్పల్లో ఘనంగా ఇందిరగాంధీ జయంతి వేడుకలు


**వెలుతురు, ఉప్పల్, నవంబర్ 19:**
ఉప్పల్లో స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరగాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాన్ని ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం నాడు ఉప్పల్ సర్వే ఆఫ్ ఇండియా వద్ద నున్న ఇందిర గాంధీ విగ్రహం వద్ద జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.
ఈ కార్యక్రమం లో ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి,ఎం డి తోఫిక్ ,కంది ఆగి రెడ్డి ,బొపన్నపల్లి సుధాకర్ రెడ్డి ,చెన్ రెడ్డి రఘుపతి రెడ్డి ,కృష్ణ రెడ్డి ,బజారు జగన్నాథ్ గౌడ్, ప్రకాష్ రెడ్డి ,లింగం పల్లి రామకృష్ణ ,కొంపల్లి బాలరాజ్ ,హేచ్ ర్మోహన్ ,జలీల్పాషా, చిల్కానగర్ ,ఉప్పల్ ,రామంతాపూర్ ,హబ్సిగూడ ,చిల్కానగర్ ,నాచారం డివిజన్ అధ్యక్షులు మొల్కపల్లి రాజేష్ ముదిరాజ్ ,బాకారం లక్ష్మణ్,శ్రీకాంత్ గౌడ్ ,విజయ్ కుమార్ మరియు తుమ్మల దేవి రెడ్డి,ఖాజా మౌలానా, ప్యాట మురళి ముదిరాజ్,ఈగ అంజన్న ,బొక్క సురేష్ ,ఉపేందర్ రెడ్డి ,సుంకు శేఖర్ రెడ్డి,అల్వల భాస్కర్,అన్వార్ పాషా, రత్నం, రాజన్న, వాసు నాయక్,



చింతకింది శ్రీనివాస్, సురేష్ యాదవ్, సుభారెడ్డి, రాజేందర్ రెడ్డి, నవీన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ చేసిన సేవలు మరువలేనివి

**మేడిపల్లి వెలుతురు:**
టీ.పీసీసీ ఉపాధ్యక్షుడు, మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్ అన్నారు. మంగళవారం నాడు ఇందిరా గాంధీ 107 వ జయంతి సందర్భంగా బోడుప్పల్ కార్పొరేషన్ అధ్యక్షుడు పోగుల నరసింహా రెడ్డి అధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఇందిరా గాంధీ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.
ఈ సందర్భంగా వజ్రెష్ యాదవ్ మాట్లాడుతూ భారతదేశానికి మొట్టమొదటి ప్రధానమంత్రిగా ఎన్నికై దేశానికి ఎనలేనని సేవలు చేసి, దేశవ్యాప్తంగా ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు, పక్కా ఇల్లు నిర్మించి, భూమి లేని నిరుపేదలకు భూములు పంచి నిరుపేదల గుండెల్లో చిరస్థాయిగా ఇందిరమ్మగా నిలిచిపోయిందని ఆమె సేవలను కొనియాడారు.
ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో నాయకులు, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ తోట కూర అజయ్ యాదవ్, సీనియర్ నాయకులు రాపోలు రాములు,మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, కార్పొరేటర్లు బొమ్మకు కళ్యాణ్, రసాల వెంకటేష్ యాదవ్, చీరాల నరసింహా,కొత్త చందర్ గౌడ్,బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి విశ్వం గుప్తా,మహి అధ్యక్షురాలు



సమంత యాదవ్, సీనియర్ నాయకులు రాపోలు శంకరయ్య, వెంకటేష్ గుప్త, లింగంపల్లి వెంకటేష్ గౌడ్,జక్కా రాములు, గుర్రాల వెంకటేష్ యాదవ్, దాన గళ్ళ యాదగిరి,బద్దుల సత్యనారాయణ,హరినాథ్ రెడ్డి,రాపోలు ఉపేందర్,సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఇందిరాగాంధీ

# జయంతి వేడుకలు

**- ఓంకారం, చంద్రశేఖర్ గౌడ్**

**చండూర్, నవంబర్ 19,(వెలుతురు న్యూస్):**
మంగళవారం రోజున చండూరు మండల మరియు మున్సిపాలిటీ అధ్యక్షులు కొరిమి ఓంకారం, అనంత చంద్రశేఖర్ గౌడ్ అద్వర్యంలో శ్రీ స్వర్గీయ భారతరత్న మాజీ ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ గారి జయంతి సందర్భంగా ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలతో ఘన నివాళులు అర్పించడం జరిగింది కార్యక్రమంలో నల్లగొండ ట్రస్మా అధ్యక్షుడు కోడి శ్రీనివాసులు,మాజీ సర్పంచ్‌లు కోడి గిరిబాబు, నల్లగంటి మల్లేశ్,సేవాదల్ జిల్లా అధ్యక్షుడు సాగర్,ఆంజనేయులు, సాపిడి రాములు,గండు వెంకట్ గౌడ్,కల్లెట్ల మారయ్య, భూతరాజు దశరథ,బెల్లకొండ శేఖర్, గందూరి జనార్ధన్,పన్నాల లింగయ్య,మొహమ్మద్ గని, చొప్పరి రాజు ,మాస కృష్ణ,ఐతరాజు మల్లేష్,మణిపాల్ రెడ్డి,ఇరిగి రాజు, ఇరిగి వెంకటేశం, శ్రీను, పంగ రామకృష్ణ, ఇరిగి శంకర్, పోలె యాదయ్య, ఖలీల్, రమేష్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు

## ఎంఎల్‌ఏ దొంతి మాధవ రెడ్డి తీరు

# అంతు చిక్కడం లేదు

**-కాంగ్రెస్ పార్టీ నేతల్లో తీవ్ర చర్చ నడుస్తోంది**

**- పార్టీ ముఖ్య నేతలు కార్య క్రమాలకు దూరంగా ఉంటున్న మాధవ రెడ్డి**

**- సీఎం సభకు సైతం డుమ్మా**

**(రాపర్తి భాస్కర్ గౌడ్)**



**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, నవంబర్ 19:**
ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభకు డుమ్మా కొట్టిన నర్సంపేట కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఈ విషయమై ఇప్పుడు రాష్ట్రంలో హాట్ టాపిక్ అయింది,కాంగ్రెస్ ఎంఎల్ ఎ దొంతి మాధవ రెడ్డి ఇంటికి అతి సమీపంలోనే జరుగుతున్న కాంగ్రెస్ బహిరంగ సభ.అయినా సభకు దూరంగా ఉన్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఎందుకు కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ, రాష్ట్ర ముఖ్య మంత్రి కార్య క్రమాలకు దూరంగా ఉంటున్నారని రాష్ట్రంలో చర్చ జరుగుతోంది, కాగా
గతంలో రెండు సార్లు వరంగల్ కు సీఎం రేవంత్ రెడ్డి వచ్చినా కలవని దొంతి.. ఇటీవల పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ వచ్చినా వెళ్లక పోవడం దొంతి మాధవ రెడ్డి నైజమ్ అంతు తెలియని విధంగా మారింది.



# పోరు గడ్డపై కాళోజీ కళా క్షేత్రం

## జాతికి అంకితం చేసిన సీఎం రేవంత్

**(రాపర్తి భాస్కర్ గౌడ్)**

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, నవంబర్ 19:**
తెలంగాణ పోరుగడ్డపై జన్మించిన మహాకవి కాళోజీ నారాయణరావు అని రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. కాలానికి అతీతమైన కవి, మన కాలపు



వేమన, ఒక శతాబ్దాపు జీవన ప్రమాణంతో ప్రతి నిమిషం పోరాటాన్ని స్వాసించికవిత్వీకరించిన వ్యక్తి, తెలంగాణ తొలి పొద్దు.
తెలంగాణ ప్రతిధ్వని రాజకీయ,సాంఘిక,చైతన్య కార్యక్రమాల సమూహాహారం కాళోజీ అని సీఎం తో పాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క లు అన్నారు.కరుడు కట్టిన హృదయాలను కదిలించే అక్షరాలను ఆయుధంగా మలచేకవిత్వాలు రాసిన ప్రజాకవి కాళోజీ వారు పేర్కొన్నారు, కాళోజీ మహాకవిని గౌరవిస్తూ ఏర్పాటు చేసుకున్న “కాళోజీ కళాక్షేత్రం”ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి మరియు మంత్రి వర్గంతో కలిసి ప్రారంభించి జాతికి అంకితం చేశారు, ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి,ఎంఎల్ఏ లు, నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.గత ప్రభుత్వం సుదీర్ఘ కాలంగా నిర్లక్ష్యం చేసిన ‘కాళోజీ కళాక్షేత్రం’ భవనాన్ని ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో నిధులు కేటాయించి, వడివడిగా పనులు పూర్తిచేయించి నేడు జాతికి అంకితం చేసింది. తెలంగాణకే తలమానికంగా వరంగల్ గడ్డపై ప్రజాకవి కాళోజీ నారాయణ రావు పేరిట నిర్మితమైన కాళోజీ కళాక్షేత్రాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు మంత్రివర్గ సహచరులతో కలిసి ప్రారంభించారు.





# ఘనంగా రాచాల జన్మదిన వేడుకలు







**భారీగా హాజరైన అభిమానులు**

**విజయవంతమైన రక్తదాన శిబిరం**

**ముఖ్యఅతిథిగా హాజరైన దేవరకద్ర ఎమ్మెల్యే**

**వనపర్తి జిల్లా కొత్తకోట వెలుతురు నవంబర్ 19:**
బిసి పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు.
మంగళవారం రాచాల జన్మదినాన్ని పురస్కరించుకుని



కొత్తకోట పట్టణంలోని బిపిఆర్ గార్డెన్లో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మరియు రాచాల యుగంధర్ అభిమాన సంఘం ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు.
రక్తదాన శిబిరంలో రాచాల అభిమానులు యువకులు పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా రక్తదానం చేశారు ఈ వేడుకలకు దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి హాజరై రాచాలకు శుభాకాంక్షలు తెలిపారు.
నాయకులు మహిళలు ముఖ్యంగా దేవరకద్ర మరియు వనపర్తి నియోజకవర్గాల నుంచి యువత పెద్ద ఎత్తున తరలివచ్చి రాచాల యుగందర్ గౌడ్ గారికి శాలువాలతో సన్మానించి పూలమాలలు వేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు
ఈసందర్భంగా అభిమానులను ఉద్దేశించి రాచాల మాట్లాడుతూ బిసి పొలిటికల్ జెఎసి సమాజంలో ఉన్న అన్ని వర్గాల ప్రజలకు ఎల్లప్పుడు అండగా ఉంటుందని, భావితరాల భవిష్యత్ కోసం అనునిత్యం కృషి చేస్తానన్నారు.
పేద ప్రజలకు ఎక్కడ అన్యాయం జరిగినా రాకెట్ స్పీడుతో వాలిపోతానని,%శ్రీ% సమాజంలో ఉన్న అన్ని వర్గాల ప్రజలను చైతన్యం చేయడమే తన లక్ష్యమన్నారు.
అన్యాయం ఎక్కడ జరిగినా అక్కడ నిలబడి పోరాటం చేసి సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేస్తానన్నారు.
స్వచ్ఛందంగా వేలాదిగా తరలివచ్చి తనను ఆశీర్వదించిన అభిమానులకు, శ్రేయోభిలాషులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.
మహిళలు రాచాలపై పాటలు పాడి ఉరుతలూగించారు.
అనంతరం రెడ్ క్రాస్ సొసైటీ సిబ్బందిని నిర్వాహకులను సన్మానించారు. అంతకు ముందు ఉదయం చౌరస్తాలో ఇందిరాగాంధీ చిత్ర పటానికి నివాళులు అర్పించి అక్కడి నుంచి సభా వేదిక వరకు డప్పులతో భారీ ర్యాలీగా తరలివచ్చారు.
ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ ప్రశాంత్,రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా వైస్ ఛైర్మన్ కలాం పాషా, మెడికల్ సిబ్బందితో పాటు నిర్వాహకులు వివి గౌడ్, రాఘవేందర్, సూగూరు రాజశేఖర్, అంజన్న యాదవ్,మహేందర్ నాయుడు, ముష్టి వేణు, సంపత్ కుమార్, శివ శంకర్, గౌతమ్ శంకర్ గౌడ్, రమేష్ సాగర్, శివ యాదవ్, అమ్మపల్లి బాలు, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బిసి సంఘాల నాయకులు కుల సంఘాల నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.





# మహిళలు, యువత సెట్విన్ సాంకేతిక శిక్షణ కేంద్రాన్ని ఉపయోగించుకోవాలి

- ప్రతి మహిళ ప్రస్తుతం ఏదో ఒక పథకం ద్వారా లబ్ధి పొందాలి
- త్వరలో విదేశాలకు వెళ్ళే వారి కోసం టాంకాం ఆధ్వర్యంలో ప్రత్యేక క్యాంప్
- హుస్నాబాద్ చౌటపల్లి లో కాలుష్యరహిత వ్యవసాయాధారిత పారిశ్రామిక కారిడార్
- ప్రజా పాలన లో సంవత్సర కాలంగా ప్రారంభించిన పథకాలకు సాంస్కృతిక కళా బృందం ద్వారా గ్రామాల్లో విస్తృత ఆవగాహన కల్పించాలి
- మంత్రి పొన్నం ప్రభాకర్

**హుస్నాబాద్ వెలుతురు నవంబర్ 19:**
మహిళలు ఆర్థిక స్థిరత్వం సాధించడానికి అన్ని రంగాల్లో రాణించాలని రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. హుస్నాబాద్ పట్టణంలోని మున్సిపల్ కాంప్లెక్స్ భవనంలో సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి తో కలిసి సెట్విన్ సాంకేతిక శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. సెట్విన్ శిక్షణ కేంద్రంలో కుట్టు మిషన్ సెంటర్ , బ్యూటిషన్ సెంటర్ , కంప్యూటర్ ల్యాబ్ ,ఐటిఐ మెకానిక్స్ సంబంధిత సెంటర్ ను ప్రారంభించారు.. బ్యూటిషన్ శిక్షణ పై మహిళలకు అవగాహన కల్పించారు. స్వయంగా కుట్టు మిషన్ పై కూర్చొని శిక్షణ కేంద్రాన్ని ప్రారంబించి మహిళల్లో మంత్రి పొన్నం ప్రభాకర్ ఉత్సాహాన్ని నింపారు.
మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ గిరిధర్ రెడ్డి సెట్విన్ చైర్మన్ గా నియామకం అయినా తరువాత కార్యకలాపాలు విస్తృత పరిచారని పేర్కొన్నారు. సెట్విన్ శిక్షణ కేంద్రాలు హైదరాబాద్ లో 19 ,జిల్లాలో నాలుగు సెట్విన్ శిక్షణ కేంద్రాలు ఉన్నాయనీ తెలిపారు.కొత్తగా ఐదు శిక్షణ కేంద్రాలు రానున్నాయి ఈరోజు హుస్నాబాద్ కేంద్రంలో సాంకేతిక శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించున్నమని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.
జహీరాబాద్ , మహబూబ్ నగర్ , జడ్చర్ల , నల్గొండ లో కూడా కొత్తగా సెట్విన్ శిక్షణ కేంద్రాలు రానున్నాయన్నారు. మహిళలు ఇంట్లోనే కూర్చొని ఆదాయం పెంచుకోవడానికి సెట్విన్ వివిధ రకాల శిక్షణ అందిస్తుందన్నారు.
ఇక్కడ హుస్నాబాద్ ప్రాంత మహిళలు ఎవరి కాళ్ళ మీద వారు నిలబడేలా తయారు కావాలనీ... కుట్టు మిషన్ , బ్యూటీషన్ , కంప్యూటర్ ల్యాబ్ ఏంఎస్ ఆఫీస్ , అకౌంటెంట్ ఉన్నాయనీ అందులో నైపుణ్యం సాధించాలని సూచించారు.మారుతున్న కాలానికి అనుగుణంగా బ్యూటీషన్ కోర్స్ వస్తుందని మహిళలకు ఆదాయ మార్గంగా ఇది ఉపయోగపడుతుందని తెలిపారు.
గ్రామాల్లో ఉన్న నిరుద్యోగ యువత కోసం ఎలక్ట్రిక్ మెకానిక్ శిక్షణ కోర్సులు ఇవ్వడం జరుగుతుందన్నారు. హుస్నాబాద్ నిరుద్యోగ యువత శిక్షణ తీసుకుంటే వారిని ఉద్యోగాలు ఇచ్చే బాధ్యత తనదని మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు. మహిళలు కుటుంబాన్ని నిలబెట్టుకొని భర్తకు సహకరంగా పిల్లలకు చదువులకు ఇబ్బంది లేకుండా అండగా ఉండాలనీ సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల్లో ప్రతి మహిళ ఏదో ఒక పథకం ద్వారా లబ్ధి పొందాలని సూచించారు.
విదేశాలకు వెళ్లి జాబ్ చేసుకునే నర్స్ ,డ్రైవర్ ,వంట మనిషి ఇతర చాలా రకాల ఉద్యోగాల కోసం అధికారకంగా టాంకాం ద్వారా హుస్నాబాద్ లో త్వరలోనే క్యాంప్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. విదేశాల్లో రెండు , మూడు లక్షల జీతాలు వచ్చే ఉద్యోగ అవకాశాలు ఉంటాయని ప్రభుత్వమే టాం కాం కంపెనీ ద్వారా విదేశాల్లో ఉద్యోగాలు కలిస్తుందన్నారు. ఇప్పటికే మండలాల వారీగా ఇక్కడి యువత కోసం ఎన్రోల్మెంట్ జరుగుతుందనీ అందరూ సద్వినియోగం చేసుకోవాలనీ కోరారు.
గౌరవెల్లి కాలువల కోసం రైతులు సహకరించాలనీ మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. కాలువల డిజైనింగ్ తను చేసింది కాదని ఇంజనీర్ ల సూచనల ద్వారానే కాలువల అలైన్మెంట్ జరుగుతుందన్నారు.త్వరలోనే నియోజకవర్గానికి నీళ్లు తీసుకొస్తామన్నారు.
తరువాత పారిశ్రామిక కారిడార్ తీసుకొచ్చి ఉద్యోగ అవకాశాలు కలిస్తమని తెలిపారు.ఇప్పటికే చౌటపల్లి లో భూమి చూశాం ఆ గ్రామస్తులు అక్కడ ఎలాంటి ఇబ్బంది ఉండదనీ హామీ ఇచ్చారు.కాలుష్యాన్ని వెదజల్లే పరిశ్రమలు కాకుండా వ్యవసాయాధారిత పరిశ్రమలు అక్కడ ఏర్పాటు చేస్తామని గ్రామస్తులు ఆందోళన చెందవద్దని సూచించారు.నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించి సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ వచ్చేలా చూసుకోవాలన్నారు.ఎలక్ట్రిక్ వాహనాల పై టాక్స్ లేకుండా చూశామని మొన్నటి వరకు రోజు 5 కూడా రిజిస్ట్రేషన్ కూడా అయ్యేవి కావనీ ఈవి పాలసీ వచ్చిన మొదటి రోజే 113 ఈవి వాహనాలు రిజిస్ట్రేషన్ అయ్యాయనీ తెలిపారు.కాలుష్యాన్ని తగ్గించడానికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.
ప్రజాపాలన మొదటి ఏడాది సందర్భంగా ప్రజా విజయోత్సవాలు జరుపుతున్న నేపథ్యంలో ప్రభుత్వ పథకాలు కార్యక్రమాలు విస్తృతంగా ప్రచారం కల్పించడానికి తెలంగాణ సమాచార ప్రసార శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కళా మండలి వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు. ఈ వాహనాలు గ్రామగ్రామాన ప్రభుత్వ పథకాల పై కళాకారులు ముమ్మర ప్రచారం చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు.
గిరిధర్ రెడ్డి, సెట్విన్ చైర్మన్ మాట్లాడుతూ యువత కు నైపుణ్యాన్ని పెంచడానికి పొన్నం ప్రభాకర్ గారి ఆధ్వర్యంలో వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు.జంట నగరాలలోని కాకుండా తెలంగాణ లో కూడా సెట్విన్ కేంద్రాలు ప్రారంభిస్తున్నామన్నారు.ఇప్పటి వరకు 23 శిక్షణ కేంద్రాలు ఉన్నాయనీ మరొక 5 కేంద్రాలు రాబోతున్నాయన్నారు. అధునాతన సాంకేతిక శిక్షణ అందించి యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని తెలిపారు.
కార్యక్రమంలో పాల్గొన్న సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి ,సహకార అభివృద్ధి సంస్థ చైర్మన్ మానాల మోహన్,సెట్విన్ ఎండీ వేణుగోపాల్ ,అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్, మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న,వైస్ చైర్మన్ అనిత, సిద్దిపేట గ్రంథాలయ చైర్మన్ లింగమూర్తి,డీపీఓ, ఆర్డీవో, ఎమ్మార్వో ఇతర అధికారులు, హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు , సెట్విన్ ప్రతినిధులు..



## ఇందిరా మహిళా శక్తి విజయోత్సవ సభలో మంత్రి పొన్నం ప్రభాకర్

**వరంగల్, వెలుతురు, నవంబర్ 19:**

ప్రజా పాలన ఏడాది పూర్తి చేసుకున్న ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి..

కాళోజీ క్షేత్రాన్ని అరంభించుకున్నం..

ప్రజా పాలన కింద ఏర్పడిన ప్రభుత్వం మనం మనమంతా అనే విధంగా ప్రభుత్వం ఏర్పడింది.

ఇందిరమ్మను గుర్తు చేసుకుంటూ మహిళలంతా ఉచిత ఆర్టీసీ బస్సు ద్వారా 110 కోట్ల మంది మహిళలు ప్రయాణం చేశారు 3720 కోట్ల మేర డబ్బులు ఆదా అవుతున్నాయి.

మహిళా సంఘాల ద్వారా 600 బస్సులు కొనుగోలు చేసేలా కార్యాచరణ ప్రారంభం..

కుల సర్వేలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి.. ఎవరైనా ఇంకా సర్వేలో పాల్గొనని వారు ఉంటే సర్వేలో పాల్గొనేలా చేయాలి

## ఎస్‌బీఐలో భారీ చోరీ

**వరంగల్, నవంబర్ 19 (వెలుతురు):** వరంగల్ జిల్లా ఎస్‌బీఐ బ్యాంకులో సుమారు రూ.10 కోట్ల విలువ చేసే బంగారాన్ని దుండగులు ఎత్తుకెళ్లారు. వివరాల్లోకి వెళ్తే.. వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో సోమవారం రాత్రి భారీ చోరీ జరిగినట్లు తెలిసింది. లాకర్‌లో భద్రపరిచిన బంగారాన్ని దుండగులు ఎత్తుకెళ్లినట్లు తెలిసింది. గ్యాస్ కట్టర్‌తో కిటికీని కట్ చేసి బ్యాంక్ లోపలికి ప్రవేశించిన దొంగలు దాదాపు రూ.10 కోట్ల విలువచేసే బంగారాన్ని అపహరించినట్లు తెలిసింది. అధికారుల ఫిర్యాదుతో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. డాగ్ స్క్వాడ్, క్లూస్ టీమ్ రంగంలోకి దింపి విచారణలో వేగం పెంచారు.

## ప్లీజ్ నా షాపును కూల్చేయకండి..!

### కంటతడి పెట్టించిన వీడియో

**హైదరాబాద్,నవంబర్ 19 (వెలుతురు):** రాష్ట్రంలో హైడ్రా కూల్చివేతలు కొనసాగుతున్నాయి. దీంతో సమాన్యులు భయాందోళనలకు గురవుతున్నారు. తాజాగా సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లో హైడ్రా తరహా కూల్చివేతలు కొనసాగుతున్నాయి. కాగా, ఓ సెలూన్ షాప్‌ను కూల్చివేయడంతో బాధితుడి ఆవేదన పలువురిని కంటతడి పెట్టించింది. ప్లీజ్ నా మంగలి షాప్ కూల్చకండి సార్..బతుకు తెరువుపై కొట్టొద్దని వేడుకున్నారు. జేసీబీకి అడ్డంగా పడుకొని నిరసన తెలిపాడు. అయినా అధికారులు షాప్‌ను నేలమట్టం చేశారు. చేతి వృత్తిదారులపై అధికారులు ప్రతాపం చూపిస్తుండటంతో బాధితులు లబోదిబోమంటున్నారు. మా పొట్ట కొట్టొద్దని వేడుకుంటున్నారు. మరోవైపు కూల్చి వేతలపై అన్ని వర్గాల ప్రజల నుంచి వ్యతిరేకత వ్యక్తమవుతున్నది. పెద్దలను వదిలి రోడ్డు పక్కన పని చేసుకునే సామాన్యుల మీదేనా మీ ప్రతాపం అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## సిఎం పర్యటనలో దళిత సంఘాల నిరసన

### అదాలత్ వద్ద సంఘాలను అడ్డుకున్న పోలీసులు

**వరంగల్,నవంబర్19(వెలుతురు):** వరంగల్ నగరంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనలో స్వల్ప ఉద్రిక్తత చోటు చేసుకుంది. సీఎం రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా నిరసన తెలిపేందుకు దళిత సంఘాల నాయకులు పెద్దఎత్తున సిద్ధమయ్యారు. వరంగల్ అదాలత్‌లోని అమరవీరుల స్థూపం వద్ద ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన చేపట్టారు. దళిత సంఘాల నాయకులను పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. దీంతో ఇరువర్గాల మధ్య ఉద్రిక్త వాతావరణం చోటు చేసుకుంది. పలువురు నిరసనకారులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సీఎం రేవంత్ పర్యటన సందర్భంగా దళిత సంఘాల నాయకులు రోడ్డెక్కారు.

## ఇంటిలిజెన్స్ చీఫ్‌గా తులసీ గబ్బార్డ్


### పాక్ ఉగ్రవాదంపై గట్టి చర్యలకు ఛాన్స్

**న్యూఢిల్లీ,నవంబర్19(వెలుతురు):**

త్వరలో అమెరికాలో ఏర్పాటు కాబోయే ట్రంప్ ప్రభుత్వంలో ఓ మహిళ నియామకం పాకిస్థాన్‌ను భయపెడుతుంటే.. భారత్‌ను సంతోషపెడుతోంది. ఆమే తులసీ గబ్బార్డ్. నూతన కార్యవర్గంలో అగ్రరాజ్య నేషనల్ ఇంటెలిజెన్స్ అధిపతి. ఆమె ఉగ్రవాద చర్యలకు పూర్తిగా వ్యతిరేకం. పాక్ అనుసరిస్తున్న ఉగ్రవాద చర్యలను ఎప్పుడూ ఖండిస్తూ వచ్చారు. ఒక హిందువు ఈ పదవిని అధిష్ఠించడం ఇదే తొలిసారి. ఉగ్రవాదాన్ని ఏమాత్రం ఉపేక్షించరని ఆమె గత ప్రకటనలు చూస్తే ఇట్టే అర్థమవుతుంది. తులసి భారత మూలాలున్న మహిళనాకాదు..! పూర్తిగా అమెరికా జాతీయురాలు..! అమెరికాలోని మొత్తం 18 నిఘా సంస్థలు డీఎన్‌ఐ హోదాలో తులసి పర్యవేక్షణలో పనిచేస్తాయి. ప్రపంచంలో ఏ మారుమూల ఏం జరిగినా.. ఇవి సమాచారాన్ని క్షణంలో సేకరిస్తాయి. చివరికి సీఐఏ అధిపతి కూడా ఆమెకు రిపోర్టు చేస్తారు. నిఘా సమాచారాన్ని క్రోడీకరించి రోజువారీ కీలక సమాచారాన్ని అధ్యక్షుడికి ఆమె వెల్లడిస్తారు. 9/11 దాడుల తర్వాత ఏర్పడిన కమిషన్ సూచనల మేరకు ఏర్పాటు చేసిన అత్యంత కీలక పదవి ఇది. అమెరికా కాంగ్రెస్‌లో రిపబ్లికన్లకు మెజార్టీ ఉండటంతో తులసి నియామకానికి తేలిగ్గా ఆమోదముద్ర పడుతుంది. తులసి భారత్‌ను అమితంగా ఇష్టపడతారు. ఆమె మూలాలు ఇక్కడ ఉన్నాయని చాలా మంది భావించేంతగా అభిమానిస్తారు. అయితే.. 2012లో తాను భారతీయురాలిని కాదని ఆమె స్వయంగా వివరణ ఇవ్వాల్సి వచ్చింది. జమ్మూకశ్మీర్‌లో పాక్ ఉగ్రవాదాన్ని తులసి పలు సందర్భాల్లో బహిరంగంగానే తప్పుపట్టారు. పుల్వామా దాడి వేళ సంతాపం తెలిపారు. ఉగ్రవాదులకు వ్యతిరేకంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. టెర్రరిస్టులకు ఆశ్రయం ఇవ్వడం పాక్ మానుకోవాలని హెచ్చరించారు.

## ఏ ఒక్క ఇంటిని వదలకుండా సర్వే చేయాలి : శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్,నవంబర్ 19 (వెలుతురు):** గ్రామంలో ఉన్న ఏ ఒక్క ఇంటిని వదలకుండా కుటుంబ సభ్యుల వివరాలు, కులం, ఉప కులం తప్పకుండా నమోదు చేయాలని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మంగళవారం మహబూబ్‌నగర్ జిల్లా రాంచద్రాపురం గ్రామంలో సమగ్ర కుటుంబ సర్వే చేస్తున్న ఎన్యుమరేటర్లతో కలిసి సర్వే విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి నంబర్ లేని ఇండ్లకు, బై నంబర్ వేసి వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో సమగ్ర కుల గణన, జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు ఖరారు చేసి ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. లేదంటే బీఆర్ఎస్ తరఫున పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.







## విశాల సహకార పరపతి సంఘం ప్రాంగణంలో సంఘ వ్యవస్థాపకులు బొప్పరాజు లక్ష్మీకాంతరావు విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి పొన్నం ప్రభాకర్..

హుస్నాబాద్ వెలుతురు నవంబర్ 19:

సహకార వారోత్సవాల్లో భాగంగా ది విశాలపరపతి సహకార సంఘం హుస్నాబాద్ కార్యక్రమంలో పాల్గొన్న ములకనూరు సహకార బ్యాంక్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి,జిల్లా సహకార సంఘ అధ్యక్షులు కొండూరి రవీందర్ , తెలంగాణ కోపరెటీవ్ యూనియన్ చైర్మన్ మానాల మోహన్ , సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి,అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్ , సిద్దిపేట గ్రంథాలయ చైర్మన్ లింగమూర్తి, సింగిల్ విండో చైర్మన్ శివయ్య, మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న ,కౌన్సిలర్లు ఇతర అధికారులు ,పార్టీ ముఖ్య నేతలు





## గిరిజనుల భూములు లాక్కొని ఫార్మా కంపెనీ ఏర్పాటుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి

### లేకపోతే లక్షలాది మంది గిరిజనులతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇల్లు ముట్టడిస్తాం

### ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు నరసింహ నాయక్

**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 19:**

కొడంగల్ లోని గిరిజనుల భూములు లాక్కొని ఫార్మా కంపెనీ ఏర్పాటుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోకపోతే లక్షలాదిమంది గిరిజనులతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇల్లు ముట్టడిస్తాం నరసింహ నాయక్

ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు.

కొడంగల్ లో ని లగచర్లలో ఫార్మా కంపెనీకి భూములు ఇవ్వటం లేదని మూడు, నాలుగు తాండాల మీద రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయన అన్న తిరుపతిరెడ్డి మరియు పోలీసులు కక్ష సాధింపు చర్యగా తాండాలపై పడి మహిళలను చిన్నపిల్లలను మరియు వృద్ధులను చూడకుండా వారిని చిత్రహింసలు పెట్టడం సబాబు కాదన్నారు.

ముఖ్యమంత్రి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలంటే గిరిజనుల భూములను లాక్కోవడం ఒక్కటే మార్గం కాదన్నారు ఆ గిరిజనున్న ప్రాంతం కాకుండా వేరే ఎక్కడైనా ఏర్పాటు చేసి నియోజకవర్గ అభివృద్ధి చెయ్యొచ్చు ముఖ్యమంత్రి సొంత



నియోజకవర్గం లో 144 సెక్షన్ పెట్టే పరిస్థితిని సిగ్గుచేటు అన్నారు అంతే కాకుండా ముఖ్యమంత్రి సోదరుడు తిరుపతిరెడ్డి వందలాది మంది కాంగ్రెస్ కార్యకర్తలతో వచ్చి బెదిరించడం ఎంతవరకు కరెక్ట్ అన్నారు తిరుపతిరెడ్డి అనే వ్యక్తి ఎవరు ఆయనకు ప్రభుత్వానికి ఏం సంబంధం ఆయన ఫార్మా కు సంబంధించిన భూములు లాక్కోవడానికి ఆయన ఎవరు ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని మీ ఫార్మా కంపెనీని ప్రతిపాదనము ఉపసంహరించుకోవాలి. కాదు కూడదు అంటే రాష్ట్రంలో ఉన్న గిరిజనులు అంత రోడ్డు మీదకి వస్తే బయట కూడా తిరగలేరు కాంగ్రెస్ వాళ్ళ బండ్లు కూడా తిరుగలేవు. మీ అల్లుడు గారికి కట్నం కింద ఏమన్నా ఇవ్వాలనుకుంటే మీ ఆస్తులు ఇవ్వండి కానీ గిరిజనుల భూములు గుంజుకొని ఫార్మా పేరు పైన కానుకగా ఇవ్వద్దన్నారు మీ అల్లుడికి మీకు ఏమైనా గొడవలు ఉంటే ఇంట్లో చూసుకోండి కానీ అమాయక ప్రజల పైన చూపద్దన్నారు

మీరు ఇలానే చేస్తే రానున్న రోజుల్లో లోకల్ బాడీ ఎన్నికల్లో వస్తున్నాయి దాంట్లో గిరిజనుల సత్తా ఒక కోడంగల్ లోనే కాదు యావత్ తెలంగాణ మొత్తంలో గిరిజనుల సత్తా ఏందో ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి రుచి చూపిస్తాం. వెంటనే అక్రమంగా అరెస్టు చేసిన గిరిజన బిడ్డలను విడుదల చేయాలి. ఫార్మా కంపెనీ ప్రతిపాదన ఉపసంహరించుకోవాలి లేదంటే లక్షలాది మందితో రేవంత్ రెడ్డి గారి ఇల్లును ముట్టడిస్తాం.


## కాంగ్రెస్‌వి అజయోత్సవాలు కాదు.. అపజయోత్సవాలు

### వరంగల్ వేదికగా సీఎం అందరికీ క్షమాపణలు చెప్పాలి

### మాజీ మంత్రి హరీశ్‌రావు

**హైదరాబాద్,నవంబర్ 19 (వెలుతురు):**

కాంగ్రెస్ ప్రభుత్వంవి విజయోత్సవాలు కాదు.. అపజయోత్సవాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు విమర్శలు చేశారు. అన్ని వర్గాలను సక్సెస్ ఫుల్‌గా కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్ రెడ్డి వరంగల్ వేదికగా అన్ని వర్గాల ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. వరంగల్ డిక్లరేషన్, మహిళలకు ఇచ్చిన హామీలు ఇప్పటికైనా అమలు చేయాలని కోరారు. పది నెలల్లో రాష్ట్రాన్ని పదేళ్ల వెనక్కి తీసుకువెళ్లారని ఆరోపించారు. మంగళవారం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ ప్రకటనలో కాంగ్రెస్ పార్టీ, సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హరీష్ రావు ధ్వజమెత్తారు. “ఎవరను కున్నారు ఇట్లవున్నానని.. ఎవరునుకున్నారు ఇట్లవున్నానని’ ప్రజాకవి కాళోజీ నినదించినట్లు కాంగ్రెస్ చేతిలో ప్రజలు దగా పడ్డారు. రైతులు దారుణంగా మోసపోయారు. ఆ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకు, అపజయాలను కప్పిపుచ్చుకునేందుకు వరంగల్ వేదికగా విజయోత్సవాలు జరుపుకోవడం సిగ్గుచేటు. ఏం సాధించారని సంబురాలు జరుపుకుంటున్నారు రేవంత్ రెడ్డి. ఇదే వరంగల్ వేదికగా ఇచ్చిన రైతు డిక్లరేషన్‌కు ఏడాది అయినా అతీగతీ లేదు. డిక్లరేషన్‌లో చెప్పిన మొట్ట మొదటి హామీ రూ. 2లక్షల రుణమాఫీ ఇంకా పూర్తి చేయలేదు. రైతులు, కౌలు రైతులకు ఇస్తామన్న రూ.15వేల భరోసా దిక్కులేదు. ఉపాధి హామీ రైతు



కూలీలకు ఏడాదికి ఇస్తాన్న రూ.12వేలు ఇవ్వనేలేదు. పది రకాల పంటలకు ఇస్తామన్న బోనస్ బోగస్ చేశారు. ఆనాడు మీరు ఇచ్చిన 9 హామీల్లో ఏ ఒక్కటి అమలు చేయలేదు. ఇందుకేనా మీ వరంగల్ విజయోత్సవ సభ రేవంత్ రెడ్డి. మీ పది నెలల పాలనలో రాష్ట్రాభివృద్ధి పదేళ్ల వెనక్కి వెళ్లింది” అని హరీష్‌రావు ఆందోళన వ్యక్తం చేశారు.

### నేడు తిరోగమనంలో తెలంగాణ..

“కేసీఆర్ పాలనలో అద్భుతంగా పురోగమించిన తెలంగాణ, నేడు తిరోగమనం బాట పట్టింది. అన్ని వర్గాల ప్రజలు రోడ్ల మీదకు వచ్చి నిరసనలు తెలియజేసే దుస్థితి. వద్దురో నాయనా కాంగ్రెస్ పాలన అంటూ పాటలు పాడుకుంటున్న పరిస్థితి. పురుగుల్లేని భోజనం కోసం గురుకుల పిల్లలు, స్కాలర్ షిప్పుల కోసం విద్యార్థులు, ఉద్యోగాల కోసం నిరుద్యోగులు, రుణమాఫీ, రైతు బంధు కోసం రైతన్నలు, జీతాల కోసం ఆశాలు, అంగన్ వాడీలు, డీఏ, పీఆర్సీ కోసం ప్రభుత్వ ఉద్యోగులు నిధులు విడుదల చేయాలంటూ గ్రామ పంచాయతీ సిబ్బంది, ఫార్మా కంపెనీలను వ్యతిరేకిస్తూ పల్లె ప్రజలు, ఇళ్లు కూలగొట్టొద్దని హైడ్రా బాధితులు, సమస్యలు పరిష్కరించాలంటూ పోలీసులు , పింఛన్లు పెంచాలంటూ వృద్ధులు, బడిలో చదువుకునే పిల్లల నుంచి పింఛన్లు అందుకునే అవ్వాతాతల వరకు అందర్నీ సక్సెస్ ఫుల్‌గా రోడ్ల మీదకు తెచ్చారు. కేసీఆర్ పదేళ్ల కాలంలో అన్ని వర్గాలను కడుపులో పెట్టుకుని కాపాడుకుంటే, పది నెలల పాలనలో నువ్వు అందరి కడుపు కొట్టావు. నమ్మి ఓటేసినందుకు నట్టేట ముంచావు” అని హరీష్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు.

## విజయోత్సవాలు ఎందుకు చేస్తున్నారో అర్థం కావటం లేదు

### ఎన్నికల హామీలు అమలు చేయాలి

### పేదల ఇళ్లు కూల్చినందుకా విజయోత్సవాలు?

### ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ డిమాండ్

**కరీంనగర్, నవంబర్ 19 (వెలుతురు):** విజయోత్సవాలు ఎందుకు చేస్తున్నారో కాంగ్రెస్ నేతలు చెప్పాలని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ డిమాండ్ చేశారు. మహిళలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలన్నారు. రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చారని విజయోత్సవాలు చేస్తున్నారా అని ప్రశ్నించారు. రైతు భరోసా ఎగ్గొట్టినందుకు విజయోత్సవామా అని నిలదీశారు. హైడ్రా పేరుతో పేదల ఇండ్లు కూలగొట్టినందుకు విజయోత్సవాలు చేస్తున్నారా అని మండిపడ్డారు.

లగచర్లలో రైతులపై అక్రమ కేసులు పెట్టి జైల్లో పెట్టినందుకు విజయోత్సవ సభలా అని విమర్శించారు. గురుకుల పాఠశాలల్లో విద్యార్థుల ప్రాణాలు పోతున్నా పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. చేనేత కార్మికుల ఆత్మహత్యలు కాంగ్రెస్ ప్రభుత్వానికి కనిపించడం లేదా అని మండిపడ్డారు.



విజయోత్సవాలు ఎందుకు చేస్తున్నారో రేవంత్ రెడ్డి చెప్పాలన్నారు. దళితులు, గిరిజనులపై దాడులు చేస్తున్నారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం కమిటీల పేరుతో కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. ఉచిత బస్సు పథకం తుస్సుమన్నదని చెప్పారు. బీఆర్ఎస్ నాయకుల అరెస్టులను మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఇది ప్రజాపాలన కాదని, ఇందిరమ్మ ఎమర్జెన్సీ పాలన అని దుయ్యబట్టారు. ఉద్యమాల గడ్డ వరంగల్ నుంచి ముఖ్యమంత్రి పతనం ప్రారంభమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. హామీలు నెరవేర్చకుండా విజయోత్సవ సభలు నిర్వహించడం హాస్యాస్పదమన్నారు. రైతులను మోసం చేసినందుకు విజయోత్సవాలు చేస్తున్నారా అని ప్రశ్నించారు. ఒక్క ఇల్లు ఇవ్వకుండా ఉన్న ఇండ్లు కూలగొట్టినందుకు సంబురాలా అని నిలదీశారు. హామీలు అమలు చేస్తామని మాట తప్పిన సీఎం ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.



## సయ్యద్ మాసూద్ హుస్సేన్‌ను పరామర్శించిన మాజీ టిజిఐడిసి చైర్మన్ తన్వీర్...

**జహీరాబాద్,నవంబర్ 19, (వెలుతురు):**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణములోని మోమిన్ మహిలాకు చెందిన సయ్యద్ మాసూద్ హుస్సేన్ ( షాకి ఓస్థాద్ ) గత రెండు రోజుల నుండి సన్ రోహి ఆసుపత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతున్నారు. ఈ విషయాన్నీ తెలుసుకొన్న టిజిఐడిసి మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్ మంగళవారం ఆసుపత్రికి చేరుకొని వారిని పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని కుటుంబ సభ్యులతో అడిగి తెలుసుకొన్నారు. అనంతరం సన్ రోహి డాక్టర్లతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించి త్వరగా కోలుకునే విధంగా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు మహమ్మద్ మజర్, బిజీ సందీప్, అక్రమ్, మొహమ్మద్ సమీ తదితరులు ఉన్నారు.

## జహీరాబాద్‌లో ఘనంగా స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 107వ జయంతి వేడుకలు

**జహీరాబాద్,నవంబర్ 19, (వెలుతురు):**
భారత దేశ తొలి మహిళా ప్రధానమంత్రి, భారతరత్న స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ 107వ జయంతి సందర్భంగా సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని ఐబీ వద్ద జరిగిన కార్యక్రమంలో జహీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి.నర్సింహారెడ్డి, మైనార్టీ నియోజకవర్గ అధ్యక్షులు జమిలాల్లోద్దిన్, మాజీ వైస్ యం.పి.పి.వి. రాములు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు గోపాల్, యూత్ కాంగ్రెస్ కార్యదర్శి కె.జగదీశ్వర్ రెడ్డి, అక్షయ్ జాడే, రాములు, బర్కత్ భాయీ, ఎండీ.నిజాం, కాంగ్రెస్ కార్యకర్తలు ఇందిరా



గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు ఇందిరాగాంధీ విశిష్ట సేవలను గుర్తు చేసుకుంటూ, ఆమె చూపించిన నాయకత్వం, దేశానికి అందించిన సేవలను స్మరించుకొన్నారు. స్వతంత్ర భారతదేశం చరిత్రలో ఆమె పాత్రను కొనియాడుతూ, ఆమె ఆదర్శాలను కొనసాగించాలన్నారు.

## ఆశ వర్కర్లకు కనీస వేతనాలు అమలు చేయాలి

### ఆశ వర్కర్ల సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలి

### ఏఐటీయూసీ జిల్లా నాయకులు చిరంజీవి

**సంగారెడ్డి జిల్లా,నవంబర్ 19, (వెలుతురు):**
నారాయణఖేడ్ నియోజకవర్గం మనూర్ మండల పిఎసి పరిధిలో ఆశ వర్కర్ల సమావేశం సందర్భంగా ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు చిరంజీవి మాట్లాడుతూ ఆశా వర్కర్లకు కనీస వేతనాలు ఇవ్వాలని ఈఎస్ఐపిఎఫ్ సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వం ఆశ వారికి ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఏఐటియుసిగా డిమాండ్ చేశారు కనీస వేతనాలు ప్రభుత్వం ఇస్తామని ఎన్నికల మేనిఫెస్టో పెట్టడం జరిగింది



వెంటనే ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని సర్వేల పేరుతో అధికారుల వేధింపులు ఆపాలని అన్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆశ వర్కర్లకు న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు ఎలీషా లక్ష్మి సాయమ్మ మంజుల నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.





## ఇందిరా గాంధీ వ్యవసాయ ప్రతిభ అవార్డు దక్కించుకొన్న డిడిఎస్ మహిళ రైతు చంద్రమ్మ..

**జహీరాబాద్,నవంబర్ 19, (వెలుతురు):**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విజయోత్సవాల సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయంలో విశేష సేవలు అందించినట్టు వంటి నలుగురికి తెలంగాణ రాష్ట్ర కాంగ్రేస్ కమిటీ ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ వ్యవసాయ ప్రతిభ పురస్కారాలు అందించడం జరిగింది. దీనిలో భాగంగా సంగారెడ్డి జిల్లాలోని డెక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీ మహిళా సంఘానికి చెందిన మహిళా రైతు చిరుధాన్య పంటల్కెనటువంటి కొర్ర, సజ్జ, సామ, జొన్న మొదల్కెన పంటలను పండించిన బిడకన్నె గ్రామ మహిళా రైతు జడల చంద్రమ్మ కు ఇందిరా గాంధీ వ్యవసాయ ప్రతిభ అవార్డు దక్కింది. ఈ అవార్డును రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, పిసిసి అధ్యక్షులు మహేష్‌కుమార్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కమిషన్ చైర్మన్ యం. కోదండ రెడ్డి మరియు ప్రజా ప్రతినిదులందరు కలిసి జడల చంద్రమ్మ కు అవార్డు ప్రధానం చేసి సత్కరించడం జరిగింది. ఈ అవార్డు ప్రధానోత్సవం కార్యక్రమంలో మెట్లకుంట గ్రామానికి చెందిన సూర్యకళ, అర్జున్‌నాయక్‌తాండకు చెందిన చాందిబాయి, డిడియస్ సిబ్బంది జనరల్ నర్సమ్మ మరియు టి. మంజుల పాల్గొన్నారు.



## ధార్మిక, అధ్యాత్మిక కార్యక్రమాలను సంఘాలకు అతీతంగా విజయవంతం చేయాలి..

### శ్రీ మధన నంద సరస్వతి పీఠదిశ్వరులు శ్రీ శ్రీ శ్రీ మాధవనంద సరస్వతి పిలుపు

**జహీరాబాద్, నవంబర్ 19, (వెలుతురు):**
సంఘాలకు అతీతంగా ధార్మిక ఆధ్యాత్మిక కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు బ్రాహ్మణులందరూ కృషి చేయాలని శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి వారు సూచించారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని నూతనంగా నిర్మించే శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం ఆవరణలో వైదిక, వైదికతర బ్రాహ్మణులకు అనుగ్రహ భాషణం అందించే కార్యక్రమానికి శ్రీ మధన నంద సరస్వతి పీఠదిశ్వరులు శ్రీ శ్రీ శ్రీ మాధవనంద సరస్వతి స్వామి ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీ మాధవ నంద సరస్వతి స్వామి మాట్లాడుతూ.... జనవరి 19వ తేది నుండి నాలుగు రోజుల పాటు న్యాల్కల్ మండలం రేజింతల్ లోని శ్రీ సిద్ధి వినాయక స్వామి దేవస్థానంలో తన ప్రత్యక్ష పర్యవేక్షణలో జరిగే కోటి రుద్ర పారాయణం, లక్ష మోదక హావనం కార్యక్రమానికి చిన్నా పెద్ద తారతమ్యం లేకుండా సాంప్రదాయ దుస్తుల్లో పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమం లోక కల్యాణర్థం జరుపుతున్నట్లు వివరించారు. అదే విధంగా ఈ నెల 24న సంగారెడ్డి జిల్లా కేంద్రం బ్రాహ్మణ సమాజం సేవా సంస్థ ఆధ్వర్యంలో జరిగే అష్టోత్తర శత సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలను, మాతృ, పితృ వందన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. సంఘాలు ఎన్ని ఉన్నా ధార్మిక, అధ్యాత్మిక కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు అందరు ఐక్యంగా కృషి చేయాలని పిలునిచ్చారు. ఈ కార్యక్రమం లో వివిధ బ్రాహ్మణ సంఘాల నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా భారతదేశ తొలి మహిళా ప్రధాని ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

**జహీరాబాద్, నవంబర్ 19, (వెలుతురు):**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలో భారతదేశ తొలి మహిళా ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ 107వ ఉత్సవాలను కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు.

జహీరాబాద్ పట్టణంలోని జాతీయ రహదారిపై ప్రక్కన గల ఇందిరా గాంధీ విగ్రహానికి మంగళవారం ఉదయం 11 గంటలకు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కండెం నర్సింలు ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా దేశం కోసం ఆమె చేసిన సేవలు చిరస్మరణీయమైనవి అని కొనియాడారు.





## అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తి చేయాలి


**నారాయణఖేడ్, నవంబర్ 19, (వెలుతురు):**
సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నుండి మాసంపల్లి వరకు టెండర్ పూర్తి చేసి పనులు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నటువంటి కాంట్రాక్టర్ కు పనులను తొందరగా పూర్తి చేయాలనీ మాజీ జడ్పీటీసీ రాథోడ్ లక్ష్మం భాయ్ రవీందర్ నాయక్ బి ఆర్ ఎస్ వి నియోజకవర్గం అధ్యక్షులు అంజగౌడ్ ఆర్ ఎం బి డిఇ నర్సింలు నారాయణ్ ఖేడ్ లో కలిసి రోడ్డు పనులను తొందరగా చేయాలని దాని వలన నారాయణఖేడ్ నుండి ర్యాకల్,తుర్కపల్లి , సిర్గాపూర్, మాసనపల్లి మరియు వివిధ గ్రామాలకు రాకపోకులకు, విద్యార్థులకు, వాహనదారులకు, తీవ్రమైనటువంటి ఇబ్బంది కలుగుతున్నందున ఎటువంటి నిర్లక్ష్యం వహించకుండా కాంట్రాక్టర్ దృష్టికి తీసుకెళ్లి పనులను పూర్తి చేయవలసిందిగా కోరడం జరిగింది.

ఈ కార్యక్రమంలో వారితో పాటుగా కురుమ సంఘం తాలూకు ఉపాధ్యక్షులు మల్గొండ, సాయి, జైపాల్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## శబరిమలకు పోటెత్తిన భక్తులు..

### భారీగా భక్తులు క్యూ లైన్‌లో వేచి ఉండాల్సిన పరిస్థితి

**శబరిమల,నవంబర్ 19, (వెలుతురు):** శబరిమల అయ్యప్ప స్వామి దర్శనానికి భక్తులు పోటెత్తారు. ఉదయం నుండి భారీగా భక్తులు క్యూ లైన్ లో వేచి ఉన్నారు. వేలాది సంఖ్యలో తరలిరావడంతో అయ్యప్ప నామస్మరణతో శబరి మారుమోగి పోతుంది. దర్శనానికి దాదాపు పది గంటల సమయం పడుతోంది. సన్నిధానం నుండి పంబ వరకు భక్తులు క్యూ లైన్ లో వేచి చూస్తున్నారు. మండల పూజలు ప్రారంభమైన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో భక్తులు పెద్ద సంఖ్యలో వస్తున్నట్టు అధికారులు చెబుతున్నారు. భక్తుల రద్దీని ముందే ఊహించిన ట్రావెన్ కోర్ దేవస్థానం కమిటీ వారికోసం సహాయక చర్యలను చేపట్టింది.భక్తులను క్యూ లైన్ లో వెళ్లే విధంగా సిబ్బంది చూస్తున్నారు. అదేవిధంగా కాలినడకన వెళ్లే భక్తులకు అత్యవసర సాయం కోసం మెడికల్ క్లినిక్ లు ఏర్పాటు చేశారు. అదేవిధంగా కాలినడకన వెళ్లే భక్తులకు ఎలాంటి ఇబ్బంది ఎదురైనా టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేసి సాయం చేస్తున్నారు. మరోవైపు ఆన్లైన్ లో టికెట్లు బుక్ చేసుకోవడం ద్వారా కమిటీ దర్శనాన్ని కల్పిస్తోంది.




అయినా బక్తులు తగ్గకపోవడంతో దర్శనానికి చాలా సమయం పడుతుందని అధికారులు చెబుతున్నారు. ఈనెల పూర్తయ్యే వరకు భక్తుల తాకిడి అధికంగానే ఉంటుందని అధికారులు తెలిపారు.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at **SRI SHANTHI PUBLICCATIONS** H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. **EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609.** Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com